www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 142 సోమవారం, ఫిబ్రవరి 16, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad








## మా ప్రభుత్వం నుంచి సంక్షేమం

# ఆశించకండి

● ప్రభుత్వ పథకాలు, సాయంపై ఆశ పెట్టుకోవద్దు ● భూముల కోసం దళిత, గిరిజనులు ఎదురుచూడొద్దు ● మీకిచ్చేందుకు ప్రభుత్వం దగ్గర ఎలాంటి భూముల్లేవు ● సేవాలాల్ జయంతి వేడుకల్లో తేల్చిచెప్పిన రేవంత్ ● పురపోరు పూర్తవగానే చేతులెత్తేసేలా వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులెత్తేశారు. పథకాలపై ఆశ పెట్టుకోవద్దని, సంక్షేమ శకం ముగిసిందని చెప్పారు. ప్రభుత్వం సాయం చేస్తుందని దళిత, గిరిజనులు ఎదురుచూడొద్దని కరాకండిగా తేల్చిచెప్పారు. ఉన్నత చదువులు చదువుకోవాలని, అందుకు ఎంతడిగినా సాయం అందిస్తామని వివరించారు. ఆదివారం ఉదయం బంజారాభవన్‌లో ఏర్పాటుచేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలకు గిరిజన శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'ఒకప్పుడు ఇందిరాగాంధీ హయాంలో సీలింగ్ యాక్ట్ ప్రకారం భూములను తీసుకొని అసైన్‌మెంట్ పట్టాల రూపంలో పంచారు. ఇప్పుడు పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. దళితులకు, గిరిజనులకు నాది ఒక్కటే సూచన. ఆనాడున్న పరిస్థితుల్లో సంక్షేమం, అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక విధానం తీసుకున్నది. కానీ నేడు ఆ శకం ముగిసింది. ఇవ్వాళ భూములు ఇవ్వాలన్నా మిగతా2లో...

## నేడు ఏపీలో పర్యటించనున్న బిల్ గేట్స్



**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక అధినేత బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించను న్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించేందుకు ఆయన తన బృందంతో కలిసి ఏపీకి వస్తున్నారు. ఈ పర్య టనలో భాగంగా ఆయన ముఖ్యమంత్రి చం ద్రబాబు, ఉప ముఖ్యమంత్రి మిగతా2లో...

## ఓం బిర్లాపై అవిశ్వాస

# తీర్మాన చర్చ మార్చి 9న



**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాపై ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ, తదుపరి ఓటింగ్ మార్చి 9న జరుగుతుందని, విరామం తర్వాత సభ తిరిగి సమావేశమ వుతుందని కేంద్రపార్లమెంటరీ వ్యవహా రాల మంత్రి కిరణ్ రిజిజు ఆదివారం తెలిపారు. షెడ్యూల్ ప్రకారం.. బడ్జెట్ సెషన్ రెండవ దశ మార్చి 9 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగుతుందని అన్నారు. పలు ముఖ్యమైన చట్టాలు, క్లిష్టమైన బిల్లులపై పార్లమెంటులో చర్చ, ఆమోదం కోసం సమర్పించనున్నట్లు తెలిపారు. మార్చి 9న లోక్‌సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అవిశ్వాస తీర్మానంపై చర్చ మిగతా2లో...

## ఈనెలలోనే రెండు


# అల్పపీడనాలు..

నేడు, 19 తర్వాత ఏర్పడే అవకాశం

25 నుంచి 28 వరకు వర్షాలు

వెల్లడించిన వాతావరణ శాఖ

వివరాలు 2లో



# రైతులకు ద్రోహమే...

వ్యవసాయ సార్వభౌమత్వాన్ని రాజీ పడేలా చేస్తుంది

ఇది అన్నదాతల భవిష్యత్తుకు సంబంధించిన విషయం

కేంద్రం తీరుపై రాహుల్ తీవ్ర ఆగ్రహం

అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ప్రధానికి ఐదు ప్రశ్నలు



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 15:** అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోన్న తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య ఒప్పందం పేరుతో భారతీయ రైతులు మోసపోవడాన్ని కండ్లారా చూస్తున్నా మనీ, దేశ వ్యవసాయ సార్వభౌమత్వాన్ని రాజీ పడేలా చేస్తోందని ఉద్ఘాటించారు. ఇది తాత్కాలిక అంశం కాదనీ, రైతుల భవిష్యత్తుకు సంబంధిం చిందన్న ఆయన.. ప్రధాని మోడీకి ఐదు ప్రశ్నలు సంధించారు. "డ్రైడ్ డిస్టిల్లర్స్ గ్రెయిన్స్ (డీడీజీ) దిగుమతి చేసుకోవడం అంటే ఏమిటీ? జన్యుమార్పిడి చేసి న (జీఎం) అమెరికన్ మొక్కజొన్న నుంచి తయారైన మిగతా2లో...



## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మిగతా2లో...

## సూపర్8.. పాక్‌పై

# భారత్ ఎనిమిదో విజయం

ప్రపంచకప్‌లో అప్రతిహత రికార్డు ఇషాన్ కిషన్ విజృంభణ

బౌలర్ల సమష్టి ప్రదర్శన టీమ్‌ఇండియాకు సూపర్-8 బెర్తు



టీ20 ప్రపంచకప్‌లో భారత్ దుమ్మురేపింది! ప్రియమైన ప్రత్యర్థి పాకిస్థాన్‌పై బెబ్బులిలా విరుచుకుపడింది. సండే బ్లాక్‌బస్టర్‌లో టీమ్‌ఇండియా పాక్‌ను చిత్తుచిత్తుగా ఓడించింది. మెగాటోర్నీలో తమ అజేయ రికార్డును అప్రతిహతంగా కొనసాగిస్తూ ఏకంగా ఎనిమిదోసారి విజయఢంకా మోగించి..మరో మ్యాచ్ మిగిలుండగానే సూపర్-8 బెర్తు ఖరారు చేసుకుంది. కొలంబో గడ్డ మీద త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించింది. ప్యాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగిన వేళ పోరాడే స్కోరు అందుకున్న టీమ్‌ఇండియా సమష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. పాక్ బౌలర్లను ఉతికిఆరేస్తూ కిషన్ బౌండరీలతో శివతాండవం చేశాడు. బుమ్రా, హార్దిక్ పాక్‌ను ఆదిలోనే దెబ్బతీయగా, అక్షర్, వరుణ్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశారు. వీరి ధాటికి 114 పరుగులకే కుప్పకూలిన పాక్ 61 పరుగుల తేడాతో మట్టికరించింది. హ్యాట్రిక్ విజయాలతో డిఫెండింగ్ చాంపియన్ భారత్ టాప్ గేర్‌లో దూసుకెళు తుండగా, పాక్ సూపర్-8 ఆశలు మిణుకుమిణుకుమంటున్నాయి.



## ఒక మున్సిపాల్టీ గెలిస్తే దాన్ని లాక్కుంటారా?

- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు తప్పదు : కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** మున్సిపల్ ఎన్నికల్లో తాము ఒక మున్సిపాల్టీని గెలిస్తే ఆ ఒక్క సీటును కాంగ్రెస్ లాక్కుందని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం, అడిగేవారు ఉండకూడదా? అని ఆమె మిగతా2లో...

## శివనామస్మరణతో మారుమోగుతున్న

# పుణ్యక్షేత్రాలు..



**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శైవ క్షేత్రాలు భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర నదులు, కోనేర్లలో స్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుంటున్నారు. నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. స్వామి అమ్మవార్ల ప్రభోత్సవం భక్తులకు కనుల విందుగా నిలిచింది.

**శ్రీశైలంలో ప్రభోత్సవం - నందివాహన సేవ:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రంలోని ప్రధాన వీధిలో గంగాధర మండపం వద్ద అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభోత్సవాన్ని ప్రారంభిం చారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభపై మిగతా2లో...

# కేరళ సీఎంగా మళ్లీ విజయనే...

- కేంద్రమాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మణిశంకర్ అయ్యర్ ఆశాభావం




2లో

# మా ప్రభుత్వం నుంచి సంక్షేమం ఆశించకండి

(మొదటి పేజీ తరువాయి)

మా దగ్గర అందుబాటులో లేవు. ఇక భూముల గురించి, ప్రభుత్వమిచ్చే సంక్షేమం గురించి ఆలోచించవద్దు. మేం ఏం చేయం, మాకు భూమివ్వండి? చిన్నవ్యాపారాలు చేసుకుంటామనేది వదిలిపెట్టండి. తాత్కాలిక సంక్షేమం గురించి ఆలోచించవద్దు' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. అయితే గిరిజన బిడ్డలు ఎంతరవరకు చదువుకుంటారో చదువుకోవాలని, అందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఉచిత సలహా ఇచ్చారు. ఆ తర్వాత ఉచిత సన్నబియ్యం, ఉచిత బస్సు, సబ్సిడీ విద్యుత్ పథకాలు, యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర వాటి గురించి ఏకరువు పెట్టారు. సేవాలాల్ బోధనలు, సామాజిక ఐక్యతకు చేసిన కృషిని కొనియాడారు. తన రాజకీయ ప్రస్థానంలో లంబాడా గిరిజనుల పాత్ర ఎంతో ఉన్నదని, వారి రుణం తీర్చుకునే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ప్రతీ తండాకు బీటీ రోడ్లు, సోలార్ పంప్‌సెట్లు, పాఠశాల భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, తాగునీరు, విద్యుత్ మౌలిక వసతులను కల్పించాలని ఆదేశాలు జారీ చేశామని వెల్లడించారు. **వచ్చే ఏడాది అచ్చంపేటలో వేడుకలు** రాష్ట్రంలో సంత్ సేవాలాల్ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు అచ్చంపేట అటవీ ప్రాంతంలో 20 ఎకరాలు సేకరించామని, వచ్చే ఏడాది అకడే వేడుకలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. సేవాలాల్ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీలు బలరాం నాయక్, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ మంత్రి రవీందర్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్,అదనపు సంచాలకులు సర్వేశ్వరరెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు వేమూరి సముజ్వల, చీఫ్ ఇంజినీర్ బాలునాయక్, జీసీసీ జీఎం ప్రతాప్‌రెడ్డి, గిరిజన మ్యూజియం క్యురేటర్ ద్యావనపల్లి సత్యనారాయణతో పాటు ఉన్నతాధికారులు, లంబాడా కళాకారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమోగుతున్న పుణ్యక్షేత్రాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఆదిదంపతులు ఊరేగుతుండగా, భక్తులు శివనామ స్మరణతో పులకించిపోయారు. అనంతరం అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివార్లకు నందివాహన సేవను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నందివాహనంపై కొలువుదీరిన స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. క్షేత్రంలోని ప్రధాన వీధులన్నీ 'ఓం నమః శివాయ' మంత్రంతో మారుమోగిపోయాయి. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. **ఏలూరు జిల్లా కైకలూరులో..** కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో వెలసిన శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుంటున్నారు. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కలిదిండి శివనామస్మరణతో మారుమోగుతోంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జాగారం కోసం దేవస్థానం కమిటీ భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. అలాగే, కోనేరు వద్ద భక్తులు తమ పితృదేవతలకు పిండ ప్రదానాలు (పితృతర్పణం) నిర్వహించారు. అనంతపురంలో 18 వేల బాన లింగాలకు అభిషేకం..అనంతపురంలో శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన శివ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉజ్జయినిలోని నర్మదా నది నుండి సేకరించిన 18,000 బాన లింగాలను ఇక్కడ ప్రతిష్ఠించారు. భక్తులందరికీ ఈ లింగాలకు అభిషేకం చేసుకునే అరుదైన అవకాశాన్ని కల్పించారు. ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు బాన లింగంతో పాటు అభిషేకం కిట్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అరుణాచలం నుండి తీసుకొచ్చిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు రేపు ఉదయం వరకూ కళ్యాణోత్సవం, రుద్ర హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. **శ్రీ సత్యసాయి జిల్లాలో..** ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రంలో శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇక్కడ ఉన్న శివాలయంలో భక్తుల జాగారం కోసం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు చేశారు. మర్రిమాను నీడలో వేలాది మంది భక్తులు జాగారం చేస్తున్నారు. అన్ని క్షేత్రాల్లోనూ తొక్కిసలాట జరగకుండా వాలంటీర్ వ్యవస్థ, పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# కేరళ సీఎంగా మళ్లీ విజయనే...

**తిరువనంతపురం ఫిబ్రవరి 15:** కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా పినరయి విజయన్ కొనసాగుతారని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మణిశంకర్ అయ్యర్ విశ్వాసం వ్యక్తం చేశారు."విజన్ 2031: డెవలప్‌మెంట్ అండ్ డెమోక్రసీ" అనే అంతర్జాతీయ సెమినార్‌ను ఆదివారం ఇక్కడ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సమక్షంలో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడంలో కేరళ అగ్రగామి స్థానాన్ని చట్టబద్ధంగా కాపాడుకోవడానికి అవసరమైన సవరణలు ప్రతిపాదించబడుతున్నాయని అయ్యర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భారతదేశం పట్ల మహాత్మా గాంధీ దార్శనికతను గుర్తుచేసుకుంటూ, పేద పౌరులు కూడా యాజమాన్య భావాన్ని అనుభవించి, దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనే దేశం గురించి గాంధీజీ కలలు కన్నారని అయ్యర్ అన్నారు. ఈ ఆదర్శం వైపు అత్యంత ప్రశంసనీయమైన పురోగతి కేరళలోని వామపక్షాల పాలనలో సాధించబడిందని ఆయన గుర్తుచేశారు. వికేంద్రీకృత పాలనలో కేరళ సాధించిన విజయాలను అయ్యర్ హైలైట్ చేశారు. కేరళను ప్రజాస్వామ్యంలో దేశం యొక్క ఆచరణాత్మక నాయకుడిగా అభివర్ణించారు. స్థానిక స్వపరిపాలన పట్ల దశాబ్దాలుగా రాజకీయ నిబద్ధత చూపడం ద్వారా కమ్యూనిటీలకు సాధికారత కల్పించడం , సామాజిక ఫలితాలను మెరుగుపరచడం జరిగిందని ఆయన ప్రశంసించారు. కేరళ పనితీరు అనేక సందర్భాల్లో జాతీయ అంచనాలను మించిపోయిందని ఆయన పేర్కొన్నారు. **మణిశంకర్ అయ్యర్ ప్రసంగ పూర్తిపాఠం..** భారతదేశం కోసం తన కల గురించి 1931లో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మహాత్మా గాంధీ ఇలా అన్నారు. "పేదలు కూడా తమ దేశం అని భావించే భారతదేశం కోసం నేను పని చేస్తాను, దాని నిర్మాణంలో వారికి ప్రభావవంతమైన స్వరం ఉంటుంది." మార్క్సిస్ట్ పార్టీ పాలనలో ఉన్న కేరళ, ఈ ప్రకటిత గాంధీ లక్ష్యం వైపు నిజమైన పురోగతి సాధించిన భారతదేశంలోని ఏకైక రాష్ట్రం అని మణి శంకర్ అయ్యర్ అన్నారు.

అయితే, ఈ సందర్భం జాతీయ ప్రాముఖ్యత కలిగిన రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ, కాంగ్రెస్‌కు చెందిన తన సహచరులు హాజరు కాకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. సమయ పరిమితిని దృష్టిలో ఉంచుకుని, తాను నేరుగా ప్రధాన సమస్య కు వెళ్తానని ఆయన అన్నారు. మూడు అంచెల పంచాయతీ రాజ్ పాలన సాధనలో కేరళ దేశంలో మొదటి స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. మనతో ఇప్పుడు లేని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆలోచనలు కేరళలో మరే ఇతర రాష్ట్రంలో కంటే సమర్థవంతంగా అమలు చేయబడ్డాయి. అయితే, అమలులో కేరళ మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, చట్టం పరంగా అది రెండవ స్థానంలో ఉందని ఆయన ఎత్తి చూపారు. కేరళకు తన మునుపటి పర్యటనను గుర్తుచేసుకుంటూ, అప్పుడు తాను ఒక నిర్దిష్ట అభ్యర్థన చేశానని చెప్పారు. రమేశ్ కుమార్ కమిటీ నివేదిక ఆధారంగా, కర్నాటక అత్యంత ప్రగతిశీల , ఆధునిక పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించింది. దీనిలో కమిటీ సభ్యుడిగా తాను ప్రతిపాదించిన 38 సవరణలను కూడా చేర్చారు. పంచాయతీ రాజ్ మార్గదర్శకుడిగా విస్తృతంగా పరిగణించబడుతున్న నేటి కార్యక్రమంలో పాల్గొన్న వి.కె. రామ చంద్రన్ ఈ రంగంలో నిజమైన "గురువు" అని ఆయన అన్నారు. థామస్ ఐజాక్‌కు క్షమాపణలు చెబుతూ, ఈ రంగంలో రామచంద్రన్ ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. కేరళలోని అప్పటి స్థానిక స్వపరిపాలన మంత్రి ఈ సూచనలను అంగీకరించారు . ఆయన సిఫారసు చేసినట్టుగా కర్నాటక , కేరళ రెండింటి నుంచి నిపుణులు కమిటీలో పాల్గొన్నారు. కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా పినరయి విజయనే ఉంటారని విశ్వాసం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి సమక్షంలో తన విజ్ఞప్తిని మణిశంకర్ అయ్యర్ పునరుద్ఘాటించారు. పంచాయతీ రాజ్‌లో కేరళ నంబర్ వన్ స్థానాన్ని ధృఢంగా భద్రపరచడానికి, కేరళ సొంత అనుభవాలు, థామస్ ఐజాక్ అంతర్దృష్టులు , ఆయన అధ్యక్షత వహించిన ఐదు సంపుటాల నివేదిక ఆధారంగా శాసన సవరణలు తీసుకురావాలని ఆయన రాష్ట్రాన్ని కోరారు. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రణాళికా సంఘం పంచాయతీ రాజ్‌ను నిజంగా విశ్వసించిన సమయంలో జిల్లా ప్రణాళికపై వి.కె. రామచంద్రన్ రూపొందించిన నోట్‌కు తగిన పరిశీలన ఇవ్వాలని ఆయన అన్నారు. నేడు దేశంలో పంచాయతీ రాజ్‌ను సమర్థించే స్వరాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అందువల్ల ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఆయన నేరుగా విజ్ఞప్తి చేశారు: "సర్, దయచేసి కాంగ్రెస్ వదిలిపెట్టిన లక్ష్యాన్ని చేపట్టండి." అన్నారు. తన ప్రసంగాన్ని ముగిస్తూ.. "ధన్యవాదాలు, కేరళ అభివృద్ధి చెందాలి."అని అన్నారు.

# మేడారం కోవా బన్ వివాదం.. వలీకి అండగా నిలిచిన నారా లోకేష్.. త్వరలోనే కలుస్తానని హామీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15:**మేడారం జాతరలో చోటుచేసుకున్న కోవా బన్ వివాదంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ స్పందించాడు. కర్నూలుకు చెందిన చిరువ్యాపారి వలీకి అండగా నిలుస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ నోట్ పెట్టాడు. అసలేం జరిగిందంటే? మేడారం జాతరలో కర్నూలు జిల్లా వెలుగుగోడు గ్రామానికి చెందిన షేక్ షావలీ అనే వ్యక్తి తన సోదరుడితో కలిసి కేవలం 10 రూపాయలకే కోవా బన్ విక్రయిస్తున్నారు. అయితే, వ్యూస్ మరియు లైక్స్ కోసం కొంతమంది యూట్యూబర్లు (తేజస్వి న్యూస్ ఛానల్) అతనిని చుట్టుముట్టి. ఆ ఆహారంలో ఏదో కలిపారంటూ, అది 'ఫుడ్ జిహాద్' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాకుండా.. ఆ ఆహారం సురక్షితమేనని నిరూపించడానికి వలీని అందరి ముందే దానిని తినాలని బలవంతం చేసి వేధించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సామాన్యుల నుంచి రాజకీయ నాయకుల వరకు అందరూ



యూట్యూబర్ల తీరును తప్పుబట్టారు. తాజాగా ఇదే ఘటనపై నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ వలీకి అండగా నిలిచాడు. "డియర్ బ్రదర్ వలీ, నీవు ఎదుర్కొన్న ఈ పరిస్థితికి నేను చాలా బాధపడుతున్నాను. ఇలాంటి విభజన రాజకీయాలకు, మతపరమైన వేధింపులకు మన తెలుగు సమాజంలో చోటు లేదు. మనది ఎప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం మరియు సోదరభావంతో విరాజిల్లే సమాజం. త్వరలోనే నేను నిన్ను కలుస్తాను. నీ ఫేమస్ కోవా బన్ రుచి చూడాలని ఎదురుచూస్తున్నాను. మనం అందరం కలిసి నిలబడదాం అంటూ నారా లోకేష్ రాసుకొచ్చాడు. కేవలం లోకేష్ మాత్రమే కాకుండా టీడీపీ నేతలు పరిటాల శ్రీరామ్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, తదితరులు ఈ ఘటనపై స్పందించడమే కాకుండా వలీకి అండగా నిలిచారు.

# నేడు ఏపీలో పర్యటించనున్న బిల్ గేట్స్

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమవుతారు. ఆదివారం అందిన సమాచారం ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటలకు బిల్ గేట్స్ సచివాలయానికి చేరుకుంటారు. ముందుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించి, పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు, అధికారులతో బిల్ గేట్స్ బృందం సమావేశమవుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే అమలవుతున్న ప్రాజెక్టులను మరింతగా విస్తరించడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు.

# ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మాన చర్చ మార్చి 9న

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని, పార్లమెంట్ నిబంధనల ప్రకారం తీర్మానంపై మొదటి రోజే చర్చ చేపట్టాలని అన్నారు. చర్చతోపాటు ఓటింగ్ నిర్వహిస్తామని అన్నారు. ప్రతిపక్షం సభ పనిచేసేందుకు అనుమతించకపోతే గిలెటిన్‌ను ప్రవేశపెడతామని, దాంతో వారికే నష్టమని అన్నారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని మాట్లాడేందుకు అనుమతించకపోవడంతో స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# ఈనెలలోనే రెండు అల్పపీడనాలు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** ఆగ్నేయ బంగాళాఖాతం లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నదని, దక్షిణ బంగాళాఖాతంలో సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. దీని ప్రభావంతో తమిళనాడు, శ్రీలంకలో వర్షా లు కురుస్తాయని పేర్కొన్నది. తెలంగాణ, ఏపీపై ప్రభావం అంతగా ఉండకపోవచ్చని వెల్లడించింది. ఈ నెల19 నుంచి బంగాళాఖాతంలో వాతావరణ మార్పులు ఉంటాయని తెలిపింది. మొ దట ఉపరితల ఆవర్తనం ఏర్పడి, ఆ తర్వాత అల్పపీడనంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయని వివరించింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాం తాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకా శం ఉన్నదని పేర్కొన్నది. ముఖ్యంగా 25 నుంచి 28 వరకు తెలంగాణలో వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. మరోవైపు చలి తీవ్రత తగ్గడంతో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయని, దాదాపు అన్ని జిల్లాల్లో 30 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదైయ్యాయని వెల్లడించింది. నెలా ఖరుకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరే అవకాశాలుంటాయని పేర్కొన్నది.

# రైతులకు ద్రోహమే...

(మొదటి పేజీ తరువాయి)

దాణాను భారతీయ పశువులకు తినిపించడం కాదా? ఇది మన పాల ఉత్పత్తి అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా? జన్యుమార్పిడి చేసిన సోయాబీన్ ఆయిల్‌ను అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్తాన్‌లతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న సోయాబీన్ రైతులపై ప్రభావం పడదా? మీరు చెబుతున్న ఆ 'అదనపు ఉత్పత్తులు' అంటే ఏమిటీ..? కాలక్రమేణా పప్పుధాన్యాలతోపాటు ఇతర అమెరికన్ పంటల దిగుమతులకు ద్వారాలు తెరవడమేనా? వాణిజ్యేతర అడ్డంకులను తొలగించడం అంటే ఏమిటీ? జన్యుమార్పిడి పంటలపై తన వైఖరిని మార్చడం, ధాన్యం సేకరణను తగ్గించడం, కనీస మద్దతు ధర లేదా బోనస్‌లను తగ్గించడంపై భవిష్యత్తులో భారత్ ఒత్తిడిని ఎదుర్కోనుందా? ఒకసారి ద్వారాలు తెరిచిన తర్వాత వీటిలో మరిన్ని పంటలను చేర్చకుండా ఎలా ఆపగలం? వీటికి ఏమైనా రక్షణ చర్యలు ఉన్నాయా? లేదా ఇలాగే ప్రతి ఒప్పందంలో మరిన్ని పంటలను ఈ జాబితాలో చేరుస్తారా?" అని రాహుల్ గాంధీ కేంద్రాన్ని ప్రశ్నించారు. భారత వ్యవసాయ రంగంపై మరో దేశం పట్టును సాధించేందుకు అనుమతి ఇస్తున్నామా? అని ఈ సందర్భంగా అనుమానం వ్యక్తం చేశారు.

# హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు.

# ఒక మున్సిపాల్టీ గెలిస్తే దాన్ని లాక్కుంటారా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. అలాంటి వెగటు రాజకీయాలు చేసే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందనీ, ఆ బాటలో వెళితే ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆమె హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ 287 జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ జీవో 33 ప్రకారం బంజారాలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ జీవితాన్ని పాఠ్యాంశంగా దేశ వ్యాప్తంగా పుస్తకాల్లో పెట్టాలనీ, గోర్ భోళి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని ఆమె కోరారు. గ్రామ పంచాయితీలుగా మారిన తండాల్లో సరైన వసతుల కల్పనకు రూ. 25 లక్షలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జీహెచ్ఎంసీలో బంజారాలకు 5 సీట్లు అనడంలో హేతుబద్ధత లేదని ఆమె కొట్టిపారేశారు. బంజారాలకు, ఆదివాసీలకు మధ్య ఘర్షణ పెట్టేలా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని కవిత విమర్శించారు. ఆ రెండు వర్గాల హక్కుల కోసం తాము పోరాడుతున్నామని ఆమె తెలిపారు. రెండేండ్లలో జరిగిన అడ్మిషన్లు, ప్రమోషన్లు, ఉద్యోగ నియామకాల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కవిత కోరారు. సేవాలాల్ ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదనీ, ఇహలోకం ఎలా జీవించాలో బోధించారని ఆమె గుర్తుచేశారు. సేవాలాల్ పేరుతో, ఆదివాసీల పేరుతో, ఎరుకల తెగ పేరుతో ఏర్పాటు చేస్తామన్న మూడు కార్పొరేషన్లను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో బంజారా ఆధ్యాత్మిక గురువులు పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల కోసం పోరాటం: కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15:**సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలో జరుగుతున్న దోపిడీని అడ్డుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా కొత్తగూడెంలో బీఆర్ఎస్ తన మద్దతు సీపీఐకి ప్రకటించిందని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ కలిసి సింగరేణి దోపిడీలో భాగస్వాములై సంస్థను నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సీపీఐ కాంగ్రెస్ ఇప్పటికే అలయన్స్ లో ఉన్నాయనీ, కొత్తగూడెంలో మేయర్ పదవి పంచుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదన్నారు. ఏఐటీయూసీ ఈ పొత్తును ఎందుకు అంగీకరించిందో తెలియదన్నారు. దాని వెనుక ఏ ఒత్తిళ్లు పని చేశాయో తాను చెప్పలేనని వ్యాఖ్యానించారు. అయితే ఎవరు కలిసి వచ్చినా, కలిసి రాకపోయినా సింగరేణి సంస్థ ప్రయోజనాలు, కార్మికుల హక్కుల కోసం గతంలో ఎట్లా పోరాడామో భవిష్యత్తులో కూడా అలాగే పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.



### భూములు ఇచ్చింది వ్యవసాయానికా..

# ఇటుక బట్టీలకా..?


**- అసైన్డ్ భూముల్లో ఇటుక బట్టీలా..?**
**- పుస్తకాలు ఉండాల్సిన చేతుల్లో.. ఇటుకలా..?**








కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 15 (పీపుల్స్ న్యూస్)
పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆనాటి ప్రభుత్వం ఉచితంగా వ్యవసాయం చేసుకొని జీవిం చాలని ఉచితంగా భూములు ఇస్తే... అందుకు భిన్నంగా అసైన్డ్ భూములలో ఇటుక బట్టీల వ్యాపారాలు కొనసాగుతు న్నాయని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. గాగిల్లాపూర్ దుండిగల్ నడుమ కోతి నారు చెరువు చుట్టూ అసైన్డ్ భూముల దుర్వినియోగం యదేచ్ఛగా సాగుతుంది. దీనివలన స్థానిక ప్రజలు కాలుష్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీల నిర్వహణ వలన పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన వాతావరణ కాలుష్యం ఏర్పడుతోంది. రోజంతా పొగ, దుమ్ము వ్యాపించి ప్రజలు శ్వాసకోశ సమ స్యలు, అలర్జీలు వంటి అనారోగ్యాలతో బాధపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపి ల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నట్లు చెబుతు న్నారు.ఇక చెరువు పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారి ంది. ఇటుక



బట్టీల నుంచి వచ్చే వ్యర్థాలు, మట్టి తవ్వకాల వల్ల కోతి నారు చెరువు నీరు కాలుష్యం బారిన పడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువు సహజ



వనరులు నాశనం కావడంతో భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



అసైన్డ్ భూములు వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగపడటం చట్ట విరుద్ధమని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


**ఇటుక బట్టీలలో నలిగిపోతున్న బాల్యం...**

కోతి నారు చెరువు ప్రాంతంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల నిర్వహణలో మరో చేదు నిజం వెలుగులోకి వస్తోంది. ఎంతో భవిష్యత్తు ఉన్న బాల బాలికలు చదువు, ఆటపాటలు, స్వేచ్ఛ లతో నిండిన బాల్యాన్ని కోల్పోయి, కఠినమైన శ్రమలో బాల కార్మికులుగా మారుతున్నారు. కుటుంబాల ఆర్థిక ఇబ్బం దులు, అవగాహన లోపం, ప్రభుత్వ పర్యవేక్షణ కొరత కలిసి చిన్నారుల జీవితాలను చీకటిలోకి నెట్టుతున్నాయి.ఇటుక బట్టీల వద్ద తెల్లవారుజామునే పనులు మొదలవుతాయి. పెద్దలతో పాటు చిన్నారులు కూడా మట్టి కలపడం, ఇటుకలు మోసుకోవడం, ఎండలో గంటల తరబడి పని చేయడం వంటి కఠిన పనుల్లో పాల్గొంటున్నారు. సరైన ఆహారం, విశ్రాంతి లేకుండా పని చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నప్పటికీ, వారిని రక్షించేవారు లేరు.

పాఠశాలల బదులు బట్టీలే వారి ప్రపంచంగా మారిపోవడం బాధాకరం.చదువుకు దూరమవుతున్న ఈ చిన్నారులు భవిష్యత్తులో కూడా అదే కష్టజీవితాన్ని కొనసాగించే పరిస్థితి ఏర్పడుతోంది. బాల కార్మికత్వం చట్టవిరుద్ధమని తెలిసినా, కొన్ని ప్రాంతాల్లో అది బహిరంగంగానే కొనసాగుతోంది. సంబంధిత శాఖల నిర్లక్ష్యం, కఠిన చర్యల లోపం సమ స్యను మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయి. అలాగే ఇటుక బట్టీల యజ మానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.బాల్యం అనేది కష్టాలకు కాదు, కలలకు చెందింది. చిన్నారుల చేతుల్లో ఇటుకల బరువు కాకుండా పుస్తకాల వెలుగు ఉండేలా ప్రభుత్వం ఇటువైపు దృష్టి మళ్లించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల లంచావతారం...!**

అసైన్డ్ భూముల్లో ఎలాంటి వాణిజ్య కార్యకలాపాలు చేపట్టరాదనే నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, కొంతమ ంది వ్యాపారులు పేదలకు డబ్బు ఆశ చూపి అక్రమంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి భారీగా లాభాలు పొందుతున్నారు. మరికొం దరు చుట్టుప్రక్కల ధాన్యం సాగు చేస్తున్నప్ప టికీ ఇటుక బట్టీల కాలుష్యం వలన ఆశించిన మేర పంట దిగుబడి కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
అంతేకాకుండా, ఈ బట్టీల నిర్వహణ వల్ల పరిసర ప్రాంతాల్లో కాలుష్యం పెరిగి ప్రజల



ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు లంచాలు తీసుకుని కళ్ళు మూసుకుంటున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు లేకపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారు. అసైన్డ్ భూములను రక్షిస్తూ, అక్రమ ఇటుక బట్టీలను తక్షణమే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే స్థానిక ప్రజల ఆరోగ్యాలతో పాటు, ఇటుక బట్టీలలో మగ్గిపోతున్న బాల కార్మికులకు విముక్తి కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.

# గంగిశెట్టి శ్రీనివాస్ సేవలు అభినందనీయం

### అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ





**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (పీపుల్స్ న్యూస్)** మహా శివరాత్రిని పురస్కరించుకుని రామప్ప దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం కీ:శే: గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్ దాతగా ఉచిత శుద్ధి చేయబడిన త్రాగునీటి కేంద్రాన్ని ములుగు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా రామప్పలో ఉచిత త్రాగునీరు అందించడం గొప్ప విషయమని మహేందర్ జీ అభినందించారు. కార్యక్రమంలో వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు, రామప్ప ఆలయ కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య, ఈ.ఓ శ్రీనివాస్, రామప్ప ఆలయ కమిటీ సభ్యులు, ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


# “రామప్పలో భక్తుల రద్దీ..

### కొబ్బరికాయల వ్యాపారి నిలువు దోపిడీ
### యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శివనామ స్మరణతో తెల్లవారుజాము నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు
### ఆలయ పూజారులు హరీష్ శర్మ, ఉమా శంకర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వెంకటాపూర్(రామప్ప):ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (పీపుల్స్ న్యూస్ )** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామ లింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శివనామ స్మరణతో తెల్లవారుజాము నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు ఆలయ పూజారులు హరీష్ శర్మ, ఉమా శంకర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టూ ప్రక్కల గ్రామాల్లోని నుండి భక్తులు ఆలయాలను చేరుకుని శివలింగా లకు అభిషేకం చేశారు. రామప్ప ఆలయ అధికారుల ఆధ్వర్యంలో ఉపవాసం ఉన్న భక్తులకు కందగడ్డ,అరటిపండ్లు, అందజేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, తీర్థ ప్రసాదాలు, తాగునీటి సౌకర్యం, ఏర్పాట్లు చేశారు, శివపార్వతుల కళ్యాణం, భక్తుల జాగరణ కోసం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామప్ప ఈవో బిల్లా శ్రీనివాస్, ఆలయ పూజారులు,రామప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిల్కూరి ఐలయ్య, మామిడిశెట్టి కోటి,శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. రామప్ప రామలింగేశ్వర స్వామి దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. స్వామి వారి దర్శనం కోసం తరలివచ్చే భక్తులను కొబ్బరికాయల వ్యాపారులు నిలువునా దోచేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులు కొబ్బరికాయ కొట్టడం ఆనవాయితీగా వస్తుంటుంది. బయట కిరాణా షాపుల్లో రూ 25 లకు కొబ్బరికాయ అమ్మితే ఇక్కడ మాత్రం రూపాయలు 50 లతో నిలువు దోపిడి చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జిల్లా ఉన్నత అధికారులు స్పందించి కొబ్బరికాయల వ్యాపారి నిలువు దోపిడి అరికట్టాలని భక్తులు కోరుతున్నారు

# రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రాతఃకాల అభిషేకం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన అంబటి అర్చన సంతోష్ రావు.





**వేములవాడ, ఫిబ్రవరి 15 (నినాదం)** పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రాతఃకాల అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఉదయం వేళలలోనే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేదమంత్రోచ్చారణల మధ్య, శైవ ఆచార్యుల సాన్నిధ్యంలో జరిగిన అభిషేక కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తింది. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేకాలు ఈ పవిత్ర కార్యక్రమంలో సంతోష్ రావు అంబటి అర్చన దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో నిర్వహించిన అభిషేకం ఆలయ వాతావరణాన్ని భక్తిరసమయం చేసింది. అనంతరం వారు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు చేసి కుటుంబ సమృద్ధి, ప్రజల శ్రేయస్సు కోరుతూ ప్రార్థనలు చేశారు. వేదఘోషల మధ్య ఆధ్యాత్మిక ఆనందం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో జరిగిన అర్చనలు, రుద్రపారాయణం, శివనామస్మరణ భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. “హర హర మహాదేవ” నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శివభక్తుల ఉత్సాహం, భక్తి పరవశం ప్రతి మూలలో కనిపించింది. భక్తులతో కళకళలాడిన ఆలయంఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తమ కోరికలను వ్యక్తం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ అభిషేకం, అర్చనలు ఆలయ చరిత్రలో మరో విశిష్ట ఘట్టంగా నిలిచాయి.మహాశివరాత్రి వేళ శివభక్తి సాక్షాత్కారమై దర్శనమిచ్చిన ఈ వేడుక భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచింది.

# యాభై ఏళ్ల కలకు వంతెన..

### ఎలిశెట్టిపెల్లికి బ్రిడ్జి గ్రీన్ సిగ్నల్
### మంత్రి సీతక్క ఆదేశాలతో కదిలిన అధికారులు..
### అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదన పంపింపు
### వర్షాకాల కష్టాలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు..



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(పీపుల్స్ న్యూస్)** ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపెల్లి గ్రామస్తుల యాభై ఏళ్ల నిరీక్షణకు ముగింపు దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామం వద్ద ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో ఇంజనీరింగ్ శాఖ అధికారులు స్థల పరిశీలన నిర్వహించి అంచనాలు సిద్ధం చేశారు. ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించడంతో బ్రిడ్జి మంజూరుకు మార్గం సుగమమైంది. ప్రతి వర్షాకాలంలో వాగు ఉప్పొంగడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవి. అత్యవసర పరిస్థితుల్లోనూ ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనేది. గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించిన మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులను ఆదేశించారు. త్వరలోనే బ్రిడ్జి మంజూరుతో ప్రజల కష్టాలు తీరనున్నాయని అధికారులు తెలిపారు. బ్రిడ్జి ప్రతిపాదనతో గ్రామానికి మోక్షం లభించినట్లైందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సీతక్క కృషిని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఎలిశెట్టిపెల్లి సహా పరిసర గ్రామాల అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుంది

# కాంగ్రెస్‌లో ‘షేర్’ ఫార్ములా ?

### ములుగు చైర్మన్ పీఠానికి ఇద్దరికీ అవకాశం?
### కాంగ్రెస్ క్యాంపులో ఉత్కంఠ రేపుతున్న పరిణామాలు
### స్వాతి, చంద్రకళల మధ్య పదవి పంపిణీపై ప్రచారం



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15( పీపుల్స్ న్యూస్)**
బీసీ మహిళ రిజర్వేషన్‌తో కాంగ్రెస్‌లో అంతర్గత పోటీ
రేసులో నలుగురు మహిళా కౌన్సిలర్లు
మంత్రి సీతక్క వద్ద లాబీయింగ్
క్యాంపు రాజకీయాల తర్వాత సమన్వయానికి ప్రయత్నాలు
నేటితో ఎన్నికతో తొలి చైర్మన్ ఎవరో తేలనున్న ఉత్కంఠ

ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఈ నెల 16న జరగనున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బీసీ మహిళకు రిజర్వ్ అయిన ఈ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు నలుగురు మహిళా కౌన్సిలర్లు బరిలోకి దిగడంతో పార్టీ అంతర్గతంగా పోటీ ఆసక్తికరంగా మారింది. అయితే తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇద్దరికి చైర్మన్ పదవిని రెండున్నర సంవత్సరాల చొప్పున పంచే ఫార్ములా అమల్లోకి రావచ్చన్న ప్రచారం జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది. మొత్తం 20 వార్డులు ఉన్న ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ ఐదు స్థానాలు, స్వతంత్రులు రెండు స్థానాలు, బీజేపీ ఒక స్థానంతో సరిపెట్టుకున్నాయి. దీంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైంది. అయితే అదే పార్టీలో నలుగురు మహిళా కౌన్సిలర్లు పీఠం కోసం పోటీ పడటం నాయకత్వానికి సవాల్‌గా మారింది.

నలుగురు మహిళా నేతల మధ్య పోటీ

చైర్మన్ రేసులో నాలుగో వార్డు నుంచి గెలిచిన గుంటోజు పావని నిరంజన్ చారి, మూడో వార్డు నుంచి విజయం సాధించిన యాసం వసంత రవికుమార్,ఆరో వార్డు నుంచి గెలిచిన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, ఎనిమిదో వార్డు నుంచి ఎన్నికైన నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ ప్రధానంగా ఉన్నారు. ఈ నలుగురూ తమ తమ రాజకీయ నేపథ్యం, వర్గాల మద్దతుతో మంత్రి సీతక్క వద్ద తీవ్రంగా లాబీయింగ్ చేసినట్లు సమాచారం. నల్లెల్ల స్వాతి కుటుంబానికి ప్రాంతీయంగా మంచి రాజకీయ చరిత్ర ఉండగా, గుంటోజు పావని స్వాతంత్ర్య సమరయోధుడు గుంటోజు నరసయ్య కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం ఆమెకు బలంగా మారింది.యాసం వసంత కుటుంబానికి మంత్రి సీతక్కతో సన్నిహిత సంబంధాలు ఉండగా, చంద్రకళ భర్త బిక్షపతి కూడా పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.

క్యాంపు రాజకీయాలు... కీలక ఫార్ములా

చైర్మన్ ఎంపికపై విభేదాలు తలెత్తకుండా ఉండేందుకు మంత్రి సీతక్క గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను హైదరాబాద్‌కు తరలించి క్యాంపు నిర్వహించినట్లు తెలిసింది. రెండు రోజుల పాటు జరిగిన చర్చల అనంతరం పార్టీలో సమతుల్యతను కాపాడే విధంగా ఒక కీలక ఫార్ములా రూపుదిద్దుకున్నట్లు సమాచారం. ఈ ఫార్ములా ప్రకారం నల్లెల్ల స్వాతి భరత్ కుమార్, చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి మధ్య చైర్మన్ పదవిని రెండున్నర సంవత్సరాల చొప్పున పంచే ప్రతిపాదనకు సభ్యుల నుంచి సానుకూల స్పందన లభించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఇద్దరికీ అవకాశం కల్పించడం ద్వారా పార్టీలో అసంతృప్తిని నివారించాలన్న వ్యూహం అమల్లోకి రావచ్చన్న చర్చ సాగుతోంది.

రేపటి ఎన్నికతో క్లారిటీ

ఈ ఫార్ములా అమల్లోకి వస్తే తొలి రెండున్నర సంవత్సరాలు చైర్మన్‌గా ఎవరు బాధ్యతలు చేపడతారన్నది రేపటి ఎన్నికతో స్పష్టత రానుంది. ఒకే పదవిని ఇద్దరికి పంచే విధానం స్థానిక రాజకీయాల్లో అరుదుగా కనిపించే పరిణామంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ అంతర్గత ఐక్యతను కాపాడేందుకు కాంగ్రెస్ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. అయితే ఈ ఫార్ములా భవిష్యత్తులో పార్టీ రాజకీయ సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది. మొత్తంగా ములుగు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరి ఖాతాలో పడుతుందన్నది రేపటి ఎన్నికతో తేలనుండగా, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

### రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్
### జవహర్ నగర్ లో వాలీబాల్ క్రీడలు ప్రారంభం







**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15( పీపుల్స్ న్యూస్)** క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో జవహర్ నగర్ వాలీబాల్ ప్రీమియర్ లిగ్ సీజన్ -1 క్రీడలను ఆదివారం నిర్వహించారు. ఈ క్రీడలకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై వాలీబాల్ క్రీడలను ప్రారంభిం చారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన కాసేపు క్రీడకారులతో వాలీబాల్ ఆట ఆడారు. అనంతరం క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవీణ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకుని గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ఆయన నిర్వాహకులను కొనియాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు శారీరక,మానసిక, ఉల్లాసానికి తోడ్పాటు అందిస్తాయని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలనికోరారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బాదం ప్రవీణ్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడల చీఫ్ ఆర్గనైజర్ కిరణ్, హతీష్, మనోజ్, భాస్కర్, రవి కుమార్, కార్తీక్ యూత్ నాయకులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి మహోత్సవం ,, 60 వ డివిజన్‌లో భక్తి వెల్లువ

### భారీ శివుని విగ్రహం ఏర్పాటు
### కీర్తనలు, శివ స్మరణలతో మార్మోగిన రాత్రి
### కార్పొరేటర్ మేకల సమ్మయ్య--శారద ఆధ్వర్యంలో ఘన నిర్వహణ
### అబ్బాస్ నిర్వహణలో ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించబడింది.









**రామగుండం, ఫిబ్రవరి 15 (పీపుల్స్ న్యూస్):**పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామగుండం 60 వ డివిజన్‌లో భక్తి పరవశం నెలకొంది. డివిజన్‌లో భారీ శివుని విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, భక్తులకు జాగారం చేసుకునే విధంగా అద్భుతమైన ఏర్పాట్లు చేశారు.శివాలయ ప్రాంగణం హరహర మహాదేవ నినాదాలతో మార్మోగింది. రాత్రంతా భక్తులు జాగారం చేస్తూ శివ కీర్తనలు, భజనలు, శివ స్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. చిన్నా--పెద్దా తేడా లేకుండా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకత్వంలో నూతన ఉత్సాహం,ఇటీవల నియమితులైన కార్పొరేటర్ మేకల సమ్మయ్య -- శారద దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం విశేషం.ఈ కార్యక్రమాన్ని తన భుజాలపై మోసుకుంటూ ముందుండి నడిపించిన అబ్బాస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శివభక్తిగా సేవాభావంతో ప్రతి ఏర్పాటును సమన్వయం చేస్తూ కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. భక్తి, ఐక్యతకు ప్రతీకగా శివరాత్రి వేడుకలు

60 వ డివిజన్‌లో జరిగిన ఈ మహాశివరాత్రి వేడుకలు భక్తి, ఐక్యత, సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. ప్రజల సహకారంతో నిర్వహించిన ఈ ఉత్సవాలు భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దారితీయాలని స్థానికులు ఆకాంక్షించారు.

## కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి, హర్యానా గవర్నర్.







**మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 15, (పీపుల్స్ న్యూస్ ) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భక్తుల కోలాహలం తో శివనామ స్మరణతో కీసర మారు మోగిపోయింది. ఈ సందర్భంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ అర్చకులు వీరికి ఘనంగా స్వాగతం పలికారు. పలువురు సీనియర్ జడ్జిలు కీసరకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు ఆలయ పరిసర ప్రాంతాలలో ఉన్న శివలింగాలకు భక్తితో స్వయంగా అభిషేకాలు చేశారు

## ఉర్సు ఉత్సవాలు మత సామరాస్యానికి ప్రతీక






**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15, (పీపుల్స్ న్యూస్ ) :** ఉర్సు ఉత్సవాలు మత సామరాస్యానికి ప్రతీకగా నిలుస్తాయని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు. హెచ్.ఎ.ల్ టౌన్షిప్ మస్జీద్ ఉర్సు కార్యక్రమంలో హెచ్.ఎ.డబ్ల్యు యూనియన్ నాయకులు హెచ్.ఎ.ల్ టౌన్షిప్ మస్జీద్ లో జరిగిన ఉర్సు ఈ షరీఫ్ హాజరత్ సలార్ మసూద్ గాజి కార్యక్రమంలో హెచ్.ఎ.ల్ కు చెందిన పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమం లో హెచ్.ఎ.ల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు మరియు కన్వీనర్ కె. వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయ్ ప్రసాద్,ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బాబీ, జాయింట్ సెక్రటరీ నాగార్జున,కోఆర్డినేటింగ్ సెక్రటరీ సురేష్, ఆంజనేయులు, మస్జీద్ మేనే జింగ్ కమిటీ నాయకులు అన్వార్,ఘోరీ,బేగ్, జభిఉల్లాహ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలలో పాల్గొన్న

### రాష్ట్ర ఐటి మినిస్టర్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు.





**మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 15, (పీపుల్స్ న్యూస్ ) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి రాష్ట్ర ఐటి మినిస్టర్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు ఆలయ అర్చకులు మంత్రి కి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రివర్యులు సతీ సమేతంగా స్వామివారి కల్యాణం లో పాల్గొన్నారు


## చింత గుర్తి సర్పంచ్ కు అభినందనలు తెలిపిన గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని గోపయ్య.



**ఖమ్మం, ఫిబ్రవరి 15, (పీపుల్స్ న్యూస్ ) :** 'స్థానిక పాలనలో మహిళా సాధికారత' అంశంపై సోమవారం హైదరాబాద్ లోని నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ భవనంలో జరుగు రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరం. లో శిక్షణను పొందటానికి ఎంపికైన చింత గుర్తి సర్పంచ్ తమ్మినేని ప్రియాంక కి చింతగుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని గోపయ్య అభినందనలు తెలియజేశారు.

# ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుంది

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, ఫిబ్రవరి 15, (పీపుల్స్ న్యూస్ ) :** నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు తాజాగా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శిల్పా నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో గత దశాబ్ద కాలంలో పటాన్చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వతంత్ర అభ్యర్థులు సైతం బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.. ఇందుకు సంపూర్ణ సహకారం అందించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు.. పూర్తి విశ్వాసంతో ఆశీర్వదించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాజ్ కుమార్, కృష్ణ, గోవింద్, మచ్చేందర్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి

### : డిజిపి బి. శివధర్ రెడ్డి.



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 15, (పీపుల్స్ న్యూస్ ) :** అజ్ఞాతంలో ఉన్న సీపీఐ (మావోయిస్టు) పార్టీ నాయకులు, కేడర్ ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి శివధర్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన పిలుపుమేరకు ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న వారంతా తిరిగి వచ్చి తమ కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతమైన, సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని డిజిపి బి. శివధర్ రెడ్డి పేర్కొన్నారు. గత రెండేళ్ల కాలంలో తెలంగాణ పోలీసుల నిరంతర కృషి ఫలితంగా వివిధ స్థాయిలకు చెందిన 588 మంది తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు నాయకులు, కార్యకర్తలు లొంగిపోయి సాధారణ జీవితంలోకి ప్రవేశించారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. వీరందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకం కింద లభించే అన్ని రకాల ప్రయోజనాలను అందజేశామని, ప్రస్తుతం వీరంతా తమ సొంత గ్రామాల్లో కుటుంబాలతో కలిసి ఎంతో క్షేమంగా, సంతోషంగా జీవిస్తున్నారని డిజిపి వారిని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకాల పట్ల నమ్మకం, అమలు తీరు చూసి ఇతర రాష్ట్రాల్లో ఉన్న అజ్ఞాత మావోయిస్టులు సైతం ఇక్కడి పోలీసుల ఎదుట లొంగిపోయి సమాజంలో కలిసిపోతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన మిగిలిన 15 మంది మావోయిస్టు నాయకులు, కేడర్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని శాంతియుత భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని డిజిపి బి. శివధర్ రెడ్డి పునరుద్ఘాటించారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున తక్షణ సహాయం అందజేయడంతో పాటు, వారు సమాజంలో ఆత్మగౌరవంతో బతికేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాంతియుత మార్గాల ద్వారానే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, సాయుధ మార్గం, అజ్ఞాతవాసం వీడి బయటకు రావడం ద్వారా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డిజిపి బి.శివధర్ రెడ్డి సూచించారు.

# బీరంగూడ గుట్ట వద్ద సాఫీగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ











**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 15, (పీపుల్స్ న్యూస్ ) :** మహాశివరాత్రి పర్వదినం, ఆదివారం కావడంతో బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో సైబరాబాద్ అమీన్పూర్, ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ట్రాఫిక్ ఏర్పాట్లు సత్ఫలితాలనిచ్చాయని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు. గత ఏడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తుగా ప్రణాళికలో భాగంగా పార్కింగ్ స్థలాలను పెంచడంతో పాటు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించామన్నారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ స్వయంగా దేవాలయాన్ని సందర్శించి భక్తులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్షించారు. అదేవిధంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించేందుకు నార్సింగి, బీరంగూడ, కేపీహెచ్బీ, అలాగే బౌద్ధ భిక్షువులు తాత్కాలికంగా నివసిస్తున్న ఇస్నాపూర్ ప్రాంతాలను కూడా సందర్శించి సమీక్ష నిర్వహించారు.డ్రోన్లతో నిఘా..సీసీ కెమెరాలతో పర్యవేక్షణ మహాశివరాత్రి పర్వదినం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. రద్దీని నియంత్రించేందుకు, దర్శనాలు సాఫీగా సాగేందుకు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు, క్రైమ్స్ టీంలు, షీ టీమ్ సిబ్బంది సమన్వయంతో పనిచేశారన్నారు. 50 సీసీ కెమెరాల ద్వారా క్యూలైన్ల పరిస్థితిని,డ్రోన్ల సాయంతో ట్రాఫిక్ కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎక్కడా వాహనాలు నిలిచిపోకుండా ప్రత్యేక బలగాలను మోహరించారన్నారు.సజావుగా దర్శనాలు రోటేషన్ పద్ధతిలో క్యూలైన్లను క్లియర్ చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.సైబరాబాద్ పోలీసులు ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ సమస్య తలెత్తకపోవడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయంతోనే ఈ ప్రక్రియ విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 196 మందిపై కేసు నమోదు





**సైబరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 15, (పీపుల్స్ న్యూస్ ):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 196 మందిపై కేసులు నమోదు చేశారు. వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టామని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం196 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశామున్నారు. వీరిలో 140 ద్విచక్ర వాహనదారులు, 13 ఆటోలు,41 కార్లు, 2 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయని వివరించారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 157 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,26 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,13 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని డీసీపీ పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత వారం లో మొత్తం 212 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో జైలు ఆరుగురికి జరిమానా, సోషల్ సర్వీస్, 206మందికి జరిమానా విధించినట్లు తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (పీపుల్స్ న్యూస్)** ఆదివారం వెంకటాపూర్ మండలం పాలంపేట ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల అద్భుత శిల్ప సౌందర్యం కలిగిన రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రామప్ప దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రి అనసూయ సీతక్కకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.రామప్ప ఆలయ ప్రాంగణంలో జాగరణ భక్తులకోసం ఏర్పాటుచేసిన శాతరాజు నవ్యజా పేరిణి బృందం విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల 12 మంది విద్యార్థుల నృత్య కలప్రదర్శన , ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ









కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆలయ ఈవో, రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ ప్రధాని ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం



**బంగ్లాదేశ్ :**బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీఎన్పీ (బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ) ఛైర్మన్ తారిక్ రహ్మాన్ త్వరలో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు . ఫిబ్రవరి 17న జరగనున్న ఈ కార్యక్రమానికి భారత ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది . బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ సలహాదారు ప్రొఫెసర్ మొహమ్మద్ యూనస్ ప్రధాని మోదీతో సహా 13 దేశాధినేతలను ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆహ్వానించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే, ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరు కాకపోవచ్చని తెలుస్తోంది. అదే రోజున ఫ్రాన్స్ అధ్యక్షుడితో కలిసి ప్రధాని మోదీ కొన్ని కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో బంగ్లాదేశ్ వెళ్లకపోవచ్చని తెలిసింది. అయితే, ప్రధానికి బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ లేదా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ బంగ్లాదేశ్ ప్రధాని ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది .భారత్‌తో పాటు చైనా, సౌదీ అరేబియా, పాకిస్థాన్, టర్కీ, యూఏఈ, ఖతర్, మలేషియా, బ్రూనై, శ్రీలంక, నేపాల్, మాల్దీవులు, భూటాన్ దేశాల అధినేతలకు బంగ్లాదేశ్ ప్రధాని ప్రమాణస్వీకారోత్సవానికి ఆహ్వానాలు అందాయి. పార్లమెంటు హౌస్‌లోని సదరన్ ప్లాజా భవనంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తారిక్ రహ్మాన్‌తో దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఇది తమ దేశ చరిత్రలో ఓ కొత్త అధ్యాయమని బీఎన్పీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటులోని 299 స్థానాల్లో 212 సీట్లను బీఎన్పీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక జమాతే ఇస్లామీ పార్టీ 70 సీట్లలో, ఇతర స్వతంత్ర అభ్యర్థులు మిగిలిన స్థానాల్లో విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇక బీఎన్పీకి చెందిన సీనియర్ హిందూ నేత గయేశ్వర్ కూడా ఈ ఎన్నికల్లో ఢాకా-3 నియోజకవర్గం నుంచి ఘన విజయం సాధించారు.

# మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరికి...?

## వలస నేతలకా.. కాంగ్రెస్ పాత నేతకా.!

## కోరుట్లలో వేడెక్కిన రాజకీయం .!



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (పీపుల్స్ న్యూస్) :** కోరుట్ల పట్టణంలో మున్సిపల్ చైర్మన్ పదవి కేటాయింపుపై రాజకీయ వర్గాలు, ప్రజల్లో ఆసక్తికరమైన చర్చలు కొనసాగుతున్నాయి. పదవిని నిజాయితీగా పార్టీకి సేవ చేసిన నిబద్ధత గల కార్యకర్తలకు ఇవ్వాలా... లేక ఇటీవల రాజకీయ అవకాశాల కోసం పార్టీలో చేరిన నాయకులకు ఇవ్వాలా అన్న ప్రశ్న చర్చనీయాంశంగా మారింది. స్థానిక ప్రజల అభిప్రాయం ప్రకారం, కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో అండగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వారినే గుర్తించి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ సేవ చేసిన నిజమైన కార్యకర్తలకు గౌరవం దక్కాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ఇక గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రయోజనాలు పొందిన కొందరు నాయకులు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లో చేరి పదవుల కోసం ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో అసలు పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని నిజమైన సేవాభావం ఉన్న నాయకుడిని ఎంపిక చేస్తుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మున్సిపల్ చైర్మన్ ఎంపికపై తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం ఎలా తీసుకుంటుందో అన్న దానిపై కోరుట్ల రాజకీయ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

# మాది మానవ కులం కులరహిత గ్రామంగా సౌందలా ఏకగ్రీవ తీర్మానం

**మహారాష్ట్ర :** మహారాష్ట్ర లోని అహల్యానగర్ (అహ్మద్ నగర్) జిల్లాలో ఉన్న సౌందలా గ్రామ పంచాయతీ సంచలన తీర్మానాన్ని ఆమోదించింది. సౌందలాను కులరహిత గ్రామంగా ప్రకటించింది. 'మా అందరిది మానవ కులం' అని గ్రామస్థులు నినదించారు. ఫిబ్రవరి 5న ఉదయం ఈ ఊరిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కుల,మతాలకు అతీతంగా గ్రామస్థులంతా పెద్దసంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. ఆ వెంటనే గ్రామ సర్పంచ్ శరద్ అర్గాడే కీలక ప్రకటన చేశారు. కులమతాలకు అతీతంగా మనుషులందరి రక్తం ఎరుపు రంగులోనే ఉన్నందున, ఊరిని కులరహితంగా మారుద్దామని వెల్లడించారు. ఈమేరకు ప్రతిపాదనతో ఆయన ప్రవేశపెట్టిన తీర్మానంపై గ్రామ పంచాయతీ ఆమోద ముద్ర వేసింది. దీనిపై పూర్తి వివరాలతో 'ఈటీవీ భారత్' గ్రౌండ్ రిపోర్ అంటరానితనం, కుల వివక్షపైనే మా పోరాటం"సౌందలాను కులరహిత గ్రామంగా ప్రకటించాం. స్థానిక మరాఠీ భాషలో నేను ప్రవేశపెట్టిన తీర్మానానికి ఫిబ్రవరి 5న గ్రామసభ, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్థుల ఏకగ్రీవ మద్దతు లభించింది. మతపరమైన ఘర్షణలను ఆపడానికి, శాంతి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, కుల వివక్షపై పోరాడటానికి, మానవ హక్కుల ఉల్లంఘనను నిలువరించడానికి ఈ నిర్ణయాన్ని తీసుకున్నాం. అంటరానితనం అనే దానికి తావు ఉండకూడదు. ప్రజల మధ్య సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావాన్ని పెంపొందించడమే మా లక్ష్యం. భారత రాజ్యాంగ ప్రవేశిక కూడా దేశ ప్రజల నుంచి ఇవే ఆశిస్తోంది. రాజ్యాంగ ప్రవేశిక నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు మా గ్రామస్థులంతా ఏకతాటిపైకి వచ్చారు. అందరిదీ మానవ కులమే అని తీర్మానించారు. మా తీర్మానాన్ని తదుపరిగా మహారాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నాం" అని సర్పంచ్ శరద్ అర్గాడే 'ఈటీవీ భారత్'కు తెలిపారు.



# కర్ణాటక సీఎం సిద్ధరామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం డీకే

**కర్ణాటకు:** సిద్ధరామయ్య మధ్య సీఎం పదవి కోసం గత కొంతకాలంగా బయటపడని వివాదం కొనసాగ ుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఆశ్చర్యకరమైన ఘటన చోటుచేసుకుంది. కర్ణాటకలోని హావేరీలో జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం సిద్ధరామయ్య నిలువెత్తు విగ్రహాన్ని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు ఉంద ంనే ప్రచారానికి చెక్ పెట్టే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది.సిద్ధరామయ్య నాయకత్వంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలననువిజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ సంద ర్భంగా సీఎం విగ్రహావిష్కరణ జరిగింది. పార్టీలో ఐక్యతను, సమష్టి కృషిని ప్రజలకు చాటడమే ఈ కార్యక్రమం లక్ష్యమని డీకే శివకుమార్ స్పష్టంచేశారు. గ్యారంటీ పథకాల అమలులో సిద్ధరామయ్య పోషించిన పాత్రను కొనియాడుతూ.. ఆయన చరిత్రలో ప్రజా నాయకుడిగా నిలిచిపోతారని అన్నారు.విగ్రహావిష్కరించిన తర్వాత సిద్ధరామయ్యకు డీకే శివకుమార్ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇద్దరూ ఒకే వేదికపై కనిపించడం, ఒకరినొకరు గౌరవించడం రాష్ట్ర రాజకీయాల్లోచర్చనీయాంశమైంది. సిద్ధరామయ్య సైతం తన విగ్రహాన్ని డీకే ఆవిష్కరించడంపట్ల హర్షం వ్యక్తంచేశారు. ఇది తన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీ సమష్టి కృషికి దక్కిన గుర్తింపని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం పదవి రేసులో పోటీ పడుతున్న ఈ ఇద్దరు ఇలాంటి ఐక్యతను చూపడంరాష్ట్ర రాజకీయాలకు కొత్త సంకేతంగా మారింది.



# '2021లో డీఎంకే ఓడిన సీట్లను మాకు ఇవ్వాలి- అధికారంలో వాటా కూడా కావాలి'- స్టాలిన్ వ్యాఖ్యల వేళ కాంగ్రెస్ డిమాండ్

**తమిళనాడు:** ప్రభుత్వ అధికారంలో తమకు వాటా కావాలని మరోసారి కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. 2021లో జరిగిన తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోయిన సీట్లను మాత్రమే తాము కోరుతున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు విరుద్‌నగర్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనాయకుడు మాణికం ఠాగూర్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. కాగా, తమిళనాడుకు సంబంధించినంత వరకు అధికారంలో వాటా అనేది సాధ్యపడదని ఇటీవలే ఓ కార్యక్రమంలో డీఎంకే నాయకుడు, సీఎం స్టాలిన్ వ్యాఖ్యానించారు. అంతలోనే అధికారంలో వాటా కోసం కాంగ్రెస్ నేత మాణికం ఠాగూర్ మరోసారి డిమాండ్ చేయడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.అధికారంలో వాటా తప్పనిసరిఈ ఏడాది జరగబోయే తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే 170 స్థానాల్లో పోటీ చేస్తుందని రాష్ట్ర మంత్రి రాజా కన్నప్పన్ ఫిబ్రవరి 13న మదురైలో జరిగిన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. అందులో 160 సీట్లలో డీఎంకే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2021లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోయిన



సీట్లనే తమ పార్టీ అడుగుతోందని అన్నారు.' '2021లో మీరు (డీఎంకే) 173 సీట్లలో పోటీ చేసి 133 స్థానాల్లో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో డీఎంకే గెలవని సీట్లను మేము (కాంగ్రెస్) కోరుతున్నాం. అధికార భాగస్వామ్యం కూడా కావాలి. అధికారంలో వాటా మా పార్టీ హక్కు. ప్రజలే ఆ విషయాన్ని నిర్ణయిస్తారు" అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దానికి మంత్రి రాజకన్నప్పన్ మాట్లాడిన వీడియోను అటాచ్ చేశారు. అధికారంలో వాటా డిమాండ్ చేస్తున్న కాంగ్రెసతమిళనాడులో మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈసారి తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని డీఎంకేను కోరుతోంది. అలాగే ఎన్నికల తర్వాత అధికారంలో కూడా తమకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఇదే విషయంపై డీఎంకే చీఫ్, ముఖ్యమంత్రి స్టాలిన్ ఇటీవల ఓ కార్యక్రమంలో స్పందించారు. అధికారంలో వాటా అనే వాదన తమిళనాడుకు సరిపోదని, ఆ విషయం డీఎంకే, కాంగ్రెస్‌కు తెలుసన్నారు. మధ్యలో ఉన్న కొందరు కూటమిని చీల్చేందుకు చేస్తున్న కుట్రే ఈ ప్రచారమని వ్యాఖ్యానించారు. దీన్ని కూటమిని బలహీనపరచే ప్రయత్నంగా కొట్టిపారేశారు. అలాగే కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని కూడా స్టాలిన్ ఖండించారు. డీఎంకే కూటమిలో ఎలాంటి సమస్యలు లేవని, పరస్పర అవగాహనతోనే ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. తమిళనాడు ఎప్పటి నుంచో స్వయం ప్రతిపత్తి, కేంద్రంలో సమాఖ్య వ్యవస్థ అనే సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. ఇక్కడ అధికార భాగస్వామ్యం అనే భావనకు స్థానం లేదని, కూటమిలోని మిత్రపక్షాలన్నీ దీన్ని అంగీకరించాయని చెప్పారు.


# మెట్రో స్లాబ్ కూలిన ఘటనలో ఐదుగురు అరెస్ట్.. కాంట్రాక్టర్లకు రూ.6 కోట్లు జరిమానా

**ముంబై:** మహారాష్ట్ర రాజధాని ముంబైలో మెట్రో స్లాబ్ కూలిన సంఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను సస్పెండ్ చేసింది. ఈ ప్రాజెక్టులో పాల్గొన్న కాంట్రాక్టర్లకు రూ. 6 కోట్ల జరిమానా విధించింది. (నిర్మాణ సంస్థకు చెందిన ఐదుగురిని పోలీ సులు అరెస్ట్ చేశారు. శనివారం మధ్యాహ్నం ములుం డ్‌లోని ఆర్టరీ ఎల్‌బిఎస్ మార్గ్‌లో నిర్మాణంలో ఉన్న మెట్రో లైన్ స్లాబ్ ఊడింది. రోడ్డుపై వెళ్తున్న ఆటో, ఒక కారుపై ఆ భారీ స్లాబ్ పడింది. ఒక వివాహానికి వెళ్తున్న స్థానిక సమాజ్‌వాదీ పార్టీ నేత, గ్రామ పెద్ద రామ్‌ధన్ యాదవ్ ఈ ప్రమాదంలో మరణిం చారు. మరో ముగ్గురు గాయపడ్డారు.కాగా, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి మంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ సంఘటనపై సీరియస్‌గా స్పందించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్యజీత్ సాల్వే ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు.అలాగే యాదవ్ కుటుంబానికి పరిహారాన్ని రూ. 15 లక్షలకు పెంచినట్లు షిండే వెల్లడించారు.



# రష్యా చమురు దిగుమతులను భారత్ నిలిపివేస్తుందా

**రష్యా** చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందంటూ అమెరికా ప్రకటించిన నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తాజాగా స్పందించారు. వ్యూహాత్మక ప్రాముఖ్యత ఉన్న అంశాల్లో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడమే భారత దేశ విధానమని మంత్రి స్పష్టం చేశారు . జర్మనీలోని ప్రస్తుతం జరుగుతున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో మంత్రి జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోళ్లపై విలేకరులు ఆయనను ప్రశ్నించారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా రష్యా చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేయనుందా? అని ప్రశ్నించారు. ఇది దేశ



వ్యూహాత్మక నిర్ణయాలపై ప్రభావం చూపుతుందా? అని అడిగారు.ఈ ప్రశ్నలకు మంత్రి జైశంకర్ స్పందిస్తూ ఇంధన కొనుగోళ్ల అంశం సంక్లిష్టమైనదని అన్నారు. ఇతర దేశాల్లోని సంస్థల వలెనే భారతీయ ఇంధన కంపెనీలు కూడా తమ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాయని తెలిపారు. ధరలు, ఇంధన లభ్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇక భారత్ ఎల్లప్పుడూ పూర్తి స్వాతంత్ర్యంతో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. భారత దేశ చరిత్ర చూస్తే ఇది స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు.భారత్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివారం స్పందించారు. రష్యా కొనుగోళ్లను నిలిపివేస్తామంటూ భారత్ తమకు హామీ ఇచ్చిందని అన్నారు.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
సోమవారం, ఫిబ్రవరి 16, 2026



# పూల కొలిమి ఎవరు మీరు?

కలలో కోమలి తన కౌగిట్లోకి తనని ఆహ్వానిస్తున్న దృశ్యం ఒకవైపు.. అంతలోనే తన గొంతుపైకి దూసుకొస్తున్న కత్తి దృశ్యం మరోవైపు. కానీ, ఆ కత్తిని దూస్తున్న చెయ్యి ఎవరిదోనని తెలుసుకునే లోపలే.. రఘుశెట్టి తన తోటబంగ్లా దగ్గరున్న అరటి తోటలో తల, మొండెం వేరై కనిపించాడు. అదే ఉదయం, కోమలి మరోవైపు తమ దేరా గుడిసెని మడతపెట్టి.. గాడిదపై వేసుకుని ఏమీ ఎరుగని భర్తతోపాటు వేరే ఊరికి బయలుదేరింది. అక్కడ మరో దొరకోసం మళ్లీ వారం రోజుల్లోనే కత్తి చెయ్యడానికి.. కాదు కాదు, గుండెల్లోకి దుయ్యడానికి కాబోలు.

ప్రకృతిని మించిన అందమొకటి నవ్వుతూ, తనవైపే కైపుగా చూస్తూ తననే ఆహ్వానిస్తుంటే.. అడ్డుగా ఏదో తాకసాగింది. తాను ఆశపడిన అందం అందుకునేంత దూరంలో ఉన్నా కూడా తనకు దక్కకపోతుండే సరికి.. రఘుశెట్టికి కోపం వచ్చింది. ఏదో విధంగా ఆ అందాల విందుని అందుకున్నాను అనుకునే లోపలే.. మళ్లీ తన మెడపై ఏదో తగులుతున్నట్లుగా అనిపించింది.తేరిపారా చూసేసరికి తాను ఒకరి తల తియ్యడానికి చేయిస్తున్న కత్తే అది. దాన్ని పట్టుకున్న చెయ్యి ఎవరిదోనని చూసేలోపలే.. ఊపిరి ఆగినట్లుగా, ప్రాణం పోయినట్లుగా అనిపించింది. దాంతో..“ఎవరు మీరు?”.. అని కేకేశాడు.అంతలోనే కళ్లు తెరుచుకున్నాయి. కల చెదిరింది. ఆ దిగ్భ్రాంతి నుంచి తేరుకుని గుండెలనిండా ఊపిరి పీల్చుకుని.. తన గదిలోంచి బయటికి వచ్చాడు. తన చుట్టూ ఉన్నదేదీ మారలేదు. పనివాళ్లు ఎవరిపనిలో వాళ్లున్నారు. భార్య మాధవిశెట్టి.. కాఫీ కప్పుతో తన ముందు నిలబడి ఉంది. దాన్ని అందుకుని నుదిటిపై చేరిన తడిని తుడ్చుకుని ఆలోచనలో పడ్డాడు.

సింధూపురం చుట్టుపక్కల రఘుశెట్టి చూడని, దక్కించుకోని అందమంటూ లేదు. ఆ ఊరికి కొత్తగా వచ్చిన అందంపై ఆశ పెంచుకుని దక్కించుకోడానికి చేయని ప్రయత్నమంటూ లేదు. తన పూర్వీకులు సంపాదించి పెట్టిన ఆస్తులు బాగా ఉండటంతో.. కష్టం తెలియకుండా, సుఖాలకోసం ఆరాట పడ్తుంటాడు. రోజంతా పొలాల్ని చూసి రావడం, మధ్యలో అవకాశం దొరికితే సుఖాలవెంట పరుగెత్తడం తప్ప.. మరో ఆలోచనలేని మనిషి.అంతలో ఒకరోజు వాన చినుకులు మంద్రంగా రాలుతున్నప్పటికీ.. రఘుశెట్టి తన పొలం నుంచి బుల్లెట్టు బండిపై ఇంటికి బయలుదేరాడు. కానీ, ఊరు శివార్లోకి చేరుకునేసరికి ఆకాశంలో మేఘాలన్నీ మెరుపుదాడికి సిద్ధమయ్యాయి. చూస్తుండగానే వర్షం మొదలై ఉగ్రరూపం దాల్చేసరికి, రఘుశెట్టి తలదాచుకోడానికి దిక్కులు చూశాడు. రోడ్డు పక్కనే, పొలంలో కలుపుతీసే పనిముట్లని సానబెట్టే బైరుకమ్మరోళ్ల దేరా గుడిసె ఒకటి కనిపించింది. అక్కడికి వెళ్లడానికి ముందుగా కాస్త సంశయించినా.. రఘుశెట్టికి మరో దారిలేక తన బుల్లెట్టు బండిని అటువైపు మళ్లించాడు.బయట వర్షం కురుస్తున్నదని కాబోలు.. బుల్లెట్టు శబ్దానికి కూడా గుడిసెలోంచి ఎవరూ బయటికి రాలేదు. వర్షానికి తడిసిపోతున్న రఘుశెట్టి తన బండిని గుడిసె బయటే ఆపేసి.. లోపలికి పరిగెత్తి, ఆ గుడిసెలో కనిపించిన అప్సరసను చూసి అలాగే స్తంభించిపోయాడు.

ఆమె అతన్నలా చూసి దిగ్భ్రాంతి చెందినా కూడా తడుముకోకుండా..“ఏం కావాలి దొర?” అని అడిగింది.రఘుశెట్టి ఆమె అందం చూసి తేరుకోలేక అలాగే మిన్నకుండిపోయాడు. ఆమె మళ్లీ అదే ప్రశ్నని సంధించేసరికి తేరుకున్న అతను..“హా!.. ఏమీ వద్దు. వర్షం పడ్తుంది కదా! తడిసిపోతానని ఇలా లోపలికి వచ్చాను..” అని తలవెంట్రుకల్ని విదిలించుకుంటూ ఆమెవైపు అలాగే చూస్తుండిపోయాడు.ఆమెకి అతని చూపుల ఉద్దేశం ఇట్టే అర్థమైపోయింది. అందుకే తెలివిగా..“కొలిమి దగ్గర కూసో దొర! సలి తగ్గుతది..”ఆమె మాట్లాడుతూనే ధైర్యాన్ని తెచ్చుకుంది. ఆ ఊరి దొరల్ని ఎదురించి తాముండే ఆ నెలరోజులు కూడా ప్రశాంతంగా జీవించలేమని ఆమెకు తెలుసు. ఆ నెలరోజుల్లో ఆ ఊరికి అవసరమైన వ్యవసాయ పనిముట్లన్నిటినీ సానపెట్టి.. అవసరమైతే కొత్తవి తయారుచేసి ఎంతోకొంత డబ్బుని పోగేసుకుని.. మరో ఊరికి వలసపోతూ బతికే సంచారజాతికి ఉండే విలువ ఏమిటో ఆమెకి తెలుసు. రఘుశెట్టి కొలిమికి దగ్గరున్న పీటపై కూర్చుని..

“జర నిప్పులు రాజెయ్యి..” అన్నాడు చలికి వణికిపోతూ “గట్లనే దొర! పిలగాణ్ని గిప్పుడే జోలెలేసినా. ఇగ వస్తున్నా..” అని గుడిసెలోని పరదా చాటుకెళ్లింది.అప్పటి వరకూ రఘుశెట్టి చుట్ట వెలిగించి గాల్లోకి పొగలు వదులుతున్నాడు.అంతలోనే ఆమె వచ్చి కొలిమిలోని బొగ్గుల్ని సరిచేస్తూ గాలిమరని తిప్పసాగింది. కొద్దిసేపట్లోనే సెగలు కక్కుతూ కొలిమి బంగారు వర్ణంలోకి మారింది. ఆమె ఒకవైపు కొలిమిని రాజేస్తుంటే.. మరోవైపు రఘుశెట్టి మనసులో కోరికలు రాజుకోసాగాయి. అతని చూపులన్నీ ఆమె ఒంటిని ఘాటుగా తడుముతున్నాయి. అయినా ఆమె తన ఒంటిని చీరకొంగుతో కప్పేసుకుంటూ.. ఏమీ పట్టనట్లుగా ఉండిపోయింది. కానీ, రఘుశెట్టేకల్పించుకుని..“నీ పేరేంది పిల్లా?” అని ఆమెని అదోలా చూస్తూ, పొగని వదులసాగాడు.“నా పేరు కోమలి దొర!” అని తలెత్తకుండానేకొలిమిని సరిచెయ్యసాగింది.“నీ పేరు నీలకనే షానా సక్కగున్నది. అయినా గింతటి వానల నిన్ను ఒక్కదాన్ని వదిలి నీ మొగుడేడికి పోయిండు?” అని నాలుకతో పెదవుల్నితడుపుకోసాగాడు.

“పనిమీద బయటికెళ్లిండు. బేగిన్నే వస్తాడు. మాలాంటి బతుకులున్నోళ్లు బయటికెళ్లకపోతే కడుపులెట్ల నిండుతాయి?” అని తన భర్త కష్టాన్ని గుర్తు చేసుకుంది.“గా సంగతి సరే గానీ, వానేమో గట్టిగ కురుస్తున్నది. నీ దేరా గుడిసేమో గాలికే కొట్టుకు పోయేటట్లున్నది. సూరుమీది నీళ్లన్నీ గుడిసెలకే వస్తున్నట్లున్నయ్. సంటి పోరగానితోని గీడెట్ల ఉంటావు. గీడనే నా తోట బంగ్లా ఉన్నది. నీవు సరే అంటే.. వాన వెలిసేదాక గాడ వెచ్చగై వద్దువు గానీ..”రఘుశెట్టి మాటలు ఏవగింపుగా అనిపించాయి. అయినా తనని తాను అదుపు చేసుకుని..“ఏరువాక వానకి ఏరులు పారినా.. గీ గుడిసెలోకి నీళ్లు రావు. గుడిసె సుట్టూ నా మొగుడు ఒక కాలువ సేసిండు. సూరునుంచి కారిన నీళ్లన్నీ గా కాలువల్నే పడ్తయ్. ఊరందరికీ ఎవుసానికి పనికొచ్చే సామాన్లు సేసిచ్చినా గుటా మేం మీ ఊర్లోకి రానట్లే.. గీ నీళ్లు గుటా గుడిసెలోకి రావు దొర. ఇక నీ తోట బంగ్లాలో యాటలు కోసినా నేను మర్లి సూసేదే లేదు. నా మొగుడు బతికినంతకాలం వాడితోనే ఏదైనా..”కోమలి మాటలు రఘుశెట్టికి కొలిమిలో కాలుతున్న ఇనుప చువ్వలకంటే ఎక్కువ వాడివేడిగా అనిపించాయి. రఘుశెట్టి కాసేపటి మౌనం పిమ్మట పెదవి విరుస్తూ..“కొలిమిలో కాలుతున్నంత సేపే ఆ బొగ్గులన్నీ బంగారు రంగులో కనిపిస్తాయి. ఆరిపోతే నలుపే. ఇంతకాలం ఆ నలుపులోనే నలిగిపోయాను. ఒక్కసారైనా బంగారంలో మునిగి తేలాలని ఉంది. నీలో నేను నా జన్మలో సూడని సక్కదనముంది. కొలిమి నిండా నీలాగా బంగారు పువ్వులే కనిపిస్తున్నాయి.నీవు ఎప్పటికీ ఆరని బంగారు పూల కొలిమివి. ఆ కొలిమిలో ఒక్కసారి కాలిపోవాలని ఉంది..”రఘుశెట్టి మాటలు ఆమెకి మహాకంపరంగా అనిపించాయి. అయినా ఆమె తెలివిగా ఆవేశపడకుండా..“అవును దొర! బొగ్గులు నలుపే కానీ, ముట్టుకుంటే మసిమరకతోనే ఆపేస్తాయి. కానీ, బంగారు పూలకొలిమికి కాల్చడం, మరమ్మతులు సేయడం తప్ప.. జాలిపడి వదిలెయ్యడం రాదు కదా. బొగ్గులు బంగారు పువ్వులుగా మారిన మరుక్షణం మళ్లీ బొగ్గులుగా మారలేవు. బూడిద తప్ప ఇంకేమీ మిగలదక్కడా. గీ పూలకొలిమి సూడనికే సక్కగుంటది. కొలిమికి సేరిందేది గుటా మునుపటిలాగా తిరిగిపోదు. కర్గిగైనా పోవాలే.. లేకపోతే కాలైనా పోవాలే..”కోమలి మాటలు రఘుశెట్టికి తనని కొలిమిలో వేసి కాలుస్తున్నట్లుగా అనిపించాయి. ఇక ఆమె తన దారికి ఎట్లాగూ రాదని అర్థమయ్యాక..“సరే కోమలి! నీకు నా ఆస్తంతా రాసిచ్చినా నీవు నా దగ్గరికి రావని అర్థమైంది. కానీ, నీవు నాకొక మాటివ్వాలి. నాకొక కత్తి సేసి పెట్టాలి.దాన్ని సూస్తుంటే అది నీకంటే సక్కగుండాలి. దానికోసం నేను ఎన్ని డబ్బులైనా ఇస్తాను. కానీ, అది సెయ్యకుండా నీవు ఊరు దాటితే మాట మంచిగుండది. భయానా ఎంతివ్వల్నో సెప్పు..”చెప్తున్న రఘుశెట్టి మాటల్లో ఇంకేదో వక్రబుద్ధి ఉన్నట్లనిపించింది. అందుకే కాసేపు మౌనంగా ఉండిపోయింది. దాంతో రఘుశెట్టి..“డబ్బులిస్తాను నా తోట బంగ్లాకి రమ్మంటే రానంటివి. పోనీలే పతివ్రతవని గమ్మునుంటి. ఊరందరికి సేసిచ్చినట్లే నాగ్గుటా ఒక కత్తి సేసియ్యమన్నాను. దానికి గుటా ససేమిరా అంటున్నావు. సంగతేమున్నది? నన్ను కాదని గీ ఊరు దాటుతావా? నేను అనుకుంటే నిన్ను గిప్పుడే నా బంగ్లాకి ఎత్తుకుపోతాను. ఎంత కావల్నో అడుగు కానీ, వారం దినాల్లో నాకు కత్తి కావాలి. యాభై రూపాయలు భయానా కింద తీసుకో” అని తనని ముట్టుకుంటూ డబ్బు ఇస్తుంటే, కోమలి వెనక్కి జరిగి..“అహ! భయానేమీ వద్దు దొర. కత్తిని సేసినంక డబ్బులిద్దువు గనీ. నా మొగుడికి తెల్వకుండా భయానా తీసుకోను..”ఆమె మాటల్లో భయం తొణికిసలాడింది.“భయానా తీసుకోవడానికే భయపడుతున్నావంటే.. ఇంకేదో ఉన్నట్లుంది. ఈ ఊరి కరణం గాడికి శానా సామాన్లు సేసిచ్చింద్రు కదా. వాడి బంగ్లాకేమైనాపోయినవా గిటా?”రఘుశెట్టి మాటలు కొలిమిలోని వేడికంటే ఎక్కువ కోపాన్ని కలిగించాయి.

“దొరా! నాలుగు మాటలొద్దు. మేలిమి బంగారు సహితం మెరవాలన్నా కొలిమికే చేరాలి. కానీ, కొలిమి ఎప్పటికీ బంగారుపూలతోనే నిండి ఉంటుంది. కొలిమి బంగారమవ్వాలంటే.. బొగ్గులు గట్టిగా ఉంటే సరిపోతది. మా బతుకులు బొగ్గులే కావొచ్చు. కానీ, కాలిస్తే బంగారు వర్ణమే.. మా గుణాల మాదిరి. మా బతుకులు మేలిమి బంగారమని మురిసే మీలాంటోళ్ల గుణాలన్నీ బొగ్గుల్లాగా నలుపే కదా..”కోమలి మాటల్లో కొలిమిలోని సెగలు కనిపించాయి.

“ఏయ్! ఏం మాట్లాడుతున్నావే..” అనిచెయ్యెత్తబోయాడు.

“వాన ఆగింది! జర పొయిరా దొర” అని బయటికి చెయ్యి చూపిస్తూ.. కోమలి కొలిమి దగ్గరినుంచి లేచింది.రఘుశెట్టికి ఆమె మాట చాలా అవమానంగా తోచింది. తన ఉక్రోశాన్ని ఆపుకోలేక..“నేను అడిగిన కత్తి సెయ్యకపో. గప్పుడు నీ సంగతి సెప్తాను..” అని కోపంగా లేచి వెళ్లిపోయాడు.“కత్తి సెయ్యనీకే దొరా.. మేం పొట్ట చేత్తో పట్టుకొచ్చింది. గింతకీ ఆ కత్తి దేనికి దొర..” అని అడిగింది.పుండుమీది కారం లాగా.. వర్షం వెలిశాక చెట్టుకొమ్మల్లో దాగిన నీటిబొట్లతోసహా ఆమె మాటలు కూడా భారంగా కురుస్తున్నట్లుగా అనిపించింది. అయినా ఏం బదులు చెప్పకుండానే వెళ్లిపోయాడు.మరుసటి రోజు ఉదయమే రఘుశెట్టి తన పొలానికి వెళుతూ కోమలి గుడిసె వైపుకి రోడ్డుమీది నుంచే చూశాడు. కానీ, అక్కడ అప్పటికే చాలామంది జనాలు గుమిగూడున్నారు. దాంతో ఉబలాటం ఎక్కువై రఘుశెట్టి తన బుల్లెట్టు బండిని అటువైపుగా మళ్లించాడు. అప్పటికే కోమలి తన భర్త కొలిమిలోంచి తీసిన ఇనుప రాడ్డుని పట్టుకారుతో పట్టుకుని కాసీడాకలిపై ఉంచగా.. సమ్మెటతో తన శక్తినంతా కూడబెట్టుకుని మోదసాగింది. కోమలిలాంటి అందగత్తె అలా సమ్మెటతో బాదుతుంటే.. అదే అవకాశమనుకుని అందరూ అక్కడే గుమిగూడిపోయారు. దాంతో రఘుశెట్టికి కోపం నషాలానికి అంటింది. అక్కడున్న వాళ్లందరినీ ఎలాగైనా వెళ్లగొట్టాలని అనుకున్నాడు.

ముందుగా తాను అప్పులిచ్చిన అందర్నీ ఆ అప్పుల వంకతో భయపెట్టి అక్కడి నుంచి వెళ్లగొట్టాడు. తన స్థాయి వ్యక్తుల్ని సూటిపోటి మాటలతో బెదిరించాడు. రఘుశెట్టి భయానికి ఒకరొకరు అందరూ మెల్లగా అక్కడి నుంచి జారుకున్నారు. అందరు వెళ్లిపోయాక..“ఏం కోమలి! నీ మొగుడు పొద్దుపొద్దున్నే దుకాణం బాగానే తెరిసిండు. నీ వంకతో ఈ ఊరిని మొత్తం దోసుకుని పోతాడేమో. సరేలే గదంతా నాకెందుకు!? నా కత్తి కథ యాడిదా కొచ్చింది..” అని కోమలివైపు అదోలా చూశాడు రఘుశెట్టి.దాంతో ఆమె మారు మాటాడకుండా తన భర్తవైపు చూసింది.“కత్తి దేనికోసం? ఎట్లుండాలి దొర?” అని అడిగాడు అతను.“ఊ.. బారెడుండాలి” ముక్తసరిగా అన్నాడు.“సరే దొర! కత్తి దేనికోసం సెయ్యాలే” అని మళ్లీఅడిగాడు కోమలి భర్త.“మనుషుల్ని నరకడానికి!..” అనేసరికి భార్యాభర్తలు ఇద్దరూ ఉలిక్కిపడ్డారు.“గట్లాంటి పనుల కోసం నేను కత్తిని సేయను దొర” అని కొలిమివైపు చూశాడు కోమలి భర్త.“ఏమిరా.. నేను సెప్తే సెయ్యనంటవా? ఆ కత్తిని సెయ్యకపోతే నిన్నే సంపుతా” అని అనేసరికి.. కోమలి కోపంతో ఏదో అనబోయింది.అంతలోనే జోలెలో నిద్రపోతున్న పిల్లవాడు ఏడ్చేసరికి కోమలి అటుగా వెళ్లింది.“దొరా! మేము పొట్ట చేతపట్టుకుని ఊరురా తిరిగి బతికేటోళ్లం. మాతోటి గట్లాంటి పనులు సేయిస్తే.. తెలిసినోళ్లు మమ్మల్ని ప్రాణాలతో వదిలిపెట్టరు. నీ కాళ్లు మొక్కుతా! గా కత్తిని సేసుడు మాతోని కాదు..” అంటూ అతని కాళ్లు పట్టుకోబోయాడు. దాంతో రఘుశెట్టి వెనక్కి జరిగి..“ఇంతకీ నీ పేరేమది” అని అడిగాడు.


“నా పేరు పండరి దొర..”“సూడు పండరీ! నేను ఇష్టపడ్డది నాకు దక్కాల్సిందే. లేకపోతే బాగుండదు. వారం దినాలల్లా నాకు కత్తి కావాలి. దానికి భయానా వంద రుపాలు తీసుకో! కానీ, పని మాత్రం పక్కా జరగాలి”.. పండరి చేతుల్లో డబ్బు ఉంచి, రఘుశెట్టి తన బుల్లెట్టుపై వెళ్లిపోయాడు.పండరి ఆ డబ్బుల్ని కాదనలేక.. అవుననలేక అలాగే స్తంభించి పోయాడు.మరుసటి రోజు రఘుశెట్టి మళ్లీ వచ్చాడు. అతను అక్కడికి వస్తాడని తెలిసిన అప్పు తీసుకున్నవాళ్లు,ఇంకా భూస్వాములు అక్కడికి రానేలేదు. అందుకే అక్కడే పనిముట్ల పని ఉన్నవాళ్లు తప్ప ఇంకెవరూకనిపించలేదు. దాంతో తన సూటిపోటి మాటలతోకోమలిని హింసించసాగాడు. ఇంకా మూడు రోజుల గడువు ఉన్నప్పటి నుంచి.. రఘుశెట్టి మానసిక పరిస్థితి మారిపోయింది.

కలలో కోమలి౼న కౌగిట్లోకి తనని ఆహ్వానిస్తున్న దృశ్యం ఒకవైపు.. అంతలోనే తన గొంతుపైకి దూసుకొస్తున్న కత్తి దృశ్యం మరోవైపు. కానీ, ఆ కత్తిని దూస్తున్న చెయ్యి ఎవరిదోనని తెలుసుకునే లోపలే.. రఘుశెట్టి తన తోటబంగ్లా దగ్గరున్న అరటి తోటలో తల, మొండెం వేరై కనిపించాడు.అదే ఉదయం, కోమలి మరోవైపు తమ దేరా గుడిసెని మడతపెట్టి.. గాడిదపై వేసుకుని ఏమీ ఎరుగని భర్తతోపాటు వేరే ఊరికి బయలుదేరింది. అక్కడ మరో దొరకోసం మళ్లీ వారం రోజుల్లోనే కత్తి చెయ్యడానికి.. కాదు కాదు, గుండెల్లోకి దుయ్యడానికి కాబోలు. లేత భానుడి వెలుగులో, కొలిమిలో సెగలు కక్కుతున్న నిప్పురవ్వలా.. నింగిలోకి తీసుకెళ్తున్న తారాజువ్వలా.. తన కాళ్లకున్న మువ్వలదిరేలా అడుగులు ముందుకు వేసింది.దారి మధ్యలో పండరి అమాయకంగా ఆమెనిఒక మాటడిగాడు..“గీ ఊరిలో బాగానే గిరాకీ అయ్యింది కదా. కానీ, ఎందుకు పోదమని తొందరపెట్టివి?..”“ఏం సెప్పమంటావు బావ! ఆకెల్లి ముల్లుమీద పడినా, ముల్లెల్లి ఆకుమీద పడినా.. సిరిగేది ఆకేననిసులకనగా అంటాం కదా! కానీ, ముల్లులాంటి మూర్ఖులనుంచి తప్పించుకోలేనప్పుడు అడ్డుపడిన ఆ ఆకు కొమ్మనుంచి తెగిపోకుండా.. కాస్త చిరిగినా ఫర్వాలేదు, మిగతా భాగంతో చిగురించవచ్చని అనుకుంటే ఎంతబాగుంటుందో కదా..”కోమలి మాటలు అర్థం కాకపొయ్యేసరికి పండరి అదోలా చూశాడు. “అదేం లేదు బావా! ఆడది తనతో కంచాన్ని, మంచాన్ని పంచుకున్న వాడినైనా మరుస్తుంది కానీ, మనసుని పెనవేసుకున్న వాణ్ని ఎప్పటికీ మరవదు. వాడికోసమే

యం. రాజేష్ ఖన్నా

ఆడదాని కోసం యుద్ధాలు చేసే మగాళ్లు ఉన్నట్లే, మనసిచ్చిన మగాడికోసం ఎంతకైనా తెగించే ఆడవాళ్లు కూడా ఉంటారని చెప్పే కథ.. పూల కొలిమి. రచయిత యం. రాజేష్ ఖన్నా. ‘ఈరే’ కలంపేరుతో కథలు రాస్తున్నారు. ఈయన స్వస్థలం జహీరాబాద్. ఎమ్మెస్సీ (టెక్), పీజీడీహెచ్ఆర్, ఎంసీజే, ఎల్ఎల్బీ చేశారు. భారత ప్రభుత్వ రక్షణ రంగ సంస్థ అయిన భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉద్యోగరీత్యా పూణెలో ఉన్నారు. 2005 నుంచి రచనావ్యాసంగం మొదలుపెట్టారు. వీరి మొదటి నవల.. ‘ప్రేరణ’. ఇప్పటివరకూ వందకుపైగా కథలు, దాదాపు నూట యాభై కవితలు రాశారు.

# సహనావవతు.. సహనౌ భునక్తు



ఆఫీసు నుంచి వస్తూనే నీరసంగా సోఫాలో చతికిలబడింది అంజలి. తోడికోడలి పరిస్థితి చూసి గబగబా వెళ్లి చల్లని నీళ్లలో ఓఆర్ఎస్ కలిపి తీసుకొచ్చి ఇచ్చింది కమల.“ముందు ఇది తాగక్కా! కాస్త కుదుటపడుతుంది. కాసేపుండి వేడిగా టీ తాగుదువు గానీ” అంది.

“టీ వద్దు కమలా.. ఎర్ర ద్రాక్షలు తెచ్చిపెట్టు!” అంది అంజలి.

“ద్రాక్ష పళ్లా... లేవక్కా! అయిపోయినట్టున్నాయి!” కమల తడబడుతూ అంది.“అయిపోయాయా!? అదేమిటి. పొద్దున నేను వెళ్లేవేళకి ఉన్నాయే! నా కోసమని పాపం రాజీవ్ తను తినడం కూడా మానేశాడు!” నిష్ఠూరంగా అంది అంజలి.కమల మాట్లాడలేదు. నిశ్శబ్దంగా తల వంచుకుని కూచుంది.“సరేలే! ఏం చేస్తాం? టీయే ప్రాప్తం అనుకుంటాను. అల్లం వేసి టీ పెట్టమని చెప్పు.. గిరిజకి!” అంటూ లేచి వెళ్లిపోయింది అంజలి.కమలకి ఎంత అణచుకున్నా ఆగని నిట్టూర్పు గుండె లోతుల్లోంచీ తన్నుకొచ్చింది.రాజీవ్, అంజలి ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ.. నెలకి ఐదు లక్షల దాకా సంపాదించుకుంటున్నారు. గేటెడ్ కమ్యూనిటీలో మూడు బెడ్‌రూముల ఇల్లు కొనుక్కుని ఉంటున్నారు. ఇప్పుడు కోట్ల ఖర్చుతో విల్లా కట్టించుకుంటున్నారు. రాజీవ్ తమ్ముడు రాఘవ్‌కి అన్నలా చదువు అబ్బలేదు. బీకాం చదివి ఏవో కంప్యూటర్ కోర్సులు చేశాడు. విజయవాడలో చిన్న ఉద్యోగంలో ఉన్న అతనికి ఈ మధ్యే హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో అరవై వేల రూపాయల జీతంతో ఉద్యోగం రావడంతో కమలని తీసుకుని భాగ్యనగరం వచ్చాడు. తమ్ముణ్ని వేరేచోటుకు వెళ్లనివ్వలేదు రాజీవ్. “నా ఇల్లు మన నలుగురికీ హాయిగా సరిపోతుందిరా. ఇక్కడున్నావంటే నాతోపాటు కార్లో తీసుకుపోతాను. నీకు నాలుగు డబ్బులు మిగులుతాయి. నలుగురం కలిసుందాం” అన్నాడు అభిమానంగా. అంజలికి అంత ఇష్టం లేకపోయినా పైకి ఏమీ అనలేదు. దాంతో వాళ్లతో కలిసి ఉమ్మడి కాపురం ప్రారంభించారు కమల-రాఘవ్.

“నెలకి పదిహేను వేలు ఇస్తానంటున్నాడు తమ్ముడు. నేను వద్దన్నా వినడం లేదు!” అంటూ రాజీవ్ చెప్పిన మాటకి కాస్త తేలికపడింది అంజలి.“ఇవ్వనీ రాజీవ్! ధరలెలా మండిపోతున్నాయో నీకూ తెలుసు. అందులోనూ మనం కొనేవన్నీ ఖరీదైన ఆర్గానిక్ సరుకులు. వాళ్లు విడిగా కాపురం పెట్టుకుంటే ఇలాంటివి కొనగలరా? మనకి ఫుల్‌టైమ్ హెల్పర్ ఉంది కాబట్టి, కమల పని కూడా చెయ్యక్కర్లేదు. మనం వాళ్లకి ఏ గ్రేడ్ భోజనం, సదుపాయాలూ అందిస్తున్నప్పుడు పదిహేను వేలేమిటి.. పాతిక వేలైనా తీసుకోవచ్చు. తప్పు లేదు! విల్లా కోసం లోన్ పెట్టాం గుర్తుందా! అంచేత మనకి కూడా డబ్బవసరం ఉంది!” అంది. రాజీవ్ మరింక మాట్లాడలేదు.కమల-రాఘవ్ వచ్చిన నెల్లాళ్లకే అంజలి నెల తప్పింది. పెళ్లయి ఆరేళ్లవుతున్నా రాని గర్భం.. ఇప్పుడు రాఘవ్-కమల రావడంతోనే వచ్చిందంటూ వాళ్లిద్దరినీ పొగిడేశాడు రాజీవ్. అంజలి కూడా సంతోషాన్ని ప్రకటించింది. తమవల్ల మంచి జరిగినందుకు రాఘవ్-కమల ఆనందించారు.

ఆ తర్వాత నెమ్మదిగా కమలకి పాట్లు మొదలయ్యాయి. అంజలి నెల తప్పిన దగ్గర్నించీ ఖరీదైన పళ్లూ, డ్రై ఫ్రూట్స్ తీసుకొచ్చి పెడుతున్నాడు రాజీవ్. కడుపుతో ఉన్న మనిషి తింటుంది గదా అని కమల గానీ, రాఘవ్ గానీ వాటి జోలికి వెళ్లేవారు కాదు. అది చూసి.. ‘మీరు కూడా తినండి ఫర్వాలేదు’ అంటూ రాజీవ్, అంజలి ఒకటికి రెండుసార్లు చెప్పారు. సరే! అంతలా చెబుతున్నారు గదా అని జిహ్వాచాపల్యం కొద్దీ ఎర్రటి ద్రాక్షపళ్లు తీసుకుని తింది కమల. రెండు కమలాలు తీసుకుని రాఘవ్‌కి జ్యూస్ చేసి ఇచ్చింది.ఆ సాయంత్రం ఇంటికొస్తూనే ద్రాక్షపళ్లు తగ్గిపోవడం చూసి చిరాకు పడింది అంజలి. తినండి ఫర్వాలేదని తను అన్నమాట కూడా మర్చిపోయింది. ముష్టి పదిహేను వేలు పడేసి ఇన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారు... ఇంకా పళ్లు కూడానా!? పప్పు ఉప్పు అంటే ఏమో... పళ్ల ఖరీదేమైనా తక్కువా... కివీ ఒక్కొక్కటి ముప్ఫై రూపాయలు. ఎర్ర ద్రాక్షలైతే పావుకిలో వందా నూటపాతికా. తనంటే సంపాదించుకుంటోంది. పైగా గర్భిణి. ఉత్తికుత్తినే వాళ్లకి పళ్లు కూడా సరఫరా చేస్తూంటే అయినట్టే! అనుకుంటూ...

“ఇదేమిటి ఇంత తక్కువున్నాయి.. ఇంకా బోలెడుండాలే...” అంది కాస్త విసుగ్గా.ఆ మాట వింటూ, ఆ విసుగు చూస్తూ చప్పున.. ‘నేనే తిన్నాను’ అని చెప్పలేకపోయింది కమల. మరిక పళ్ల జోలికి వెళ్లకూడదని మాత్రం నిర్ణయించుకుంది. అయినా అంజలి అన్నీ లెక్క చూసుకోవడం మానలేదు.ఇంట్లో ఉండేది ఐదుగురు. తాము నలుగురూ గాక, గిరిజ అనే పాతికేళ్ల ఆడమనిషి రోజూ పొద్దున్నే వచ్చి ఇంట్లో పని మొత్తం చక్కబెడుతుంది. ఆమె అంజలి దగ్గర దాదాపు మూడేళ్ల నుంచీ చేస్తోంది. పదో తరగతి దాకా చదువుకుంది. బంగారమైనా, బంగాళాదుంపలైనా దేనికీ కక్కుర్తి పడదనీ, చాలా నమ్మకస్తురాలనీ అంజలికి గిరిజ పట్ల ప్రత్యేకమైన అభిమానం. పళ్లు మొత్తం అయిపోయినా గిరిజని కల్లో కూడా అనుమానించదు. ఆమె అనుమానం ఎప్పుడూ కమల, రాఘవ్‌ల మీదే. ఖరీదైన ఆహారపదార్థాలు కొనుక్కునే స్తోమత లేనివాళ్లు, తమతో సమానంగా తినే హక్కున్నవాళ్లు గనుక అంజలి అనుమానపు చూపులు ఎప్పుడూ కమలని వెంటాడుతూనే ఉంటాయి. అప్పుడప్పుడూ రాఘవ్ వైపు కూడా ఓ నిశిత వీక్షణం విసురుతూ ఉంటుంది.

చూపుల తూపులు గాక అప్పుడప్పుడూ అంజలి విసిరే వాగ్బాణాలకి నిప్పుల కుంపటి మీదున్నట్టే అనుభూతి చెందుతోంది కమల. అయినా ఆమెకి అంజలి మీద కోపం మాత్రం రాలేదు. అవును, అంత డబ్బు పెట్టి కొనుక్కునే వస్తువుని మరొకళ్లకి అప్పనంగా తినబెట్టడానికి ఎవరు మాత్రం ఇష్టపడతారు?! తమలాంటి మధ్యతరగతి మనుషులు రెండు పూటలా ఇంత కూరా అన్నం తింటున్నందుకే సంతోషించాలి గానీ, ఖరీదైన పళ్లు కొనుక్కునేంత సీనెక్కడుంది? పదిమందీ కొనుక్కునేవి చవగ్గా వచ్చే అరటిపళ్లు మాత్రమే. వాటితోనే తృప్తి పడాలంతే.

ఇలా రోజులు గడుస్తూ ఉండగా.. కమల కూడా నెల తప్పినట్టు తెలిసింది అంజలికి.‘మరింకేం... పళ్ల బుట్టలు మరింత తొందరగా ఖాళీ అవుతాయి!’ అనుకుంది మనసులోనే.రాజీవ్ మాత్రం.“కమలా! నువ్వు కూడా రోజూ పళ్లు తిను. నేను తీసుకొచ్చి పెడతాను. మొహమాటపడకు. నేను వాడికి కాదు, నీకే అన్నయ్యననుకో!” అంటూ అభిమానంగా మరదలికి చెప్పాడు.మరొక పదిహేను రోజులు గడిచాయి. కమల నాలుగు రోజులుండి వస్తానంటూ పుట్టింటికి వెళ్లింది. అంజలి వర్క్‌ఫ్రమ్ హోమ్ చేస్తోంది.ఆ రోజు ఉదయం పదకొండు గంటల వేళ, అంజలికి యాపిల్ ముక్కలు కోసి ఇచ్చింది గిరిజ. అంజలి రెండు ముక్కలు తీసి గిరిజకిస్తూ..“తిను!” అంది.“వద్దమ్మా! మీరు తినండి. అసలే నీరసం అంటున్నారు కూడానూ” అంది గిరిజ అభిమానంగా.అంజలి వెంటనే..“నాకు తెలుసు గిరిజా! పండు ఒలిచి చేతిలో పెట్టినా కూడా నువ్వు మళ్లీ నా నోట్లోనే పెడతావు. ఎక్కడెక్కడివాళ్లో హక్కుదారులమని ఇల్లు దోచుకుపోతూంటే.. నాకు ఇంత చాకిరీ చేస్తున్నదానివి నువ్వు తినడానికేం... తిను!” అంటూ బలవంతంగా గిరిజ చేతిలో యాపిల్ ముక్కలు పెట్టింది.గిరిజ మాట్లాడలేదు. తలవంచుకుని వెళ్లిపోయింది. ఆ సాయంత్రం నాలుగు గంటల వేళ..“అమ్మా! ఒక్కసారి మా ఇంటికి వెళ్లొద్దాం వస్తారా... ” అంది గిరిజ.ఆమె మొహం వాడిపోయి ఉండటం చూసికంగారు పడుతూ..“ఏమైంది గిరిజా! ఇంటినుంచి ఏమైనా ఫోనొచ్చిందా” అంది అంజలి.“అదేం లేదు. మీరు రండి చెప్తాను. చిన్న పని. అరగంటలో మళ్లీ వచ్చేద్దాం” అంది గిరిజ.అంజలి మరి కాదనలేదు. ఇద్దరూ కార్లో బయల్దేరారు.ఇంటికెళ్లాక గిరిజ పక్కింటినుంచి కుర్చీ తీసుకొచ్చి అంజలిని కూచోబెట్టి తను ఆమె పాదాల దగ్గర కూచుంది. ఆ పక్కనే ఉన్న మంచం మీద ఒక చంటిపిల్లాడు పడుకుని నిద్రపోతున్నాడు. అంజలి వాణ్ని చూస్తూ..“ఎవరా పిల్లాడు?!” అంటూ ప్రశ్నించింది.

“చెప్తానమ్మా. మీకసలు వాణ్ని చూపించాలనే ఇక్కడికి తీసుకొచ్చాను” అంటూ ప్రారంభించింది గిరిజ.“పొద్దున మీరు.. ఎక్కడెక్కడివాళ్లో హక్కుదారులమంటూ వచ్చి ఇల్లు దోచుకుపోతున్నారన్నారు. మీరు కమలమ్మని ఉద్దేశించే ఆ మాటలు అన్నారని నాకు అర్థమైంది. కానీ, మీరు అనుకుంటున్నది నిజం కాదమ్మా. కమలమ్మ ఎంత గొప్పదో... ఎంత మంచిదో మీకు తెలీదు. చెబుతున్నా వినండి. నా మొగుడు పచ్చి తాగుబోతు. సంపాదించిందేదో ఆడి తాగుడుకే సరిపోతుంది. ఇక నాకేం పెడతాడు? పెళ్లయిన వెంటనే నాకు నెల తప్పింది. విపరీతమైన ఆకలేసేది. ఏవేవో తిందామని పిచ్చి కోరిక పుట్టేది. కానీ, తినడానికి డబ్బేది? నా పుట్టింటోళ్లు ఈ పక్కనే. మా అన్నయ్య బాగానే సంపాదిస్తున్నాడు. మా వదిన ఇరుగమ్మకీ పొరుగమ్మకీ గిన్నెల్లో పెట్టి అందిస్తుంది గానీ, నాకు పట్టెడన్నం పెట్టాలంటే మాత్రం ఏడ్చిపోతుంది. ఏ జంతికలో చేస్తే అలమర్లో పెట్టి తాళం వేసేది. అక్కడికీ ఒకటి రెండుసార్లు మా అమ్మ దొంగతనంగా నాకు తెచ్చిపెట్టి, కోడలి చేత ‘దొంగ’ అనిపించుకుంది. మొత్తం మీద ఆ తొమ్మిదినెలలూ నాకు సరైన తిండే లేదు. ఆపరేషన్ చేసి బిడ్డని తీశాక వాడు ఏడవలేదు. బతికున్న గుర్తుగా సన్నగా మూలిగి ఊరుకున్నాడు.. వీడే!” అంటూ లేచి మంచం మీదున్న బిడ్డ మీద కప్పిన దుప్పటి తీసింది గిరిజ.

దాదాపు రెండడుగుల పొడవున ఎముకల పోగులా ఉన్న ఆ శాల్తీని చూడలేక భయంతో కళ్లు మూసుకుంది అంజలి.

నిర్వికారంగా మళ్లీ బిడ్డ మీద దుప్పటి కప్పేసి వచ్చి కూచుంది గిరిజ. “వాడి వయసెంతో తెలుసామ్మా... నాలుగేళ్లు. నేను తిండి తినని కారణంగా లోపల బిడ్డ మెదడు ఎదగలేదంట. అంచేత వాడి బతుకంతేనని చెప్పేశారు డాక్టర్లు! గెంతుతూ తిరగాల్సిన పిల్లాడు, గట్టిగా ఏడవను కూడా ఏడవకుండా అలా మంచంలో పడి ఉంటే.. చూసి ఏడ్చీఏడ్చీ రాయినైపోయాను నేను. నా మొగుడు మాత్రం హాయిగానే ఉన్నాడు. ఈ పిల్లాడికి కనీసం రెండుపూటలా ఇన్ని పాలైనా పడదామని, చేతనైన వైద్యం చేయిద్దామని మీ దగ్గర పనిలో చేరాను. తినడానికి తిండి కూడా లేని పరిస్థితిలో మరింక పిల్లల్ని కనకూడదని నిర్ణయించుకున్నాను. కానీ, చీమూ రక్తం ఉన్న వెధవలం కదా! నాకు మళ్లీ కడుపొచ్చింది. ఇప్పుడు నాలుగో నెల. తొలిచూలు బిడ్డ కడుపున పడ్డప్పుడు ఎంత ఆనందించానో ఇప్పుడు అంతగా భయపడ్డాను. అబార్షన్ చేయించేసుకుందామని అనుకున్నాను. కానీ, ఇప్పుడు నాకంటూ సంపాదన ఉంది కదా... అందుకని శుభ్రంగా తిని చక్కని బిడ్డని కనాలన్న ఆశతో గర్భాన్ని ఉంచుకున్నాను. ఆ క్షణం నుంచీ నేను చేస్తున్న పనేమిటో తెలుసామ్మా... మీ ఇంట్లో ఆహారం దొంగతనంగా తీసుకుని తినడం.ముందుముందు అవసరాల కోసం జీతం దాచుకుని, మీ ఇంట్లో దొంగతనంగా పళ్లూ, పాలూ ఒకటేమిటి అన్నీ తింటున్నాను. నాకు ఇష్టం లేకపోయినా బిడ్డ కోసం తప్పదు అనుకుని తింటున్నాను. మామూలుగా అయితే నా దొంగతనం ఇట్టే బయటపడి పోయేదే. కానీ, ఇంట్లో కమలమ్మ ఉండటం వల్ల మీరు అవన్నీ ఆయమ్మే తింటోందని అనుకుంటున్నారు. నిజానికి ఆ తల్లి ఒక్క పండు కూడా నోటబెట్టడం లేదు. తను నెల తప్పిన దగ్గర్నించీ పెనిమిటి చేత అప్పుడప్పుడూ కొన్ని పళ్లు తెప్పించుకుని తింటోంది. అంతే కాదు, నా దొంగతనాన్ని ఆమె ఏనాడో పసిగట్టి నిలదీసింది. ఇదంతా ఆమెకీ చెప్పుకొని ఏడ్చాను. జాలిపడింది. ‘నీకు ప్రసవం అయ్యేదాకా ఇలాగే తిను గిరిజా! అక్క నన్ను దొంగ అనుకుంటే అనుకోనీ. మరేం ఫర్వాలేదు. నేను ఎటూ ఆమెతో కలిసి ఉండను. వేరే వెళ్లిపోయి మా బతుకులేవో మేం బతుకుతాం. అంచేత నువ్వు శుభ్రంగా తిని పండులాంటి బిడ్డను కను!’ అంది. పప్పు, కూర అవీ కాస్త ఎక్కువ చేయించి నాకు కొసరి కొసరి భోజనం కూడా పెడుతోంది. ఏదైనా సరుకు అయిపోతే పెనిమిటి చేత తెప్పిస్తోంది! ఒక్కోసారి తను కొనుక్కున్న పళ్లలోంచి ఓ నాలుగు పళ్లు ఈ బిడ్డకి పెట్టమని నాకిచ్చి పంపిస్తోంది...”

గిరిజ మాటలు వినిపించడం మానేశాయి అంజలికి. చెవుల్లో ఖంగుమంటూ తాతగారి గొంతు వినిపిస్తోంది...

‘అమ్మలూ! మనిషికి ముఖ్యంగా కావలసింది ఆహారం. ఎంతకీ తీరని క్షుద్బాధ మనిషిని పిచ్చివాణ్ని చేస్తుంది. పౌష్టికాహారలోపం వల్ల మనిషి నిర్వీర్యుడైపోతాడు. అందుకే గురజాడ అప్పారావుగారు తిండి కలిగితే కండ కలదోయ్ కండ గలవాడేను మనిషోయ్ అన్నారు. పాడిపంటలు పొంగిపొర్లేలా పాటుబడమన్నారు. ఈసురోమని మనుషులుంటే దేశం బాగుపడదని హెచ్చరించారు. ఏం తిన్నా సరే, పక్కవాడికి పెట్టకుండా మనం ఒక్కళ్లమే తినకూడదని వేద సంస్కృతి మనకి హితవు చెప్పింది. సహనావవతు, సహనౌ భునక్తు, సహవీర్యం కరవావహై... !! ఆహారాన్ని ఎవరికీ పెట్టకుండా తనొక్కడే తినేవాడు, తర్వాత రాక్షసజన్మ ఎత్తుతాడు. ఒకరికి పెడితేనే మనం తినడానికి నోచుకుంటాం. పూర్వం అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లలో స్తోమత గలవాళ్లు లేనివాళ్ల పిల్లల్ని తమ ఇళ్లలో ఉంచుకుని పోషించేవారు. రానురాను మనిషిలో స్వార్థం పెరిగి, అయినవాళ్లని పట్టించుకోవడం మానేస్తున్నాడు. పూర్వం అందరికీ ఒకే రకమైన ఆహారపదార్థాలు దొరికేవి. ఇప్పుడు డబ్బున్నవాళ్లకి నాణ్యమైన సరుకు... లేనివాళ్లకి పురుగులు పట్టేసే పదార్థాలు.. ’

ఆలోచనా స్రవంతిలో కొట్టుకుపోతున్న అంజలికి, మేనత్త గుర్తొచ్చింది. అమ్మ పోయాక రెండేళ్లపాటు తనని దగ్గరుంచుకుని ఇష్టమైనవన్నీ చేసి తినిపిస్తూ తల్లిని మరిపించిన మేనత్త! ఆ తర్వాత తండ్రి రెండోపెళ్లి చేసుకున్నాడు. సవతితల్లే అయినా కన్నతల్లి కంటే ఎక్కువగా తనని ఆదరించి కావలసినవన్నీ వండిపెట్టింది పిన్ని! పనిమనిషి కడుపుతో ఉంటే, తమ ఆవుపాలల్లోంచి రోజూ ఒక గ్లాసు పాలు దాని చేత తాగించేదావిడ. దానికి కొడుకు పుట్టాక ఆ బిడ్డని తెచ్చి పిన్నికి చూపించి..“మాలో ఇంత చక్కని బిడ్డ ఎవ్వరికీ లేదమ్మా. మీరెట్టిన కూడూ, తాపిన పాలూ నాకింత మంచి బిడ్డనిచ్చాయ్. మీ రుణం తీర్చుకోలేను తల్లీ” అంటూ ఆనందబాష్పాలు రాల్చిందది.

ఆ ఉత్తములందరికీ వారసురాలు తను..!!

ఒక మనిషికి తిండి దొంగతనం చెయ్యవలసిన అవసరం ఏర్పడిందంటే దానికి సమాజం మొత్తం బాధ్యత వహించాల్సి ఉంటుందని బల్ల గుద్ది చెప్పింది ఇటలీ న్యాయస్థానం. ఆహారం దొంగతనం నేరమే కాదని విస్పష్టంగా ప్రకటించింది! పెట్టగలిగే శక్తి ఉండీ అన్నార్తులకు ఆహారం పెట్టకపోవడమే నేరమని స్పష్టీకరించింది! సమాజమంటే తనలాంటివాళ్లే. నేరస్థులు తామే!!పత్రికలో పన్నెండేళ్లపాటు పాత్రికేయురాలిగా బాధ్యతలు నిర్వహించారు. 1983 నుంచీ ‘చందమామ’ పిల్లల మాసపత్రికలో అనేక కథలూ, సీరియల్స్ రాశారు. ‘చందమామ’ ఆగిపోయేదాకా.. 30 ఏండ్లపాటు అక్కడే పనిచేశారు. ఆ తర్వాత పదేళ్ల పాటు రచనకు విరామం ఇచ్చిన లక్ష్మీ గాయత్రి.. రెండుమూడేళ్ల నుంచి కథలు రాస్తున్నారు. వివిధ సాహితీ సంస్థలు, పత్రికలు నిర్వహిస్తున్న కథల పోటీల్లో.. ఇప్పటివరకు మూడు ప్రథమ బహుమతులు, ఒక ద్వితీయ బహుమతి, ఒక తృతీయ బహుమతి, కొన్ని ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.

సోమవారం,
ఫిబ్రవరి 16, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బద్ది పోచమ్మ ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ పూజలు

### - లడ్డూ ప్రసాదం కౌంటర్ల పరిశీలన



**వేములవాడ, ఫిబ్రవరి 15, :** మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ లోని బద్దిపోచమ్మ ఆలయం లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పూజలు చేశారు. అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేయగా, ఆలయ అర్చకులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు. అనంతరం ఆలయం సమీపం లో ఏర్పాటు చేసిన లడ్డూ ప్రసాదం కౌంటర్లను పరిశీలించారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు.

# నిఘా నీడలో మహాజాతర

### - 175 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ





**వేములవాడ, ఫిబ్రవరి 15,** మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణంతో పాటు పట్టణ కేంద్రంలోని కీలక ప్రాంతాల్లో మొత్తం 175 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి జాతర ప్రాంగణం, ట్రాఫిక్ రద్దీ, క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే కమాండ్ కంట్రోల్ నుండి వైర్లెస్ సెట్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమాచారాన్ని చేరవేస్తున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం చేసుకునేలా, అలాగే అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

# ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు ఆహారంలో విషయంలో ఈ మార్పులు తప్పక చేయాలి..!


మన జీవన విధానంలో, ఆహారంలో వచ్చిన మార్పులు మనల్ని అనేక అనారోగ్య సమస్యల బారిన పడేలా చేస్తున్నాయి. వాటిలో ఫ్యాటీ లివర్ సమస్య కూడా ఒకటి. ఈ సమస్య ఇప్పుడు సాధారణ సమస్యలాగా మారింది. ఫ్యాటీ లివర్ లో రెండు రకాలు ఉన్నాయి. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.మన జీవన విధానంలో, ఆహారంలో వచ్చిన మార్పులు మనల్ని అనేక అనారోగ్య సమస్యల బారిన పడేలా చేస్తున్నాయి. వాటిలో ఫ్యాటీ లివర్ సమస్య కూడా ఒకటి. ఈ సమస్య ఇప్పుడు సాధారణ సమస్యలాగా మారింది. ఫ్యాటీ లివర్ లో రెండు రకాలు ఉన్నాయి. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్. ఆల్కహాల్ తక్కువ తాగే వారిలో లేదా అసలు తాగని వారిలో కూడా మారిన ఆహారపు అలవాట్ల కారణంగా ఈ సమస్య తలెత్తుతుంది. ఫ్యాటీ లివర్ సమస్యను ముందుగా గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం చాలా అవసరం. ఈ సమస్యను కనుక నిర్లక్ష్యం చేస్తే ఇది కాస్తా నాన్ ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్, సిర్రోసిస్ తో పాటు చివరగా కాలేయ క్యాన్సర్ గా మారే అవకాశం ఉంది. కనుక కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా అవసరం.ప్రాసెస్ చేయబడిన ఆహారాలు..మన రోజువారి అలవాట్లపై శ్రద్ధ పెట్టడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య క్యాన్సర్ గా మారకుండా మనం జాగ్రత్తపడవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్య తగ్గడానికి, ఈ సమస్య రాకుండా నివారించడానికి మన జీవనశైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. శీతల పానీయాలు, బిస్కెట్లు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి వాటిని తీసుకోవడం మానేయాలి. ఇవి నేరుగా కాలేయంలో కొవ్వును పెంచుతాయి. చక్కెర కలిగిన పదార్థాలను తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య వచ్చే అవకాశం 40 శాతం ఎక్కువగా ఉంటుంది. కనుక వీటికి బదులుగా డ్రై ఫ్రూట్స్, కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలు వంటి వాటిని తీసుకోవాలి. అలాగే రోజూ వ్యాయామం చేయాలి. గంటల తరబడి కూర్చోకూడదు. ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల జీవక్రియ మందగిస్తుంది. కాలేయంలో కొవ్వు పేరుకుపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక వారానికి 150 నిమిషాలు నడక, సైకిలింగ్, ఈత వంటి వ్యాయామాలు చేయాలి.నూనెలో వేయించిన ఆహారాలు..నూనెలో బాగా వేయించిన ఆహారాలకు దూరంగా ఉండాలి. వేయించిన ఆహారాలు, పిజ్జాలు, బర్గర్లు వంటి వాటిలో ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కాలేయంపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య తక్కువ సమయంలోనే కాలేయ క్యాన్సర్ గా మారే అవకాశం ఉంది. కనుక వీటికి బదులు ఆలివ్ ఆయిల్ తో చేసిన వంటకాలు తీసుకోవడం, చేపలు, అవకాడో వంటి వాటిని తీసుకోవడం చేయాలి. అలాగే శరీర బరువును కూడా అదుపు లో ఉంచుకోవాలి. అధిక శరీర బరువు ఫ్యాటీలివర్ సమస్య రావడానికి ప్రధాన కారణం. అధిక బరువు, పొట్ట చుట్టూ ఎక్కువగా పేరుకుపోయిన కొవ్వు ఇన్సులిన్ నిరోధకతను, ఫ్యాటీ లివర్ సమస్యను పెంచుతుంది. కనుక శరీర బరువును ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాలి మద్య పానం, ధూమపానం..ఎక్కువగా నీరు తాగడం, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయడం వల్ల శరీర బరువు ఎల్లప్పుడూ అదుపులో ఉంటుంది. ఇక మద్యపానం, ధూమపానం రెండూ కూడా ఫ్యాటీ లివర్ కు దారి తీస్తాయి. ఇవి రెండూ కాలేయానికి ప్రధాన శత్రువులు అని చెప్పవచ్చు. ఈ అలవాట్లను కొనసాగించడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్యతో పాటు కాలేయ క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక ఈ అలవాట్లను వెంటనే మానేయడం మంచిది. వీటికి బదులుగా నీటిని ఎక్కువగా తాగడం, బ్లాక్ టీ, హెర్బల్ టీలను తాగడం అలవాటు చేసుకోవాలి. ఫ్యాటీ లివర్ సమస్య నెమ్మదిగా ప్రమాదంగా మారే అవకాశం ఉంది.ˇనుక మన రోజూ అలవాట్లల్లో ఈ మార్పులు తప్పకుండా చేసుకోవాలి. ఈ అలవాట్లను పాటించడం వల్ల కాలేయ ఆరోగ్యంతోపాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

# ధర్మపురిలో మహా శివరాత్రి వైభవం

### శైవ ఆలయాల్లో ఘనంగా వేడుకలు శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాంగణం









**ధర్మపురి, ఫిబ్రవరి 15 :**ధర్మపురి సమీపంలోని ప్రాచీన పుణ్యక్షేత్రం అక్కపెల్లి రాజరాజే శ్వర స్వామి ఆలయంలో అర్చ కులు బుస.ప్రవీణ్, జనమంచి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో,శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు పాలేపు.ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో,నెరేళ్ళ సాంబ శివుని ఆలయంలో అర్చకులు మహా శివరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. అర్చకుల ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వేద మంత్రో చ్చారణ ల మధ్య నిర్వహించారు. అనంత రం శాశ్వత సభ్యుల పూజా కార్య క్రమాలు, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఉదయం నుంచే భక్తులు గోదావరిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు.భక్తుల సౌకర్యా ర్థం క్యూలైన్లు, త్రాగునీటి వసతి, విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లు చేశారు.సాయంత్రం వేదపండితుల వేదమం త్రోచ్ఛారణల మధ్య స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వ హించారు.ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మార్మోగాయి.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వా హణాధికారి, ఆలయ ఇంచార్జి సంకటాల శ్రీనివాస్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శేషవస్త్రం, తీర్థప్రసాద వితరణ, భజనలు నిర్వహించా రు. లింగోద్భవ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం కూడా నిర్వహించారు. సోమవారం వేకువజామున రథోత్స వాలు నిర్వహించారు.భారీగా తరలి వచ్చిన భక్తులతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. రాత్రంతా భక్తులు భజనలతో జాగరణ నిర్వహించారు.సిఐ రాంనరసింహరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై మహేష్ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు.వేదపండితులు, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలేరు మండలంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

### -పూజలలో పాల్గొన్న భక్తులు.



**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి, 15** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంతో పాటు ఆలేరు మండలంలోని షార్బనాపురం, కొలనుపాక, మంతపురి, కొల్లూరు వంటి, గ్రామాలలోనే కాక, యాదాద్రి భువనగిరిజిల్లాలోని ఆలయాలలో ఆదివారం శివరాత్రి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. కొల్లూరు గ్రామంలో శివరాత్రి పండుగ పర్వదిన సందర్భంగా, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో, ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి వారి సతీమణి సుజాత,జనగామ నరసింహారెడ్డి సుశీల దేవి ఫౌండేషన్ చైర్మన్ ,కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం సుధా శ్రీ పాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ , సర్పంచ్,పిల్లలమర్రి శంకరయ్య. ఉప సర్పంచ్, గాజుల దశరథ,యాదవ్, మాజీ వార్డు సభ్యులు కొంతం సిద్ధార్థ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోండ్రాజు వెంకటేశ్వరరాజు, చిట్టోజు శ్రీనివాసచారి, చిట్టోజు జువెలర్స్ ,ప్రోపరేటర్ చిట్టోజు, బ్రహ్మాచారి శ్రీరామ్ జువెలర్స్ ప్రోపరేటర్, శ్రీ రామ్ చారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగే, పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ గంధమల అశోక్, మాజీ ఎంపిటిసి ఆరే, ప్రశాంత్ గౌడ్, ఎన్ఎస్ఐ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందుల సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

### - ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

### - సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయా ల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**వేములవాడ, ఫిబ్రవరి 15,** రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నిబంధనల మేరకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ నెల 16వ తేదీన సోమవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ముందుగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో కౌన్సిల్ సమావేశ మందిరంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం.. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, అధికారులు శ్రీనివాసాచారి, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాలకు చెందిన సప్లిమెంట్లను తీసుకుంటున్నారా..? అయితే జాగ్రత్త..!

మారిన మన ఆహారపు అలవాట్ల కారణంగా మనలో చాలా మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దీంతో చాలా మంది శరీరానికి కావల్సిన పోషకాల కోసం సప్లిమెంట్స్ పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. నిద్రపోవడానికి, జుట్టు, చర్మ ఆరోగ్యానికి, ఎముకల ఆరోగ్యానికి, మానసిక స్థితి మెరుగుపడడానికి ఇలా ప్రతి దానికి సప్లిమెంట్స్ మనకు మార్కెట్ లో లభిస్తున్నాయి.మారిన మన ఆహారపు అలవాట్ల కారణంగా మనలో చాలా మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దీంతో చాలా మంది శరీరానికి కావల్సిన పోషకాల కోసం సప్లిమెంట్స్ పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. నిద్రపోవడానికి, జుట్టు, చర్మ ఆరోగ్యానికి, ఎముకల ఆరోగ్యానికి, మానసిక స్థితి మెరుగుపడడానికి ఇలా ప్రతి దానికి సప్లిమెంట్స్ మనకు మార్కెట్ లో లభిస్తున్నాయి. వీటిని చాలా మంది ఉపయోగిస్తున్నారు కూడా. ఇక సప్లిమెంట్స్ ను వైద్యుల సూచనలు లేకుండా కూడా చాలా మంది ఇష్టం వచ్చినట్టు ఉపయోగిస్తున్నారు. అయితే ఈ సప్లిమెంట్స్ ను ఎలా, ఎప్పుడు వాడుతున్నారు అనే అంశాలపై వాటిని మన శరీరం గ్రహించే విధానం, వాటి వల్ల మనకు కలిగే ఉపయోగాలు ఆధారపడి ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. వాటిని వాడే విధానం తెలియకపోవడం వల్ల వాటిని ఉపయోగించినప్పటికీ ఫలితం ఉండదని వారు చెబుతున్నారు. కనుక ఐరన్ నుండి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల వరకు వివిధ రకాల సప్లిమెంట్స్ ను ఏవిధంగా తీసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.ఐరన్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..ఐరన్ సప్లిమెంట్స్ ను చాలా మంది ఉపయోగిస్తూ ఉంటారు. వీటిని రోజూ వాడుతూ ఉంటారు. ఇలా రోజూ వాడడం అంత మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. వీటిని రెండు రోజులకు ఒకసారి వేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని వారు తెలియజేస్తున్నారు. ఐరన్ సప్లిమెంట్స్ ను అతిగా తీసుకోవడం వల్ల మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఒమెగా 3 సప్లిమెంట్స్ ను కూడా చాలా మంది ఉపయోగిస్తున్నారు. కానీ ఇవి చేపల వాసన వస్తాయని చాలా మంది చెబుతూ ఉంటారు. ఈ వాసన తొలగిపోవాలంటే ఈ సప్లిమెంట్స్ ను ఫ్రిజ్ లో నిల్వ చేయాలని వారు సూచిస్తున్నారు. అలాగే ఇవి వేడికి త్వరగా ఆక్సీకరణం చెందుతాయి కనుక వీటిని ఫ్రిజ్ లో నిల్వ చేయడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.ఫైబర్, విటమిన్ డి..ఫైబర్ సప్లిమెంట్స్ ను కూడా చాలా మంది ఉపయోగిస్తారు. అయితే వీటిని వాడే వారు తగినంత నీటిని తాగడం చాలా ముఖ్యం. నీటిని ఎక్కువగా తాగకుండా ఫైబర్ సప్లిమెంట్స్ ను వాడడం వల్ల కడుపు ఉబ్బరం వచ్చే అవకాశం ఉంటుంది. కనుక 10 గ్రాముల ఫైబర్ కు 9 ఔన్సుల నీరు తాగాలని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక విటమిన్ డి సప్లిమెంట్స్ తీసుకునే వారు దీనిని విటమిన్ కె2 తో కలిపి తీసుకోవాలి. విటమిన్ డి తీసుకుంటే క్యాల్షియంను మీ ఎముకల్లోకి, ధమనుల్లోకి పంపడానికి విటమిన్ కె2 తో కలిపి తీసుకోవాలి. అలాగే ప్రోబయోటిక్స్ తీసుకునే వారు వెంటనే యాంటీ బయాటిక్ మందులను వాడకూడదు. ప్రోబయోటిక్స్ తీసుకున్న 2 లేదా 3 గంటల తరువాత మాత్రమే యాంటీ బయాటిక్ మందులను వాడాలి. అదే విధంగా జిమ్ కి వెళ్లే వారు క్రియాటిన్ సప్లిమెంట్స్ ను ఎక్కువగా తీసుకుంటారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం సమస్య వచ్చే



అవకాశం ఉంది. కనుక వీటిని తక్కువ మోతాదులో రోజుకు రెండు సార్లు తీసుకునే ప్రయత్నం చేయాలి. జింక్, మెగ్నిషియం.. రోగనిరోధక శక్తిని పెంచడంలో జింక్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. కానీ వీటిని ఇతర సప్లిమెంట్స్ తో కలిపి తీసుకోవడం వల్ల శరీరం జింక్ ను ఎక్కువగా శోషించదు. జింక్ సప్లిమెంట్స్ ను తీసుకునే వారు వీటిని క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్స్ తో కలిపి తీసుకోకపోవడం మంచిది. ఈ మధ్య కాలంలో చాలా మంది మెగ్నీషియం సప్లిమెంట్స్ ను కూడా తీసుకుంటున్నారు. నిద్ర నాణ్యతను పెంచడంలో మెగ్నీషియం పాత్ర ఎంతో ఉంది. అయితే మీరు ఎటువంటి మెగ్నీషియం సప్లిమెంట్స్ ను తీసుకుంటున్నారు అనేది ముఖ్యం. నిద్ర కోసం ఈ సప్లిమెంట్స్ ను తీసుకునే వారు మెగ్నీషియం గ్లైసినేట్ ను తీసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.ఈ విధంగా సప్లిమెంట్స్ ను తీసుకునే విషయంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని, వీటిని తీసుకునే సరైన విధానం తెలియకపోతే మనం అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు సలహా ఇస్తున్నారు. అయితే సప్లిమెంట్స్ ఏవైనా సరే వైద్య సలహా మేరకు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. సొంత వైద్యం పనికిరాదు. లేదంటే అనేక అనారోగ్య సమస్యలు లేదా దుష్ప్రభావాల బారిన పడాల్సి వస్తుంది.

# పలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

## కాంగ్రెస్ పార్టీ ఎ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15** శివరాత్రి సందర్భం గా కూకట్పల్లి నియోజకవర్గంలో బాలానగర్ డివిజన్, కళ్యాణ్ నగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బంధిగ బాలనరసింహ మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్,బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ జిల్లా శివ, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్,ఆలయ కమిటీ సభ్యులు చంద్రపాల్,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్మయ మిషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా రుద్రాభిషేకమ



**కరీంనగర్, ఫిబ్రవరి 15,** చిన్మయ మిషన్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో పవిత్రమైన రుద్ర హోమము, రుద్రాభిషేక ము, రాత్రి శివ కళ్యాణము, లింగోద్భవ హారతి ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో 108 హిందూ దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ అక్షయ చైతన్య ఆధ్వర్యంలో శాస్త్రోక్త విధానాలతో నిర్వహించా రు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ అక్షయ చైతన్య గారు మాట్లాడుతూ, చిన్మయ మిషన్ స్థాపనకు 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా అమృత ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రతి ఒక్క హిందువు కనీసం ఐదు భగవద్గీత శ్లోకాలు చదవాలనే ఉద్దేశంతో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో గీతా పంచామృతం అనే పుస్తకాన్ని అందరికీ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు పాల్గొన్న భక్తులందరికీ కూడా ఈ పుస్తకాన్ని ఉచితంగా అందజేయడం జరిగింది. అమృత రథయాత్ర ఒక సంవత్సరం పాటు దేశమంతా పర్యటిస్తూ, వచ్చే మే 29న కరీంనగర్‌కు రానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ ప్రధాన కార్యదర్శి గజవాడ శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు నలుమాసు సుదర్శన్, సంయుక్త కార్యదర్శి రాచకొండ రజనీకాంత్ , కార్యవర్గ సభ్యులు గరిపెల్లి చంద్రం, కోశాధికారి అంచురి అరుణ, గజవాడ శ్రీదేవి, మహిపాల్ , వైకుంతం, అరబిందమ్మ , తోడుపునూరి తిరుపతి, మంజుల, మునీందర్, మహేష్ గౌరవాధ్యక్షులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'జయశ్రీ మిల్ స్టోర్' అధినేత సాంబశివరెడ్డి కనుమూత



**జమ్మికుంట, ఫిబ్రవరి 15 :** కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, "జయశ్రీ మిల్ స్టోర్" అధినేత కేడిక సాంబశివ రెడ్డి (75) ఆదివారం రోజున అనారోగ్యంతో కన్నుమూశారు. ఇల్లందకుంట మండలం, లక్ష్మాజీపల్లి గ్రామానికి చెందిన ఆయన, సుమారు 40 ఏళ్ల క్రితం జమ్మికుంటలో జయశ్రీ మిల్ స్టోర్‌ను స్థాపించి, వ్యాపార రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. కేవలం కరీంనగర్ జిల్లాలోనే కాకుండా, హైదరాబాద్‌లోని రాణిగంజ్ వ్యాపార వర్గాల్లో కూడా ఆయన సుపరిచితులు. ఉమ్మడి జిల్లాలోని రైస్ మిల్లు యజమానులకు, వెల్డింగ్ మరియు రైస్ మిల్లు మెకానిక్‌లకు ఆయన ఎంతో ఆప్తుడు. రైస్ మిల్లు విడిభాగాల కోసం హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, జమ్మికుంటలోనే నాణ్యమైన సామాగ్రిని అందుబాటులోకి తెచ్చి మిల్లు యజమానులకు ఆయన అండగా నిలిచారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రైస్ మిల్లుల సేవలో ఆయన నిరంతరం శ్రమించేవారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు మరియు ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు భగవాన్ రెడ్డి తండ్రికి తోడుగా వ్యాపారాన్ని పర్యవేక్షిస్తుండగా, చిన్న కుమారుడు జీవన్ రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. కుమార్తె శ్రీదేవి వివాహం జరిగింది. సాంబశివ రెడ్డి మృతి పట్ల స్థానిక వ్యాపార ప్రముఖులు, రైస్ మిల్లు యజమానులు మరియు పట్టణ ప్రజలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# గీత కార్మికులపై నిర్లక్ష్యం వీడాలి

**- 17న హైదరాబాద్‌లో గీత కార్మికుల భారీ దీక్ష**
**- జక్కే వీరస్వామి గౌడ్**




**జమ్మికుంట, ఫిబ్రవరి 15 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 వార్షిక బడ్జెట్‌లో గీత వృత్తిదారుల సంక్షేమం కోసం రూ. 5000 కోట్లు కేటాయించాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున జమ్మికుంటలో ఆయన ప్రెస్ నోట్ విడుదల చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో (కామారెడ్డి డిక్లరేషన్) ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ, ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీత వృత్తిదారులు రాజకీయాలకు అతీతంగా, స్వచ్ఛందంగా ఈ దీక్షకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు గడుస్తున్నా గీత కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని వీరస్వామిగౌడ్ మండిపడ్డారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి మరణించిన 830 మందికి పైగా కార్మికుల కుటుంబాలకు నేటికీ ఎక్స్‌గ్రేషియా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బడ్జెట్‌లో కేటాయించిన రూ. 70 కోట్లలో కేవలం రూ. 17 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం గీత వృత్తిదారులను వంచించడమేనని విమర్శించారు. ఎన్నికల హామీ ప్రకారం పెన్షన్‌ను రూ. 2 వేల నుండి రూ. 4 వేలకు, ఎక్స్‌గ్రేషియాను రూ. 10 లక్షలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతోనే ఈ పోరాటానికి సిద్ధమయ్యామని, హుజూరాబాద్ ప్రాంతం నుండి గీత కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రజాస్వామ్య రక్షణతోనే రాజ్యాంగ రక్షణ

## ఐ ఎల్ పి ఎ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, :**అణగారిన పీడిత ప్రజలు ఐక్యమై ప్రజాస్వామ్యాన్ని రక్షించుకున్నపుడే రాజ్యాంగం రక్షించబడుతుందని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ అన్నారు. భారత నాస్తిక సమాజం 54వ వ్యవస్థాపక దినోత్సవం, భా.నా స వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ రెండవ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా కేంద్ర పౌర గ్రంథాలయంలో రాజ్యాంగం ప్రస్తుత పరిస్థితులు అనే అంశంపై భా.నా.స జాతీయ సమన్వయకర్త జె రవి అధ్యక్షతన ఆదివారం జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వేల సంవత్సరాలుగా భారతదేశంలోని మెజార్టీ ప్రజలను కులం, అంటరాని తనం పేరుతో అణచివేసారని, బ్రాహ్మణీయ ఆధిపత్య పాలకులు మనుధర్మ శాస్త్రం పేరుతో దేశ మూలవాసి ప్రజలను విద్యకు, ఆస్తికి, అధికారానికి దూరం చేశారని, దేశంలో సగభాగమైన మహిళలను సైతం శూద్రుల లాగానే అణచివేశారని ఆ అణిచివేత కారణమైన మనుధర్మ శాస్త్రాన్ని 1927లో తగలబెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వాతంత్రానంతరం సమానత్వం, సౌభ్రాతృత్వం తో కూడిన రాజ్యాంగాన్ని అందించారని, ఎస్సీ ఎస్టీలకు విద్యా ఉద్యోగాలతో పాటు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. రాజ్యాంగం మెజార్టీ ప్రజలకు వ్యతిరేకంగా ఉందని పెరియార్ రాజ్యాంగాన్ని తగలబెట్టారని, స్వాతంత్రం వచ్చిన సందర్భంలో కూడా వెండి సంకెళ్లు పోయి బంగారు సంఖ్యల్లో పడ్డాయని పెరియార్ అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం రాజ్యాంగంలో ఎన్ని హక్కులు పొందుపరిచినప్పటికీ ఆ రాజ్యాంగ అమలు దోపిడీ పాలకుల చేతిలో ఉండడం వల్ల రాజ్యాంగాన్ని వారికి అనుకూలంగా సవరణలు చేసుకుంటూ ప్రజల్ని మరింత అణిచివేస్తున్నారని, ప్రజాస్వామ్య రక్షణతోనే రాజ్యాంగ రక్షణ జరుగుతుందని ప్రజాస్వామ్య రక్షణ జరగాలంటే నైతిక విలువలు కలిగిన జయగోపాల్, పెరియార్ లాంటివాళ్ళు చట్టసభల్లోకి వెళ్లాలని మెజార్టీ ప్రజలైన ఓబీసీలు చట్టసభల బయట ఉండడం వల్ల ఎస్సీ, ఎస్టి ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో ఆధిపత్య దోపిడి కులాల పార్టీలకు బానిసలుగా బతకాల్సి వస్తుందని అన్నారు. ఇంటింటికి రాజ్యాంగ చేర్చడం ద్వారానే ప్రజల్ని చైతన్య పరచి విలువల సమాజాన్ని నిర్మితం చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ పత్రిక ఎడిటర్ వి.వి. రమణమూర్తి సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. బా.నా.స వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ పెరియార్ సిద్ధాంత బాటలో జీవితాన్ని త్యాగం చేసి ఎన్నో ఉద్యమాలు చేయడమే కాకుండా కుటుంబాన్ని మొత్తం పెరియార్ సిద్ధాంత ఉద్యమంలో భాగస్వాము లను చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత మౌర్య మాట్లాడుతూ బాల్య దశ నుండే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలవరచడకోసం సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేసిన ఘనత జయగోపాల్ కు దక్కుతుందని అన్నారు. సిపిఐ ఆంధ్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెవి సత్యనారాయ ణ మూర్తి మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపర్చినట్లుగా సమానత్వం అనేది బూటకంగా మారిందని, దేశంలో ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో జైళ్లలో పెట్టడం సర్వ సాధారణ మైందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన శక్తులే నేడు ఆ రాజ్యాంగాన్ని అమలు చేసే స్థానంలో ఉండడం వల్ల వారి ఇష్టానురీతిగా చట్టాలు సవరణ చేయడమే కాకుండా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను సరళతరం చేయాల్సిన పాలకులు చట్టాలను భారత న్యాయ సన్నిహిత పేర్లతో మరింత కఠినతరం చేస్తున్నారని అన్నారు. శ్రామికుల హక్కులు కాలరాసే చట్టాలను తీసుకురావడం కూడా చేస్తున్నారని అన్నారు. జీవరాశులు నివసించే ఖనిజ సంపదలను, సహజ వనరులను ధ్వంసం చేయడం వల్లనే జంతువులు ఊళ్ళ మీద పడుతున్నాయని, ఖనిజ సంపదలు సమృద్ధిగా ఉండే ప్రాంతంలో ఉన్న మావోస్టులను అంతమొందిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు స్వేచ్ఛను కల్పించినప్పటికీ ఆది మాటలకే పరిమితమైందని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉండే మీడియా కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తున్న దుస్థితిలో ప్రజాస్వామ్య ముందని అన్నారు. పాలకుల దోపిడీని గుర్తించే బాటలో ప్రజలు ముందుకు సాగుతున్నారని అన్నారు. జయగోపాల్ ఆలోచనలను నేటి తరం ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఆయనకిచ్చే నిజమైన నివాళని అన్నారు.భా.నా.స ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామమూర్తి మాట్లాడుతూ భారత నాస్తిక సమాజం అంటే మూఢ నమ్మకాలపైనే పనిచేయడం కాదు. మానవ హక్కులు, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేయడమని అన్నారు. రాజ్యాంగంలో ప్రజల మేలు కోసం, దేశ రక్షణ కోసం, జీవించే హక్కు కోసం ఎన్నో ఆర్టికల్స్ పొందుపరిచారని, ఆదివాసీ ప్రాంతాలను రక్షించడంతో పాటు అడవులను రక్షించడం కోసం రాజ్యాంగంలో పొందుపరచారని, ఎన్నో హక్కులను పొందుపరచిన రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని డిమాండ్ చేసారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసినప్పుడే ప్రజల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సెక్యులర్ దేశమని మాట్లాడుతున్నా మత మూఢత్వాలతో పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీమ్ సేన నాయకులు రవి సిద్ధార్థ మాట్లాడుతూ సర్వ సత్తాక గణతంత్ర దేశంగా ప్రకటించుకొని, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం వ్రాసుకున్న రాజ్యాంగం అమలులో లోపాల వల్ల నష్టం జరుగుతుందని అన్నారు. సెక్యులర్ దేశమంటూనే మతోన్మాదాన్ని పెంచి ప్రజలను అల్లకల్లోలం చేస్తున్న పాలకుల కుట్రలను అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల వ్యవస్థ, మనుధర్మం, భారత రాజ్యాంగం పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన జయగోపాల్ ప్రజలను చైతన్యం చేసి పోరాటాలకు సమాయత్తం చేయడంలో జీవితాన్నే త్యాగం చేశారని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి పాలకులు ఇవిఎం ల ద్వారా దొడ్డి దారిన మూడోసారి అధికారంలోకి వచ్చారని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లోకి ప్రవేశిస్తున్న ఎస్సీ, ఎస్టీ లు నిస్సాయులు గా ఉన్నారని, ఎస్సీ లకు ప్రత్యేక నియోజకవర్గాల లేనందునే వారు బానిసలుగా కొనసాగుతున్నారని, ఎస్సీ లకు ప్రత్యేక నియోజకవర్గాల కోసం అంబేద్కర్ కృషి చేస్తే గాంధీ అడ్డుకొని నష్టం చేశాడని అన్నారు. రాజ్యాంగం రూపంలో మనుధర్మ శాస్త్రం అమలవుతుందని అన్నారు. రాజ్యాంగ అమలు కోసం, సమానత్వం కోసం ప్రజలను సమాయత్తం చేయాలని అన్నారు. బడా వ్యాపారులు చేసిన లక్షల కోట్ల అప్పులు మాఫీ చేసే పాలకులు చిన్న, సన్నకారు ప్రజలకిచ్చిన రుణాలను ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించి, తిరుగుబాటు చేస్తున్న ప్రజలను టార్గెట్ పెట్టి చంపడం ఏ దేశంలో లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైతన్య మహిళ సంఘం నాయకురాలు డి లలిత మాట్లాడుతూ ప్రజలకు వ్యతిరేకమైన భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్న బిజెపి దాని అనుబంధ విభాగాలను వ్యతిరేకించాలని అన్నారు. కుటుంబాల ఐక్యతతో భావజాల వ్యాప్తితో ముందుకు సాగాలని అన్నారు. భా.నా.స విశాఖ జిల్లా అధ్యక్షులు నూకరాజు మాట్లాడుతూ మూఢనమ్మకాల వల్ల పేద ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు వివరించడంలో జయగోపాల్ కీలకపాత్ర పోషించారని, పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగపూరిత ఉద్యమాలు చేసిన జయగోపాల్ స్ఫూర్తితో మతతత్వ రాజకీయాలను ఎదురించాలని అన్నారు. మనువాద పాలకుల కుట్రలను గమనించాలని, రాజ్యాంగ స్ఫూర్తికి కలుగుతున్న నష్టాన్ని, ప్రజాస్వామ్యానికి కలిగిన ప్రమాదాన్ని గుర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగిస్తున్న పాలకులు హిందూ మతానికి ప్రమాదం కలుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న వారు రాజ్యాంగ పరిరక్షణ కోసం, విలువల రాజకీయ స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ దళిత హక్కుల సంఘం నాయకులు బి వెంకట్రావు, బా.నా.స మహిళా విభాగం నాయకురాలు జె శ్యామల, స్వప్న, లలిత, స్వర్ణ, సరళ, లక్ష్మీ, సంతోష్, బి జోగినాయుడు, బోనేల కుమారస్వామి, త్రిలోచనరావు, శ్రీనివాసరావు, న్యాయవాది అప్పారావు, డార్విన్ రాము తదితరులు పాల్గొని మాట్లాడగా బా.నా.స మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ మురళి వందన సమర్పణ చేశారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**- మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగాధర మండలం కొండన్నపల్లి సహస్ర లింగేశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**





**గంగాధర, ఫిబ్రవరి 15, :**సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా పండుగలు నిలుస్తాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగాధర మండలం కొండన్నపల్లి సహస్ర లింగేశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సందర్భంగా ఆలయ పురోహితులు, నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివుని ఆశీర్వాదంతో చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచులు రెండ్ల శ్రీనివాస్, కాదరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,పడాల భాగ్యలక్ష్మి రాజన్న ,రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు,తూం రాజు, వేముల అంజి,చందు ,మేర్గ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి గ్రామంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం





**ఇల్లందకుంట, ఫిబ్రవరి 15 :** ఇల్లందకుంట మండల పరిధిలోని, కనగర్తి గ్రామ శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజున శివపార్వతుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. "హరహర మహాదేవ శంభో శంకర" అంటూ భక్తులు చేసిన శివనామస్మరణతో కనగర్తి గ్రామం శివమయమైంది. ఆలయ కమిటీ చైర్మన్ సామాన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం 6 గంటలకు మహారుద్రాభిషేకాలు, 7 నుండి 10 గంటల వరకు భక్తులు కోడె మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం 11:45 గంటలకు వృషభ లగ్న సుముహూర్తాన వేద మంత్రాల సాక్షిగా శివపార్వతుల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కల్యాణం అనంతరం నాగవల్లి కార్యక్రమం, మధ్యాహ్నం 1 గంట నుండి భారీ అన్నప్రసాద వితరణ చేపట్టారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ - జమున దంపతులు అన్నప్రసాద దాతలుగా వ్యవహరించగా, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ పంపిణీ చేసిన మజ్జిగ ప్యాకెట్లను కార్యకర్తలు భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సుమారు 321 ఏళ్ల క్రితం కాశీ నుండి శివలింగాన్ని తెప్పించి ఇక్కడ ప్రతిష్ఠించారని, 14 ఏళ్ల క్రితం గ్రామస్థులు, దాతల సహకారంతో శిథిలావస్థకు చేరిన ధ్వజస్తంభం, శిఖరం, నవగ్రహ మండపాన్ని పునఃప్రతిష్ఠించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వైస్ చైర్మన్ పుల్ల భరత్, సర్పంచ్ సంపత్ రామంచ, ఉప సర్పంచ్ వట్టపల్లి శరత్ చంద్ర, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో శివభక్తులు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు

### గుంప లో వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



**పార్వతీపురం మన్యం జిల్లా. ఫిబ్రవరి 15 :**కొమరాడ మండలం,ఫిబ్రవరి15: మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాల్లో భక్తులు,నిర్వాహకులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డిఎంహెచ్ఓ ఆదేశాలతో వైద్య శిబిరాలు,అత్యవసర సేవలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు గుంప లో వైద్య శిబిరాన్ని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహన్ రావు ఆదివారం పరిశీలించారు. శిబిరాన్ని వినియోగించుకుంటున్న భక్తులు, ఇతర సిబ్బందికి నిర్వహించిన ఆరోగ్య తనిఖీ వివరాలపై వైద్య సిబ్బందితో మాట్లాడి పరిశీలించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు నమోదు అవుతున్నాయా అని తెలుసుకున్నారు. అక్కడ మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత,వైద్య పరికరాలను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది శిబిరంలో షిఫ్ట్ ల వారిగా అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం డాక్టర్ జగన్ మోహన్ స్థానికంగా కమిటీ ఏర్పా టు చేసిన మైక్ మాధ్యమం ద్వారా క్షేత్రానికి వచ్చిన భక్తులకు,నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఎవరికి ఏ చిన్న సమస్య తలెత్తినా అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యవసర సేవలు కోసం 108 వాహనం ప్రాంగణంలో అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. రమేష్, సర్పంచ్ సుంకరి. సుగుణ, ఆలయ నిర్వాహకులు సి. హెచ్. వీరభద్రస్వామి, హెల్త్ ఈఓ నర్సింగరావు, సూపర్వైజర్ జయగౌడ్, కొమరాడ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4వ వారం యధావిధిగా శ్రీ పోలమాంబ అమ్మవారి దర్శనం



**పార్వతీపురం మన్యం జిల్లా, శంబర,ఫిబ్రవరి 15,**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు నియోజకవర్గం, మక్కువ మండలం, శంబర గ్రామంలో గోముఖీ నదీ తీరాన వెలసిన ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి రాష్ట్ర ప్రభుత్వ జాతరగా గుర్తింపు పొందిన శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం జాతర 3 వారాలు ఘనంగా జరిగాయి. ఉత్సవముల 4 వ మంగళవారం అనగా 2026,ఫిబ్రవరి 17 న యధావిధిగానే భక్తులు అమ్మవారి దర్శనములు చేసుకొనవచ్చునని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. శ్రీనివాస్ తెలిపారు. సూర్య గ్రహణం ప్రభావం మన ప్రాంతమునకు లేదని పండితులు తెలియజేసారని చెప్పారు. 4 వ మంగళవారం సందర్భంగా భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన క్యూలైన్లు, బార్కెడ్లు, శీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శనం తో పాటు ఉచిత దర్శనం,త్రాగునీరు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆలయ చైర్మన్ నైదాన చిన తిరుపతి, ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ బి. శ్రీనివాస్ తెలియజేశారు. కావున భక్త మహాశయులు అందరు కూడా 4వ మంగళవారం శ్రీ పోలమాంబ తల్లిని దర్శించి అమ్మవారి తీర్థ ప్రసాదములు అష్ట ఐశ్వర్యములు ఆయురారోగ్యాలు పొందాలని కోరారు.

## సమర్ధవంతంగా నిర్వహించేందుకు అదనపు చర్యలు తీసుకోవాలి



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 15 :**కొమరంబీమ్ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని చిక్లి నది తీరాన కాకతీయుల యుగంలో నిర్మితమైన శివకేశవాలయం నేటి నుంచే మహాశివరాత్రి జాతర సందడితో కళకళలాడుతోంది. శతాబ్దాల చరిత్రను సాక్షిగా నిలిపిన ఈ ప్రాచీన దేవాలయం మరోసారి భక్తి ప్రవాహంతో నిండిపోతోంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ జాతరలో వేలాది మంది భక్తులు శివయ్య దర్శనార్థం పోటెత్తారు.మొదటి రోజు ఉదయం నుంచే ఆలయ ద్వారాల వద్ద భక్తులు బారులు తీరారు. "ఓం నమశ్శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అయితే జాతర ప్రాంగణంలో కొన్ని అసౌకర్యాలు భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా దుమ్ముధూళి సమస్య తీవ్రంగా ఉందని భక్తులు వాపోతున్నారు. దర్శనం అనంతరం జాతర ప్రాంగణానికి వెళ్లినప్పుడు తగిన నీడ, తాగునీరు, కూర్చునే సదుపాయాలు పెంచాలని కోరుతున్నారు.

మూడు రోజుల జాతరను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనపు చర్యలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## సాలూరు టౌన్ శ్రీ సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఫిబ్రవరి 15 ;** మహాశివరాత్రి సందర్భంగా సాలూరు చుట్టుపక్కల ఆలయాల్లో శివనాదమ స్మరణతో భక్తులు తన్మయత్వాన్ని పొందారు.సాలూరు టౌన్ మామిడి పల్లి రోడ్డులో ఈ మహా పర్వదినం సందర్భంగా కోరి వెలసిన శ్రీ గణనాధుని పుత్రిక సకల జనులకు సంతోషాన్ని ప్రసాదించడానికి వెలసిన ఆనందమయ స్వరూపం శ్రీ సంతోషిమాత ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దీపారాధన నిర్వహించారు.

## శ్రీ భవాని సమేత మహాలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా వేడుకలు



**ఓదెల : ఫిబ్రవరి 15 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని శ్రీ భవాని సమేత మహాలింగేశ్వర స్వామి ఆలయంలో,మల్లికార్జున స్వామి ఆలయంలో, గుంపుల గ్రామంలోని మానేరు నది ఒడ్డున ఉన్న శివాలయం లో మహా శివరాత్రి సందర్భంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం "ఓం నమః శివాయ" నినాదాలతో మారుమోగింది. మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ వారికి ఆశీర్వాదాలు అందజేశారు. డీసీపీ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం మనసుకు ఆధ్యాత్మిక శాంతిని, సమాజానికి ఐక్యతను అందించే పవిత్ర ను సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో సీఐ జి. సుబ్బారెడ్డి, ఎస్సై రమేష్.ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొని భక్తులకు భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. ఎలా ంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తుల సహకారంతో కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. మహా శివరాత్రి ఉత్సవాలు పోత్కపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతా వరణాన్ని సృష్టించాయి.

## ఈస్గావ్ శివమల్లన్న స్వామి జాతర సందర్భంగా భక్తుల క్యూ లైన్,ట్రాఫిక్ కంట్రోలింగ్ వివిధ సేవలను అందించిన


- **కాగజ్నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు యూనిట్ ప్రోగ్రాం ఆఫీ సర్ తూడూరు దత్తాత్రేయ**




**ఆసిఫాబాద్:ఫిబ్రవరి 15,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్,మహా శివ రాత్రి పండుగను పురస్కరించు కొని ఈస్ గావ్ శివ మల్లన్న జాతర కు సిర్పూర్ కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రత్యేక అధికారి తుడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కు చెందిన 55మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా మేము కూడా సదా శివమల్లన్న సేవలో అంటూ ముం దుకు వచ్చి జాతరకు వచ్చిన భక్తులకు క్యూలైన్ క్రమంలో నిలబెట్టి ట్రాఫిక్ కంట్రోలింగ్ చేశారు.అదేవిధంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకూడదనే సదుద్దేశంతో వివిధ రకాలసేవలు అందించారు. భక్తు ల సౌకర్యంకోసంసేవలు అందిస్తు న్న విద్యార్థులు కాగజ్నగర్ గవర్న మెంట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ కే. శ్రీదేవి, ప్రోత్సహిస్తూ అభినందించారు.ఈ కార్యక్రమం లో లెక్చరర్లు ఎం. సతీష్, సంతోష్ విద్యార్థులు రతనకుమార్, మని కాంత్ ,సుష్మ,లావణ్య,పోచూబాయ్,శ్యామల తదితరులు పాల్గొన్నారు.


## ఆసిఫాబాద్, కాగజ్నగర్ లో నేడు జరగనున్న పూరపాలక చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించిన కౌన్సిలర్లకు

- **విప్ జారీ చేసిన డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**


ANNEXURE-II to Circular No.201/TGSEC-ULBs/2026, Dtd: 23-01-2026
INTIMATION BY RECOGNISED POLITICAL PARTY ABOUT THE PERSONS APPOINTED AS WHIP
KAGAZNAGAR MUNICIPALITY

**ఆసిఫాబాద్: ఫిబ్రవరి 15, :**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 16న జరగనున్న పురపాలక చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించిన కౌన్సిలర్లకు విప్ జారీ చేసినట్లు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కతెలిపారు.ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో విప్గా ఆత్రం కృష్ణమ్మ,కాగజ్ నగర్ మున్సిపా లిటీలో విప్గా కచ్చకాయల జ్యోతి ఎన్నికైన కాంగ్రెస్ సభ్యుల కు విప్ పత్రాలను జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ విప్ పత్రా లను పురపాలక ఎన్నికల ప్రత్యేక అధికారులకు అధికారికంగా అందజేసినట్లు తెలిపారు. సోమవారం జరిగే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయానికి అనుగుణంగా కాంగ్రెస్ సభ్యులు తప్పనిసరిగా హాజరై ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన విడుదల చేశారు.

## విశాఖ తీరంలో 70 దేశాల నౌకాదళ బృందాలు



**విశాఖపట్నం : ఫిబ్రవరి 15,** విశాఖపట్నం వేదికగా అంతర్జాతీయ యుద్ధనౌకల ప్రదర్శనకు భారత నౌకాదళం సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 18న జరిగే 'ఫ్లీట్ రివ్యూ -2026'లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొంటారు. పదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ భారీ ఈవెంట్లో సుమారు 70 దేశాలు పాలుపంచుకోనున్నాయి. ఫిబ్రవరి 19న మిలన్, సిటీ పరేడ్, 20న ఐయాన్స్ కాన్ క్లేవ్ వంటి కీలక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే వివిధ దేశాల నౌకలు విశాఖ తీరానికి చేరుకున్నాయి.

## కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు కొత్తగూడెం స్వతంత్ర కార్పొరేటర్లు



**కొత్తగూడెం : ఫిబ్రవరి 15,** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో 1వ డివిజన్ కు చెందిన సీరపు సుగుణ, 13వ డివిజన్ కు చెందిన తలుగు శాంత, 34వ డివిజన్ కు చెందిన బట్టు విజయలక్ష్మి, 42వ డివిజన్ కు చెందిన దున్నపోతుల మణి, 48వ డివిజన్ కు చెందిన ధర్మసోత్ నరేష్ ఉన్నారు..క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధనిష్ట నక్షత్రంలోకి సూర్యుడు.. ఈ రాశులకు ఊహించని సంపద



గ్రహాలకు అధిపతి అయిన సూర్య భగవానుడు ఈ నెల 6వ తేదీన ధనిష్ట నక్షత్రంలోకి ప్రవేశించాడు. సూర్యుడు ధనిష్ట నక్షత్రంలోకి ప్రవేశించడంవల్ల వరిష్ట యోగం, గజకేసరి యోగాలు ఏర్పడుతున్నాయి. దీనివల్ల 5 రాశులకు చాలా బాగుంటుంది. ఆర్థికంగా అద్భుత ప్రయోజనాలు దక్కనున్నాయి. ఏయే రాశులకు ఈ రెండు యోగాల వల్ల కలిసివస్తుందనే వివరాలను తెలుసుకుందాం.మేష రాశిఉద్యోగులకు వారి పై అధికారుల నుంచి మద్దతు లభిస్తుంది. భవిష్యత్తులో మంచి ప్రయోజనాలు కలుగుతాయి. కుటుంబ జీవితం చాలా సంతోషంగా గడుస్తుంది. పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయి. సూర్యుడు, కుజుడు కర్మ స్థానంలో ఉంటారు. దీనివల్ల మనోధైర్యంతో ఏ పనినైనా చక్కబెట్టే సామర్థ్యాన్ని సొంతం చేసుకుంటారు. వీరికి అన్ని విధాలుగా శుభ ఫలితాలు కలుగుతాయి.కన్యా రాశిఈ రాశివారు మానసికంగా చాలా దృఢంగా తయారవుతారు. విద్యార్థులు బాగా రాణిస్తారు. ఉద్యోగులు కొత్త ప్రాజెక్టుల్లో పనిచేసిన అనుభవాన్ని పొందుతారు. అలాగే పదోన్నతులు కూడా పొందుతారు. ప్రేమలో ఉన్నవారి జీవితం ఆనందకరంగా సాగుతుంది. కుటుంబ సభ్యులంతా సంతోషంగా ఉంటారు. పెండింగ్ పనులన్నీ ఈ సమయంలోనే పూర్తిచేస్తారు.కుంభ రాశిఊహించినదానికంటే ఎక్కువగా ఈ రాశివారికి అద్భుత ప్రయోజనాలు దక్కుతాయి. ఆస్తి కలిసివస్తుంది. వీరికి వాహన యోగం ఉంది. దాంపత్య జీవితం చాలా బాగుంటుంది. కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు లేదంటే విహారయాత్రలకు వెళతారు. జీవితంలో శ్రేయస్సు, ఆనందం పెరుగు తుంది.వృషభ రాశిప్రత్యర్థులపై విజయాన్ని అందుకుంటారు. ప్రేమ జీవితంలో ఉన్నవారు సంతోషంగా ఉంటారు. కెరీర్ కు సంబంధించి మంచి పురోగతిని సాధిస్తారు. ఆర్థికంగా మీ పరిస్థితి మెరుగుపడుతుంది. చేసే పనులన్నీ సకాలంలో పూర్తిచేయగలుగుతారు. ఉద్యోగులకు వారి పై అధికారుల నుంచి మద్దతు లభిస్తుంది.కర్కాటక రాశికొత్తగా ఆదాయ వనరులు తోడవుతాయి. ఆర్థికంగా బలోపేతమవుతారు. బంధువుల నుంచి శుభవార్తలను అందుకుంటారు. పోటీ పరీక్షలకు సిద్ధమ వుతున్న విద్యార్థులు విజయాన్ని సాధిస్తారు. ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. అనారోగ్య సమస్యలన్నీ తొలగిపోతాయి.




## నేపాల్‌పై గ్రాండ్ విక్టరీ- సూపర్ 8కు దూసుకెళ్లిన వెస్టిండీస్


టీ20 వరల్డ్‌కప్‌లో వెస్టిండీస్ హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. గ్రూప్ సీలో భాగంగా నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో విండీస్ 9 వికెట్ల భారీ తేడాతో నెగ్గింది. 134 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్ 1 వికెట్ కోల్పోయి 15.2 ఓవర్లలోనే ఛేదించింది. షాయ్ హోప్ (31 పరుగులు), షమ్రన్ హెట్?మెయర్ (46 పరుగులు) రాణించారు. నేపాల్ బౌలర్లలో నందన్ యాదవ్ 1 వికెట్ దక్కించుకున్నాడు. బౌలింగ్‌లో నాలుగు వికెట్లతో అదరగొట్టిన విండీస్ ప్లేయర్ జేసన్ హోల్డర్?కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. తాజా విజయంతో ఈ ప్రపంచకప్‌లో సూపర్ 8కు అధికారికంగా అర్హత సాధించిన తొలి జట్టుగా విండీస్ నిలిచింది. అటు వరుసగా మూడు ఓటములతో నేపాల్ ఇంటిబాటపట్టింది.కాగా, ఈ 134 పరుగుల స్వల్ప ఛేదనను విండీస్ ఘనంగానే ఆరంభించింది. ఓపెనర్ బ్రెండన్ కింగ్ (22 పరుగులు) మెరుపు ఆరంభాన్నే ఇచ్చాడు. అయితే కింగ్‌ను ఆరో ఓవర్లో నందన్ యాదవ్ పెవిలియన్ చేర్చాడు. దీంతో 43 పరుగుల వద్ద విండీస్ తొలి వికెట్ కోల్పోయింది. మ్యాచ్‌లో ఇదొక్కటే నేపాల్‌కు సంబరాలు చేసుకున్న సందర్భం. ఆ తర్వాత మొత్తం మ్యాచ్ విండీస్ చేతులలోకి వెళ్లిపోయింది.వన్ డౌన్‌లో వచ్చిన హెట్‌మెయర్?తో కలిసి హోప్ భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. మరో వికెట్ పడకుండా ఆతడు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ సైతం పూర్తి చేసుకున్నాడు. అటు హెట్?మెయర్ కూడా వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ జట్టును విజయం వైపునకు నడిపించారు. ఈ ఇద్దరూ రెండో వికెట్?కు అజేయంగా 91 పరుగులు జోడించారు. టీ20 వరల్డ్ కప్‌లో రెండో వికెట్?కు అత్యధిక పార్ట్?నర్?షిప్ చేసిన మూడో జోడీగా హోప్- హెట్‌మయర్ నిలిచారు.

## భారత్-పాక్ సమరం..కోహ్లీ లేని లోటు కనిపిస్తుందా? 15వ తేదీ సెంటిమెంట్ టీమిండియాకు కలిసొస్తుందా ?




క్రికెట్ ప్రపంచంలో అతిపెద్ద పండుగ వచ్చేసింది. ఆదివారం, ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య టీ20 వరల్డ్ కప్ 2026 మహా సంగ్రామం జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న టీమిండియా ఈ మ్యాచ్‌లో హాట్ ఫేవరెట్‌గా కనిపిస్తున్నప్పటికీ, అభిమానుల మనసులో ఒక చిన్న వెలితి మాత్రం ఉంది. అదే రన్ మెషిన్ విరాట్ కోహ్లీ లేకపోవడం. గత పదిహేనేళ్లలో విరాట్ లేకుండా దాయాది జట్ల మధ్య వరల్డ్ కప్ పోరు జరగడం ఇదే మొదటిసారి. భారత్-పాక్ మ్యాచ్ అంటేనే విరాట్ కోహ్లీ విశ్వరూపం గుర్తొస్తుంది. పాకిస్థాన్‌పై కోహ్లీకి ఉన్న రికార్డులు చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. కానీ ఈసారి విరాట్ లేకుండానే భారత్ తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ప్రస్తుత ఫామ్ పరంగా సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు బలంగా ఉన్నప్పటికీ, కోహ్లీ విరాట్ ఇన్నింగ్స్‌లను ఫ్యాన్స్ ఖచ్చితంగా మిస్ అవుతారు. అయితే ఈ మ్యాచ్ జరుగుతున్న తేదీ, వేదికకు కోహ్లీతో ఒక అద్భుతమైన చరిత్ర ఉంది.కొలంబోలోని ప్రేమదాస స్టేడియం భారత జట్టుకు అచ్చొచ్చిన మైదానం. ఇక్కడ ఇప్పటివరకు భారత్-పాక్ మధ్య జరిగిన 3 మ్యాచ్‌ల్లో రెండింటిని భారత్ గెలుచుకుంది. విశేషమేమిటంటే ఆ రెండు విజయాల్లోనూ విరాట్ కోహ్లీనే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?గా నిలిచాడు. 2023 ఆసియా కప్‌లో ఇదే మైదానంలో కోహ్లీ సెంచరీ బాదడంతో భారత్ 228 పరుగుల భారీ తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. అలాగే 14 ఏళ్ల క్రితం 2012 టీ20 వరల్డ్ కప్‌లో కోహ్లీ అజేయంగా 78 పరుగులు చేసి ఒంటిచేత్తో జట్టును గెలిపించాడు. ఇక్కడ జరిగిన ఏకైక టీ20 మ్యాచ్‌లోనూ భారత్ దే పైచేయి కావడం విశేషం.ఈ మ్యాచ్ ఫిబ్రవరి 15న జరగడం వెనుక మరో ఆసక్తికరమైన విషయం ఉంది. సరిగ్గా 11 ఏళ్ల క్రితం, అంటే 2015 ఫిబ్రవరి 15న అడిలైడ్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో భారత్-పాక్ తలపడ్డాయి. ఆ రోజు కూడా ఆదివారమే. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో అదరగొట్టాడు. ఇప్పుడు మళ్ళీ అదే తేదీన, అదే ఆదివారం నాడు ఈ దాయాది జట్లు తలపడుతున్నాయి. అయితే ఆ రోజు సెంచరీ వీరుడు కోహ్లీ ఈరోజు మైదానంలో లేకపోవడం ఫ్యాన్స్‌ను కొంచెం నిరాశకు గురి చేస్తోంది.కోహ్లీ లేకపోయినా ప్రస్తుత భారత జట్టు పటిష్టంగా ఉంది. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ వంటి మ్యాచ్ విన్నర్లు జట్టులో ఉన్నారు. పాకిస్థాన్ జట్టు గత కొన్ని నెలలుగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతోంది. పైగా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో పాక్‌పై భారతకు అద్భుతమైన రికార్డు (7-1) ఉంది. కొలంబో పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉండటంతో కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ కీలకం కానున్నారు. విరాట్ లేని లోటును యంగ్ గన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భర్తీ చేస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కొలంబోలో కలకలం.. పాక్ టీమ్ కూర్చునే చోటే పాము ప్రత్యక్షం..ఫ్యాన్స్ షాక్




భారత్, పాకిస్థాన్ జట్లు ఆదివారం కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియంలో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కంటే రెండు రోజుల ముందు, అంటే శుక్రవారం పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా, ఇతర ఆటగాళ్లు ప్రాక్టీస్ కోసం స్టేడియానికి రావాల్సి ఉంది. సరిగ్గా వారు వచ్చే కొద్ది నిమిషాల ముందే డగౌట్ సీట్ల వద్ద ఒక పాము పాకుతూ కనిపించింది. వెంటనే అప్రమత్తమైన గ్రౌండ్ స్టాఫ్ దానిని సురక్షితంగా పట్టుకుని బయటకు తరలించారు. ఈ ఊహించని పరిణామంతో పాక్ శిబిరంలో కాసేపు టెన్షన్ నెలకొంది.శ్రీలంకలో ఇది సర్వసాధారణమేనా? కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో పాములు కనిపించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో జరిగిన లంక ప్రీమియర్ లీగ్ సమయంలో కూడా ఇలాగే మైదానంలోకి పాములు చొరబడ్డాయి. అయితే భారత్-పాక్ లాంటి ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు ముందు ఇలా జరగడంతో అభిమానులు సోషల్ మీడియాలో రకరకాల కామెంట్లు చేస్తున్నారు. గ్రౌండ్‌లో కంటే ముందే డగౌట్‌లో పాము వచ్చేసింది అంటూ కొందరు సరదాగా ట్రోల్ చేస్తుంటే, భద్రతా ఏర్పాట్లపై మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాక్ జట్టులో కీలక మార్పులు?మరోవైపు, భారత్‌ను ఎదుర్కోవడానికి పాకిస్థాన్ పక్కా ప్లాన్‌తో సిద్ధమవుతోంది. హెడ్ కోచ్ మైక్ హెసన్, కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా.. ఈ మ్యాచ్‌లో నలుగురు స్పెషలిస్ట్ బౌలర్లతో (ఇద్దరు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లు) బరిలోకి దిగాలని భావిస్తున్నట్లు సమాచారం. స్పిన్నర్లు అబ్రార్ అహ్మద్, ఉస్మాన్ తారిక్ తుది జట్టులో ఉండే అవకాశం ఉంది. ఆశ్చర్యకరంగా ఆల్‌రౌండర్లు షాదాబ్ ఖాన్, మొహమ్మద్ నవాజ్, ఫహీమ్ అష్రఫ్‌లలో ఒకరిని పక్కన పెట్టే ఆలోచనలో పాక్ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.సూర్యకుమార్ యాదవ్ అదిరిపోయే మైండ్ గేమ్?మిందియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా పాక్ బౌలర్లను ఎదుర్కోవడానికి కొత్త వ్యూహాలను సిద్ధం చేశాడు. ముఖ్యంగా పాక్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ వింతైన బౌలింగ్ యాక్షన్‌ను నెట్స్‌లో అనుకరిస్తూ సూర్య కనిపించిన వీడియో కూడా నెట్టింట వైరల్ అయ్యింది. పాక్ బౌలర్లను సిలబస్ వెలుపల వచ్చే ప్రశ్నలతో పోల్చిన సూర్య, వారిని ఎదుర్కోవడానికి తాము మానసికంగా సిద్ధంగా ఉన్నామని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ధీమా వ్యక్తం చేశాడు.

## 60 ఏళ్ల వయసున్న వారికి బ్యాంక్‌లు హోమ్ లోన్ ఇస్తాయా






60 ఏళ్ల వయసులో కూడా హోమ్ లోన్ పొందొచ్చా? సీనియర్ సిటిజన్లకు బ్యాంకులు హోమ్ లోన్స్ ఇస్తాయా? అనే డౌట్లు చాలా మందికి ఉండొచ్చు. వీటిపై రూల్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. పెరుగుతున్న ద్రవ్యోల్బణం నేపథ్యంలో మీరు ఇల్లు కొనాలని ప్లాన్ చేస్తుంటే హోమ్ లోన్ కంపల్‌సరీ అయిపోయింది. అయితే 60 ఏళ్ల తర్వాత హోమ్ లోన్ తీసుకోవాలని అనుకుంటే లోన్ వస్తుందా? చాలా మంది బ్యాంకులు 60 ఏళ్లు పైబడిన వారికి గృహ రుణం ఇవ్వవని అనుకుంటారు. ఇది నిజం కాదు. సీనియర్ సిటిజన్లు కూడా గృహ రుణం తీసుకోవచ్చు, కానీ నియమాలు కొంచెం కఠినంగా ఉంటాయి. మీకు 30 ఏళ్లు ఉన్నప్పుడు, బ్యాంకు మీ భవిష్యత్తు ఆదాయాన్ని పరిశీలిస్తుంది. కానీ 60 ఏళ్ల వయసులో మీ ప్రస్తుత ఆదాయం ఎంతకాలం ఉంటుందో బ్యాంకు పరిశీలిస్తుంది.రుణం మంజూరు చేసే ముందు రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం, ??ఆదాయ వనరు దరఖాస్తుదారుడి వయస్సును పరిగణనలోకి తీసుకుంటారు . మీరు 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గలవారైతే, గృహ రుణం తీసుకోవాలనుకుంటే గుర్తుంచుకోవలసిన విషయాలు ఏంటో చూద్దాం.. గృహ రుణం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు వయస్సు ఒక ముఖ్యమైన అంశం. చాలా బ్యాంకులు యువ రుణగ్రహీతలను ఇష్టపడతాయి. అయితే సీనియర్ సిటిజన్లు కూడా రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. సాధారణంగా రుణ పరిపక్వత సమయంలో గరిష్ట వయస్సు 70 సంవత్సరాలు మించకూడదు. దీని అర్థం 60 ఏళ్ల వ్యక్తి గరిష్టంగా 10 సంవత్సరాల వరకు రుణం తీసుకోవచ్చు.రుణం మంజూరు చేసే ముందు రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం, ??ఆదాయ వనరు దరఖాస్తుదారుడి వయస్సును పరిగణనలోకి తీసుకుంటారు . మీరు 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గలవారైతే, గృహ రుణం తీసుకోవాలనుకుంటే గుర్తుంచుకోవలసిన విషయాలు ఏంటో చూద్దాం.. గృహ రుణం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు వయస్సు ఒక ముఖ్యమైన అంశం. చాలా బ్యాంకులు యువ రుణగ్రహీతలను ఇష్టపడతాయి. అయితే సీనియర్ సిటిజన్లు కూడా రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. సాధారణంగా రుణ పరిపక్వత సమయంలో గరిష్ట వయస్సు 70 సంవత్సరాలు మించకూడదు. దీని అర్థం 60 ఏళ్ల వ్యక్తి గరిష్టంగా 10 సంవత్సరాల వరకు రుణం తీసుకోవచ్చు.బ్యాంకులు ఆదాయ స్థిరత్వాన్ని అంచనా వేస్తాయి. పెన్షన్ ఆదాయం, అద్దె లేదా స్థిర డిపాజిట్లు (ఫిబిలు) నుండి వచ్చే ఆదాయం అర్హతను పెంచవచ్చు. సీనియర్ సిటిజన్లు రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే వారు సాధారణ ఆదాయ రుజువును అందించాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు కూడా ఆదాయ రుజువును అందించాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు పదవీ విరమణ చేసిన వారికి గణనీయమైన పొదుపులు లేదా పెట్టుబడులతో రుణాలు అందించవచ్చు.బ్యాంకులు కూడా ఆదాయ స్థిరత్వాన్ని అంచనా వేస్తాయి. పెన్షన్ ఆదాయం, అద్దె లేదా స్థిర డిపాజిట్లు (ఫిబిలు) నుండి వచ్చే ఆదాయం అర్హతను పెంచవచ్చు. సీనియర్ సిటిజన్లు రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే వారు సాధారణ ఆదాయ రుజువును అందించాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు పదవీ విరమణ చేసిన వారికి గణనీయమైన పొదుపులు లేదా పెట్టుబడులతో రుణాలు అందించవచ్చు.60 లేదా 65 సంవత్సరాల వయస్సులో మీ క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యం. స్కోరు 750 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే, మంచి వడ్డీ రేటు పొందే అవకాశాలు పెరుగుతాయి. మీకు గతంలో రుణ ఆలస్యం లేదా డిఫాల్ట్‌లు ఉంటే, బ్యాంకు రుణం ఇవ్వడానికి లేదా అధిక వడ్డీని వసూలు చేయడానికి ఇష్టపడకపోవచ్చు. అలాంటి సందర్భాలలో దరఖాస్తు చేసుకునే ముందు మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయండి. మంచి క్రెడిట్ స్కోరు రుణం పొందడం సులభం చేస్తుంది.60 లేదా 65 సంవత్సరాల వయస్సులో మీ క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యం. స్కోరు 750 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే, మంచి వడ్డీ రేటు పొందే అవకాశాలు పెరుగుతాయి. మీకు గతంలో రుణ ఆలస్యం లేదా డిఫాల్ట్‌లు ఉంటే, బ్యాంకు రుణం ఇవ్వడానికి లేదా అధిక వడ్డీని వసూలు చేయడానికి ఇష్టపడకపోవచ్చు. అలాంటి సందర్భాలలో దరఖాస్తు చేసుకునే ముందు మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయండి. మంచి క్రెడిట్ స్కోరు రుణం పొందడం సులభం చేస్తుంది.చాలా మంది సీనియర్ సిటిజన్లు తమ జీవిత భాగస్వామిని లేదా చిన్న సంపాదన గల పిల్లలను తమ రుణంలో చేర్చుకుంటారు. దీనివల్ల రుణ కాలపరిమితి పొడిగించబడుతుంది, ఇఎంఐ తగ్గుతుంది. కానీ సహ-దరఖాస్తుదారునికి కూడా అదే బాధ్యత ఉంటుంది. బ్యాంకు ఆమోదం కేవలం ప్రారంభం మాత్రమే. ఈ వయస్సులో మనశ్శాంతి అత్యంత ముఖ్యమైన విషయం. మీరు ఇఎంఐ లను సులభంగా చెల్లించి, పొదుపు, అత్యవసర పరిస్థితులకు డబ్బు ఆదా చేయగలిగితే, రుణం తీసుకోవడం విలువైనదే.చాలా మంది సీనియర్ సిటిజన్లు తమ జీవిత భాగస్వామిని లేదా చిన్న సంపాదన గల పిల్లలను తమ రుణంలో చేర్చుకుంటారు. దీనివల్ల రుణ కాలపరిమితి పొడిగించబడుతుంది, ఇఎంఐ తగ్గుతుంది. కానీ సహ-దరఖాస్తుదారునికి కూడా అదే బాధ్యత ఉంటుంది. బ్యాంకు ఆమోదం కేవలం ప్రారంభం మాత్రమే. ఈ వయస్సులో మనశ్శాంతి అత్యంత ముఖ్యమైన విషయం. మీరు ఇఎంఐ లను సులభంగా చెల్లించి, పొదుపు, అత్యవసర పరిస్థితులకు డబ్బు ఆదా చేయగలిగితే, రుణం తీసుకోవడం విలువైనదే.

## వావ్ రూ.1 లక్ష పెడితే ఏకంగా రూ.14 కోట్లు వచ్చాయి! జూదం కాదు పక్కా స్ట్రాటజీ!



కొన్నిసార్లు స్టాక్ మార్కెట్లో కేవలం పెట్టుబడికి మాత్రమే కాకుండా, ఓర్పు, విశ్వాసం, స్ట్రాటజీకి ప్రతిఫలంగా నిరూపించబడే స్టాక్‌లు ఉంటాయి. నర్సూర్ వెల్ ఇండస్ట్రీస్ అలాంటి ఒక ఉదాహరణ. కేవలం 3 పైసలతో ప్రారంభమైన ఈ స్టాక్ 6 సంవత్సరాలలో రూ.1 లక్ష పెట్టుబడిని దాదాపు రూ.14 కోట్లుగా మార్చింది. ఈ స్టాక్ 1,40,000 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇవ్వడం ద్వారా పెట్టుబడిదారులను ఆశ్చర్యపరిచింది. స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం అనేది తరచూగా లోతైన సముద్రంలో ముత్యాల కోసం వెతకుతున్నట్లే, ప్రమాదం ఉంటుంది, కానీ సరైన సమయం, సరైన ఎంపికలు, ఓపిక కలిసి వచ్చినప్పుడు, ఫలితాలు అద్భుతమైనవిగా ఉంటాయి. ఇటీవల నర్సూర్ వెల్ ఇండస్ట్రీస్ అటువంటి అద్భుతాన్నే సృష్టించింది. ఇది దాని దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు అసాధారణ రాబడిని ఇచ్చింది.గత ఆరు సంవత్సరాలలో కంపెనీ షేర్ల పనితీరు అద్భుతంగా ఉంది. ఆరు సంవత్సరాల క్రితం ఈ షేరు కేవలం 3 పైసలు (రూ.0.03) వద్ద ట్రేడవుతోంది. నేడు ఈ షేరు దాదాపు రూ.42.30 స్థాయికి చేరుకుంది, ఈ సమయంలో ఇది దాదాపు 1,40,566 శాతం పెరిగింది. జనవరి 2024, ఆగస్టు 2025 మధ్య స్టాక్ బలమైన ర్యాలీని చూసింది, ఆ తర్వాత లాభాల బుకింగ్ కారణంగా దాదాపు 57 శాతం పడిపోయింది. కానీ సెప్టెంబర్ 2025 తర్వాత స్టాక్ తిరిగి ఊపందుకుంది. పెట్టుబడిదారుల ఆశలను పునరుద్ధరించింది. రూ.1 లక్ష పెట్టుబడితో జీవితాన్ని మార్చే లాభాలుఆరు సంవత్సరాల క్రితం ఒక పెట్టుబడిదారుడు ఈ కంపెనీలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి, మార్కెట్ హెచ్చు తగ్గుల సమయంలో ఓపికగా ఉండి ఉంటే, దాని విలువ నేడు దాదాపు రూ.14.10 కోట్లకు చేరుకుంది. ఇంత భారీ లాభం ఏ మధ్యతరగతి కుటుంబానికైనా జీవితాన్ని మార్చేది కావచ్చు. వాటాదారులకు ప్రయోజనం చేకూర్చే దిశగా కంపెనీ ముఖ్యమైన చర్యలు కూడా తీసుకుంది. ఇది ఏప్రిల్ 2024లో 1:1 బోనస్ షేరును, అక్టోబర్ 2024లో 1:10 షేరు విభజనను ప్రకటించింది. ఈ కార్పొరేట్ చర్యలు ప్రారంభ పెట్టుబడిదారుల సంపదను మరింత పెంచాయి.

## కేవలం రూ.200లతో స్టార్ట్ చేసి.. రూ.10 లక్షల రాబడి పొందొచ్చా



మీరు రోజువారీ చిన్న పొదుపుల ద్వారా పెద్ద మొత్తంలో డబ్బును కూడబెట్టుకోవాలని ప్లాన్ చేస్తుంటే, సురక్షితమైన, నమ్మదగిన పెట్టుబడి ఎంపిక కోసం చూస్తున్నట్లయితే, పోస్ట్ ఆఫీస్ ప్రభుత్వ పొదుపు పథకాలు మీకు సరైన ఎంపిక కావచ్చు. ఇండియా పోస్ట్ పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం వివిధ చిన్న పొదుపు పథకాలను నిర్వహిస్తుంది. ప్రసిద్ధ పథకాలలో ఒకటి పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డి) పథకం, దీనిలో మీరు రోజుకు కేవలం రూ.200 ఆదా చేయడం ద్వారా దీర్ఘకాలంలో రూ.10 లక్షలకు పైగా మొత్తాన్ని సేకరించవచ్చు.పోస్ట్ ఆఫీస్ ఆర్‌డి పథకం ప్రస్తుతం 6.7 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఈ పథకంలో కేవలం రూ.100 తో ఖాతాను తెరవవచ్చు, ఇది సామాన్యులకు చాలా అందుబాటులో ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ పథకాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది, కాబట్టి పెట్టుబడి పూర్తిగా సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. ఈ పథకం పరిపక్వత కాలం ఐదు సంవత్సరాలు. అయితే పెట్టుబడిదారులు కోరుకుంటే అతను ఈ ఖాతాను మరో ఐదు సంవత్సరాలు పొడిగించవచ్చు. ఈ విధంగా చిన్న పొదుపు ద్వారా దీర్ఘకాలంలో గణనీయమైన మొత్తాన్ని సేకరించవచ్చు. 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఏ వ్యక్తి అయినా సమీపంలోని పోస్టాఫీసులో ఆర్‌డి ఖాతాను తెరవవచ్చు.పోస్ట్ ఆఫీస్ ఆర్‌డి పథకం ప్రత్యేక ప్రయోజనం ఏమిటంటే పెట్టుబడిదారులు తమ డిపాజిట్ చేసిన డబ్బుపై రుణం కూడా పొందవచ్చు. ఖాతాను ఒక సంవత్సరం పాటు నిర్వహించిన తర్వాత, డిపాజిట్ చేసిన మొత్తంలో 50 శాతం వరకు రుణం పొందవచ్చు. ఈ రుణంపై వడ్డీ రేటు కేవలం 2 శాతం మాత్రమే, ఇది మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ప్రతిరోజూ రూ.200 ఆదా చేయడం వల్ల రూ.10 లక్షల కంటే ఎక్కువ ఎలా వస్తాయో అర్థం చేసుకుందాం. ఒక వ్యక్తి ప్రతిరోజూ రూ.200 ఆదా చేస్తే, అది ప్రతి నెలా రూ.6,000 అవుతుంది. ఈ మొత్తాన్ని ఆర్‌డి పథకంలో ఐదు సంవత్సరాలు పెట్టుబడి పెడితే, మొత్తం డిపాజిట్ మొత్తం

సోమవారం, ఫిబ్రవరి 16, 2026 | పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12




## నాకు వర్షం సినిమాలాగే అనిపిస్తుంది

ప్రస్తుతం చిన్న సినిమాలు థియేటర్లలలో సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక వాలెంటైన్స్ వీక్ సందర్భంగా ఈ వారం మొత్తం చిన్న చిత్రాల హవా నడుస్తోంది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడు అలాంటి ఓ చిన్న సినిమా గురించి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆసక్తికర పోస్ట్ చేశారు. తనకు వర్షం సినిమా ఎలాగో.. అలాగే యంగ్ హీరోకు ఈ సినిమా అలాగే అంటూ రాసుకొచ్చారు. అసలు విషయానికి వస్తే.. యంగ్ హీరో సంతోష్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ మూవీ కపుల్ ఫ్రెండ్లీ. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత ఈ హీరో నటించిన ఈ సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న రిలీజ్ అయ్యింది. ఈ సినిమాకు యూత్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. జీవితంలో ఎలాంటి ఆశలు లేని ఓ కుర్రాడి జీవితంలోకి ఓ అమ్మాయి రావడం.. ఆ అమ్మాయితో ఒకే ఇంట్లో గడపాల్సి రావడం.. తర్వాత ఇద్దరి జీవితాల్లోకి ఎలాంటి పరిస్థితులు వచ్చాయి అనేది సినిమా.తాజాగా ఈ మూవీపై ప్రశంసలు కురిపించారు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. "ఇదొక లవ్లీ, బ్యూటీఫుల్ ఫిలిం. కపుల్ ఫ్రెండ్లీ సినిమాను చాలా ఎంజాయ్ చేశాను. సంతోష్, మానస వారణాసి జోడి వండర్ ఫుల్ గా ఉంది. అశ్విన్ ఎంతో ప్రతిభావంతంగా సినిమాను తెరకెక్కించాడు. ఇలాంటి కథలను వెండితెరపైకి తీసుకువచ్చినందుకు అజయ్, యువీ క్రియేషన్స్ టీమ్ మొత్తానికి అభినందనలు. నాకు వర్షం సినిమా ఎలాగో.. మై డియర్ సంతోష్ శోభన్ కు కపుల్ ఫ్రెండ్లీ అలా అవుతుంది" అంటూ రాసుకొచ్చారు ప్రభాస్. ఇప్పుడు డార్లింగ్ చేసిన ఈ పోస్ట్ ఈ చిత్రానికి బూస్టప్ లా పనిచేస్తుంది.సంతోష్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషలలో నిర్మించిన ఈ చిత్రానికి ఆదిత్య రవీంద్రన్ సంగీతం అందించారు. ఇందులో మానస వారణాసి కథానాయికగా నటించింది. ఈ చిత్రాన్ని ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేశారు.



## లిజార్డ్ టెక్స్చర్ లెదర్ జాకెట్ లో సల్మాన్ ఖాన్ లుక్ అదుర్స్

ఆ ఒక్క జాకెట్ ధరతో మన దేశంలో ఒక లగ్జరీ ఎస్‌యూవీ (ఎస్యూవీ) కారును కొనేయవచ్చు. కేవలం బ్రాండ్ పేరు కోసమే కాకుండా, దాని తయారీలో వాడిన మెటీరియల్, దాని డిజైన్ ఇప్పుడు ఫ్యాషన్ వరల్డ్ లో చర్చనీయాంశంగా మారాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ధరించిన ఆ అల్ట్రా-లగ్జరీ జాకెట్ విశేషాలేంటో చూద్దాం.కారు కంటే ఖరీదైన జాకెట్..ఇటీవల జరిగిన వెరైటీ మ్యాగజైన్ లాంచ్ ఈవెంట్ లో సల్మాన్ ఖాన్ తన లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన ధరించిన 'బ్రియోని' ఎంబాస్డ్ లెదర్ జాకెట్ ధర సుమారు రూ.62,30,100 రూపాయలు. అంటే అక్షరాలా అరకోటి కంటే ఎక్కువే! భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన టయోటా ఫార్చ్యూనర్ టాప్ మోడల్ ధర కంటే ఈ జాకెట్ ఖరీదు ఎక్కువ కావడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "ఒక మనిషి ఫార్చ్యూనర్ కారును ఒంటిపై వేసుకుని తిరుగుతున్నాడు" అంటూ ఫ్యాన్స్ కామెంట్లతో రచ్చ చేస్తున్నారు.బ్రియోని బ్రాండ్ ప్రత్యేకత..ఇటలీకి చెందిన బ్రియోని అనేది ప్రపంచంలోని టాప్ లగ్జరీ బ్రాండ్లలో ఒకటి. సాధారణంగా హాలీవుడ్ స్టార్స్, వివిధ దేశాల అధ్యక్షులు ఈ బ్రాండ్ వస్తువులను ధరిస్తుంటారు. ఇది 'క్వైట్ లగ్జరీ' అనే కాన్సెప్ట్ మీద నడుస్తుంది. అంటే దీని మీద పెద్ద పెద్ద లోగోలు కనిపించవు కానీ, దీని నాణ్యత, తయారీ విధానం చూస్తేనే అది ఎంతటి ఖరీదైనదో అర్థమవుతుంది. సల్మాన్ ఖాన్ ధరించిన ఈ జాకెట్ ప్రీమియం కాఫ్ లెదర్ తో తయారైంది. ఈ జాకెట్ పై ఉన్న లిజార్డ్-స్కిన్ ఎంబాస్డ్ (పెద్ద బల్లి లేదా క్రాకడైల్ టెక్స్చర్ లాంటి) ఫినిష్ దీనికి ఒక రాయల్ లుక్ ఇచ్చింది. చాలా దృఢంగా, మగతనాన్ని ఉట్టిపడేలా చేసే ఈ డిజైన్ కు గోల్డ్ జిప్స్ మరియు బటన్స్ అదనపు ఆకర్షణగా నిలిచాయి. సాధారణంగా సల్మాన్ ఖాన్ డార్క్ కలర్స్ ను ఎక్కువగా ఇష్టపడతారు. ఈ నలుపు రంగు లెదర్ జాకెట్ ఆయన పర్సనాలిటీకి పర్ఫెక్ట్ గా సెట్ అయ్యింది.'బాప్ ఆఫ్ బాలీవుడ్ స్టైల్'..సల్మాన్ ఖాన్ లేటెస్ట్ ఫోటోలు వైరల్ కావడంతో ఇంటర్నెట్ లో ఆయన స్వాగ్ పై చర్చ మొదలైంది. "స్టైల్ లో ఆయనకు ఆయనే సాటి.. బాప్ ఆఫ్ బాలీవుడ్ స్టైల్" అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, పర్సనల్ లైఫ్ లో కూడా సల్మాన్ ఇంతటి ఖరీదైన వస్తువులను వాడటం ఆయన హోదాను తెలియజేస్తోంది. గతంలోనూ సల్మాన్ ఖాన్ వాడిన వాచీలు కోట్ల రూపాయల ధర పలికాయి.ఇప్పుడు ఈ రూ.62 లక్షల జాకెట్ ఆ లిస్టులో చేరిపోయింది. గానే ఉంటుంది. ఒకప్పుడు కేవలం ఫిట్‌నెస్ తో ట్రెండ్ సెట్ చేసిన భాయ్.. ఇప్పుడు తన అల్ట్రా-లగ్జరీ ఫ్యాషన్ తో యువతను ఆకట్టుకుంటున్నారు. రూ.62 లక్షల విలువైన జాకెట్ ధరించి ఆయన ఇచ్చిన ఫోజులు చూస్తుంటే.. బాలీవుడ్ సుల్తాన్ రేంజ్ ఏంటో మరోసారి స్పష్టమైంది. వస్తువు ఏదైనా అది సల్మాన్ ఖాన్ వేసుకుంటే వచ్చే ఆ కిక్కే వేరు అంటున్నారు అభిమానులు.

## ఒక్క మూవీతో రూ.200 కోట్లు కొల్లగొట్టిన హీరోయిన్.



సినీరంగంలో సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు రాని తారలు చాలా మంది ఉన్నారు. అలాగే హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు రాని హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న బ్యూటీ సైతం తెలుగులో ఫేమస్. ఇటీవలే రూ.200 కోట్లు కొల్లగొట్టింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసుకుందామా.తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. అయినప్పటికీ ఆశలు మాత్రం వదులుకోలేదు. చాలా కాలం తర్వాత ఇటీవలే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆమె నటించిన సినిమా ఏకంగా రూ.200 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇంతకీ ఆమె ఎవరంటే.. తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. అయినప్పటికీ ఆశలు మాత్రం వదులుకోలేదు. చాలా కాలం తర్వాత ఇటీవలే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆమె నటించిన సినిమా ఏకంగా రూ.200 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇంతకీ ఆమె ఎవరంటే..టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ కేరళ కుట్టి. కానీ ఇప్పటివరకు తెలుగులో సరైన హిట్టు మాత్రం అందుకోలేదు. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ ముద్దుగుమ్మ. టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ కేరళ కుట్టి. కానీ ఇప్పటివరకు తెలుగులో సరైన హిట్టు మాత్రం అందుకోలేదు. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ ముద్దుగుమ్మ.ఈ సినిమా నిరాశ పరిచినప్పటికీ తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత తెలుగులో ఆమె చేసిన సినిమాలు అంతగా మెప్పించలేకపోయాయి. ఇక ఇటీవల కొత్త లోక సినిమాతో ఈ ముద్దుగుమ్మ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా నిరాశ పరిచినప్పటికీ తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత తెలుగులో ఆమె చేసిన సినిమాలు అంతగా మెప్పించలేకపోయాయి. ఇక ఇటీవల కొత్త లోక సినిమాతో ఈ ముద్దుగుమ్మ భారీ విజయాన్ని అందుకుంది.డిఫరెంట్ కథతో వచ్చిన ఈ సినిమా రూ.100 కోట్లకు పైగానే వసూలు చేసింది. ఒక్క సినిమాతోనే అటు మలయాళం, ఇటు తెలుగులో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ అమ్మడు తెలుగులో అవకాశం కోసం వెయిట్ చేస్తుంది. డిఫరెంట్ కథతో వచ్చిన ఈ సినిమా రూ.100 కోట్లకు పైగానే వసూలు చేసింది. ఒక్క సినిమాతోనే అటు మలయాళం, ఇటు తెలుగులో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ అమ్మడు తెలుగులో అవకాశం కోసం వెయిట్ చేస్తుంది.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కళ్యాణి.. తాజాగా బ్లాక్ డ్రెస్ లో స్టన్నింగ్ స్టిల్స్ షేర్ చేసింది. గ్లామరస్ ఫోజులతో మతిపోగొట్టే అందాలతో కట్టిపడేస్తుంది. ఇప్పుడు ఈ అమ్మడు షేర్ చేసిన లేటేస్ట్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కళ్యాణి.. తాజాగా బ్లాక్ డ్రెస్ లో స్టన్నింగ్ స్టిల్స్ షేర్ చేసింది. గ్లామరస్ ఫోజులతో మతిపోగొట్టే అందాలతో కట్టిపడేస్తుంది. ఇప్పుడు ఈ అమ్మడు షేర్ చేసిన లేటేస్ట్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.

## ఎన్నాళ్లకెన్నాళ్లకు.. ఒక్క సినిమాతోనే సెన్సేషన్



సాధారణంగా సినీ ప్రపంచంలో సరైన గుర్తింపు రావడం అంత సులభం కాదు. తక్కువ సమయంలోనే ఓవర్ నైట్ స్టార్ డమ్ తెచ్చుకుని.. తర్వాత అదే క్రేజ్ కొనసాగించిన తారలు చాలా తక్కువ మంది. కానీ కొందరు హీరోయిన్స్ మాత్రం రాత్రికి రాత్రే సెన్సేషన్ అయిపోతుందటారు. ఆ తర్వాత మాత్రం ఇండస్ట్రీలోనే కనిపించకుండా పోతారు.పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మడును గుర్తుపట్టారా.. ? తెలుగులో ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. గ్లామర్ సెన్సేషన్ బ్యూటీగా మారిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మడును గుర్తుపట్టారా.. ? తెలుగులో ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. గ్లామర్ సెన్సేషన్ బ్యూటీగా మారిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది.అలాగే అటు సోషల్ మీడియాలోనూ అంతగా యాక్టివ్ గా ఉండడం లేదు. కానీ ఇప్పుడు వాలెంటైన్స్ డే సందర్భంగా చేతిలో గులాబీలతో ఫోటోలకు ఫోజిలిచ్చింది. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరా అని ఆలోచిస్తున్నారా.. ? తనే హీరోయిన్ నేహా శెట్టి. అలాగే అటు సోషల్ మీడియాలోనూ అంతగా యాక్టివ్ గా ఉండడం లేదు. కానీ ఇప్పుడు వాలెంటైన్స్ డే సందర్భంగా చేతిలో గులాబీలతో ఫోటోలకు ఫోజిలిచ్చింది. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరా అని ఆలోచిస్తున్నారా.. ? తనే హీరోయిన్ నేహా శెట్టి.మెహబూబా సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోయినా.. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ ఆమెకు బ్రేక్ ఇచ్చిన సినిమా మాత్రం డీజే టిల్లు. మెహబూబా సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోయినా.. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ ఆమెకు బ్రేక్ ఇచ్చిన సినిమా మాత్రం డీజే టిల్లు.న్నలగడ్డతో చేసిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఈ మూవీతోనే తెలుగులో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఇందులో లుక్స్ తోపాటు గ్లామర్ బ్యూటీగానూ కట్టిపడేసింది. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు వస్తాయని అంతా భావించారు. సిద్ధు జొన్నలగడ్డతో చేసిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఈ మూవీతోనే తెలుగులో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఇందులో లుక్స్ తోపాటు గ్లామర్ బ్యూటీగానూ కట్టిపడేసింది. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు వస్తాయని అంతా భావించారు. కానీ అలా జరగలేదు. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం చూస్తున్న నేహా.. ఇటీవల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ థియేటర్లలో మాత్రం ఈ బ్యూటీ స్పెషల్ సాంగ్ తొలగించి చివరకు యూట్యూబ్ లో రిలీజ్ చేసింది చిత్రయూనిట్. కానీ అలా జరగలేదు. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం చూస్తున్న నేహా.. ఇటీవల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ థియేటర్లలో మాత్రం ఈ బ్యూటీ స్పెషల్ సాంగ్ తొలగించి చివరకు యూట్యూబ్ లో రిలీజ్ చేసింది చిత్రయూనిట్.

## ఆ సినిమాకు వెళ్లి ఇంటర్వెల్ కే దండం పెట్టి వచ్చేసా



దర్శకుడు ఎస్.వి. కృష్ణారెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ చాలా కాలంగా ఆయన సినిమాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సినిమాపై తన విశిష్టమైన ఆలోచనలను, ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఉన్న పోకడలపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. కృష్ణారెడ్డి క్లెన్సెడ్ ఫిల్మ్స్ అనే తన నూతన బ్యానర్‌ను పరిచయం చేసినట్లు తెలిపారు. దీని అర్థం శుద్ధి చేయబడిన చిత్రాలు అని అన్నారు. గతంలో మనీషా ఫిల్మ్స్ పేరుతో సినిమాలు నిర్మించిన ఆయన, ఇప్పుడు కేవలం క్లీన్, కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలనే నిర్మిస్తానని స్పష్టం చేశారు. నేటి సినిమాల్లో సర్వసాధారణమైన అశ్లీలత, డబుల్ మీనింగ్ డైలాగ్‌లు, యు/ఎ సర్టిఫికేట్ పొందిన చిత్రాల్లో సైతం అభ్యంతరకర సన్నివేశాలు ఉండటంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఒక ఫిల్మ్‌మేకర్‌గా, ఆయన సినిమాను చూసే విధానం ఇతరులకంటే భిన్నంగా ఉంటుందని వివరించారు. తన సినిమాల్లో అబ్సర్డిటీ (అసంబద్ధత) లేదా డబుల్ మీనింగ్ డైలాగ్‌లు ఉండవని ఆయన స్పష్టం చేశారు. నటీమణుల దుస్తుల విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉంటానని, అనుకోకుండా పైట చెంగు తొలగినా, నేరుగా ఆర్టిస్టుకు చెప్పకుండా కో-డైరెక్టర్ లేదా అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారా సరిచేయిస్తానని తెలిపారు. ఇలాంటి క్లీన్ సినిమా దృక్పథంతోనే తాను కొనసాగుతానని కృష్ణారెడ్డి చెప్పారు.

## చనిపోయే 6 రోజుల ముందు ఉదయ్ కిరణ్ ఫోన్‌లో మాట్లాడాడు



దర్శకుడు వి.ఎన్.ఆదిత్య గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దివంగత నటుడు ఉదయ్ కిరణ్‌తో తనకున్న రిలేషన్‌ను, అతడితో మాట్లాడిన చివరి మాటలు, శ్రీరామ్ సినిమాకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. శ్రీరామ్ చిత్రం విషయంలో రావాల్సినంత విజయం దక్కలేదని ఆదిత్య అభిప్రాయపడ్డారు. మనసంతా నువ్వే సినిమా విజయం తర్వాత ఉదయ్ కిరణ్‌కు వచ్చిన క్రేజ్ కారణంగా శ్రీరామ్ వంటి యాక్షన్ చిత్రానికి అంచనాలు వేరేలా ఉంటాయని ముందుగానే పోస్టర్ల విషయంలో తాను సూచించానని తెలిపారు. అయితే, మొహబ్బతే తరహా పోస్టర్లను విడుదల చేయడం, సినిమా యాక్షన్ జానర్‌కు విరుద్ధంగా ఉండటం తనను నిరాశపరిచిందని చెప్పారు.శ్రీరామ్ నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణ విడుదలకు ముందే టేబుల్ ప్రాఫిట్స్ పొందడం వల్ల సినిమా పబ్లిసిటీపై ఆసక్తి చూపించలేదని ఆదిత్య వివరించారు. అటు మనసంతా నువ్వే నిర్మాత ఎం.ఎస్.రాజు సినిమా విజయం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రమోషన్ల కోసం ఖర్చు చేస్తే లాభాలు తగ్గుతాయని నిర్మాత అనడంతో, తాను, ఉదయ్ కిరణ్ కలిసి ప్రచారం చేద్దామన్నా కూడా ఫలితం లేకపోయిందని ఆదిత్య పేర్కొన్నారు. ఇది సినిమా విజయానికి అడ్డంకిగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఉదయ్ కిరణ్ ఆత్మహత్యపై తనకు బాధ కంటే కోపమే ఎక్కువని ఆయన స్పష్టం చేశారు. ఆత్మహత్య అనేది బలహీనమైన చర్య అని, ఎంత దీనమైన స్థితిలో ఉన్నా జీవితం కంటే ఏదీ గొప్పది కాదని ఆయన చెప్పారు. ఉ

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com